
# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

A Literary Magazine from
The Telugu Fine Arts Society, Inc.



తెలుగు కళా సమితి వార్తలు, విశేషాలు, ఎన్నికల

నామినేషన్ ఫారమ్‌లకై 5,6,7,9 వ పేజీలలో చూడండి.

## పాఠకులకు ప్రమాధి దీపావళి

## మరియు ఆంధ్రప్రదేశ్

## అవతరణ దినోత్సవ

## శుభాకాంక్షలు

## Pramadhi Deepavali &

## Andhra Pradesh Day

## greetings to our readers.

**2nd Annual Fund Raising Dinner of Indo-American Cancer Institute for Women & Children**

**Information on Page 11.**

[redacted]

***TFAS Home Page:www. tfas.net***

Bulk Rate
US Postage
PAID
[redacted]

**Address Service Requested**

**October/November 1999**

# ABSON
# IMPORTS, INC.

1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)
TEL: (732) 205-1515; FAX: (732) 205-1516

email: absil@aol.com

On other days by appointment only

నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన


మా షోరూమును సందర్శించండి

మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం

We carry Freshwater Pearls, Coral, Goldstone, Jade & Semi-Precious Beads, Readymade Semi-Precious Stone Necklaces ... and much, much more! You are invited to come and visit our new showroom and

**TAKE ADVANTAGE OF OUR GOOD QUALITY & PRICES**

*On Other Days By Appointment Only*




1096/997

From the President November/December 1999

తెలుగుజ్యోతి పాఠకులుకు:

దీపావళి శుభాకాంక్షలు. అక్టోబరు 30 వ తేదీన జరుగనున్న దీపావళి కార్యక్రమమునకు మీరందరూ వచ్చి సహకరించి ఆనందించగలరని విశ్వసిస్తున్నాము.

తెలుగువారి అనేకత్వమును నిరూపిస్తూ తెకస కార్యక్రమం రోజుననే త్రైరాష్ట్రములలోని ATA వారు న్యూజెర్సీ వేంకటేశ్వరాలయములో దసరా కార్యక్రమం జరుపనున్నారు. 15 మైళ్ళ పరిధిలో రెండు తెలుగు కార్యక్రమములు – హాస్యాస్పదమనీ, ATA కార్యక్రమమును న్యూయార్కు దేవాలయమునకు మార్చమనీ పలుమార్లు సందేశమిచ్చినాము. జూలై 19 వ తేదీన తె.కస. కు స్కూల్ పర్మిట్ వచ్చినది. ఆగష్టు 11 వ తేదీన ATAవారు దేవాలయ ఆడిటోరియమ్‌ను రిజర్వ్‌చేశారు. మాతో మాటమాత్రమైనా చెప్పనేలేదు. విషయం తెలిసిన పిదప తెకస–ఆటా కార్యక్రమములు జోడించి ఒకే వేదికపై జరుపవలెనని కూడా చాలా ప్రయత్నించినాము. కానీ ఆటా వారు అంగీకరించలేదు. ఏకత్వంలో భిన్నత్వమిదే! తెలుగువారి దురదృష్టం. మనకందరికీ ఇదో హెచ్చరిక. మున్ముందు యిటువంటి పరిస్థితులు యితర రాష్ట్రములలో రానీయకుండా జాగురూకతో మసలాలి. ఏ సంఘమునకు ప్రమాదమెదురైనా మన సంఘములన్నీ కలిసికట్టుగా ఉండి వాటినెదుర్కొనడం చేయాలి. దేశవ్యాప్తంగా వున్న సంస్థలు నాయకత్వం వహించి, స్థానిక సంఘములకు అండదండలుగా నిలిచి అందరినీ కలపాలి కానీ, స్థానిక సంఘములతో పోటీపడడం శోచనీయమైన విషయం. కయ్యానికీ, నెయ్యానికీ, వియ్యానికీ సరిసాటీ ఉండాలికదా! అందరూ మీ మీ సందేహాలను, అభిప్రాయాలను, ATAవారికి తెలియపర్చండి.

అక్టోబరు 2 వ తేదీన ఫిలడెల్ఫియాలో, డెలవేర్ వ్యాలీ తెలుగు సంఘం ఆధ్వర్యంలో – వారి ఆతిథ్యంతో తానా కార్యవర్గపు సమావేశం జరిగినది. రానున్నకాలంలో యిటువంటి ప్రాంతీయ సమావేశములు జరుగుట, దేశవ్యాప్తమైన తానా సంస్థ కార్యక్రమములందరికీ తెలియుట చాలా అవసరం. తానా వారి రాజ్యాంగంలో మార్పులు రాబోతున్నవి. 2001 లో జరుగనున్న తానా మహాసభలు ఫిలడెల్ఫియాకు తరలి రానున్నవి. డెలవేర్ వ్యాలీ తెలుగు సంఘమునభినందిస్తూ, తెకస పూర్తి సహకారాన్ని ప్రకటించింది. వివరములకు లోపలి పేజీలలో చదవండి.

ఇండియాలోనే కాదు, మన కళా సమితికీ ఎన్నికలు జరుగనున్నవి. త్రైరాష్ట్రములలోనీ సభ్యులందరికీ ఉత్తరములు పంపాము. ఈ సంచికలోనే నామినేషన్ పేజీ కూడా ఉన్నది. దక్షత, ఉత్సాహమూ ఉన్న వారందరూ నామినేషన్లను దాఖలు చేయగలరు. తెకసకి మీ సహకారమెంతైనా అవసరం. బాధ్యతా వివరములకు కార్యవర్గసభ్యులనెవరినైనా సంప్రదించగలరు.

నూతన శతాబ్దానికి నాందిగా తెకస చేపట్టిన మరో కార్యక్రమం – సంక్రాంతి ఉత్సవం. 2000 జనవరి 16వ తేదీన వేంకటేశ్వరాలయంలో జరుగనున్న ఈ సంక్రాంతి కార్యక్రమం యువతరానికి ప్రత్యేకించబడినది. నృత్య, గీత, వాద్య, నటనలలో ప్రవేశమున్న పిల్లలందరికీ అవకాశం కల్పిస్తున్నాము. 6 – 20 సంవత్సరముల వయసున్న పిల్లలందరూ ముందడుగు వేసి, పాల్గొని, కార్యక్రమమును జయప్రదం చేయవలసినదిగా కోరుతున్నాము. సంస్థకున్న బలం సభ్యులపై ఆధారపడివుంటుంది. తెకస కూడ సభ్యుల సంఖ్యను పెంచవలెనని కృషి చేస్తున్నది. మీ బంధుమిత్రులందరినీ తెకస సభ్యులుగా చేయమని, కార్యక్రమములకు పరిచయం చేయమని అభ్యర్థిస్తున్నాము. తెకస జీవిత సభ్యత్వమును చక్కని పెండ్లికానుకగా అందజేయండి.

గతంలో మన తెకస తానా సంస్థకు అసోషియేట్ మెంబరుగా ఉండినది. కానీ 2000 సంవత్సరంలో పూర్తి సభ్యత్వం తీసుకొనవలెనని కార్యవర్గం నిర్ణయించింది. తెకస రాజ్యాంగమునకు 16 సం॥లు నిండిన సందర్భంగా – కొన్ని ముఖ్యమైన మార్పులు అవసరమని కార్యవర్గం గుర్తించి, రాజ్యాంగ సవరణకై శ్రీ భావరాజు మూర్తి అధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పరచడమైనది. పూర్తి వివరములు వచ్చే సంచికలో!

ప్రస్తుతం మన email సంఖ్య 550 వరకూ ఉన్నది. మీ email అడ్రసులను గుప్తంగా దాచి, వెబ్ మాస్టర్ ద్వారానే అందరికీ బ్లైండ్ కాపీ లేఖలు పంపుతున్నాము. email ద్వారా తక్కువ వ్యవధిలో వ్యయప్రయాసలు లేకుండా ఎక్కువమందికి కార్యక్రమముల వివరములనందించగలము. దయయుంచి సభ్యులందరూ మీ email అడ్రసులను తెలియజేయగలరు.

వెబ్ పేజీ తయారీకూడా దాదాపు పూర్తయింది. మీరందరూ www.tfas.net చూచి, మీ అభిప్రాయాలు సలహాలు తెలియజేయగలరు. తెలుగుభాషా సేవకై వెలసి తెకస వెబ్‌లో నవంబరు నుండి తెలుగు కవితలు – రచనలు ప్రచురించగలము. ప్రకటనలు కూడా అందజేయండి.

2000 జనవరినుండి తెలుగుజ్యోతిని మరల మాసపత్రికగా మార్చవలెనని ఎంతగానో ప్రయత్నించినాము. కానీ ధనలోపం మూలాన మరో సంవత్సరకాలం ద్వైమాసపత్రికగానే విడుదల చేయగలము. ఉగాది పత్రిక ప్రత్యేక సంచికగా వెలువడుతుంది.

తెకస 2000 ఉగాది కార్యక్రమం ఏప్రిల్ 8వ తేదీన నిర్ణయించడమైనది. తెలుగుజ్యోతి బాలకు పదహారేళ్ళు నిండిన సందర్భంగా, నూతన యుగాదిలో వచ్చిన మిలినియమ్ ఉగాది సంరంభాలు మహోత్సవముగా జరువలెనని నిర్ణయించినాము. దూరప్రాంతములలో నున్న మన సభ్యులందరూ వీలుచేసుకుని విచ్చేసి కార్యక్రమంలో పాల్గొని, కట్నకానుకలనందించి పదహారణాల తెలుగు పడుచు – మన తెలుగుజ్యోతిని మనసారా ఆశీర్వదించవలెనన్న ఆకాంక్షతో మీకందరికీ ఆరునెలల ముందుగానే మనవి చేసుకొంటున్నాము. ఉగాది కార్యక్రమం వినూత్నంగా, విశిష్టంగా, ప్రశస్తంగా, ప్రత్యేకంగా భారీయెత్తున చేయ సంకల్పించినాము. కార్యక్రమములో నాటిక లేదు. మొదటిభాగం లలితసంగీత విభావరి – లైవ్ ఆర్కెస్ట్రాతో పాడుతా తీయగా – రెండవభాగంలో నాట్యప్రదర్శనలు, హాస్యవల్లరులు, నవ్వులు, పువ్వులు, మీరందరూ రారండి.

నవంబరు 6వ తేదీన సారస్వత సమూహం శ్రీ వేమూరి వేంకట రామనాథం గారింటి జరుగనున్నది. సాహిత్యాభిమానులందరూ ఆహ్వానితులే!

... జనని

---

విమల, రామం ఒకే ఆఫీసులో ఉద్యోగాల్లో ఉంటూ, మూడేళ్ళుగా ప్రేమించుకుంటున్నారు పెళ్లి చేసుకుని, కాపురం పెట్టడానికి ఇంటి అద్దెలు భరించలేని అసహాయ స్థితి. చూసి చూసి విసుగేసి, విమల, రామంతో ''ఇలా ఎన్నాళ్లు? మనం పెళ్లి చేసేసుకుందాం. నాకేం అభ్యంతరం లేదు - మీ వాళ్లతో కలిసి ఉండటానికి, మీ అమ్మగారితో నేనే ఎలాగో సర్దుకుపోతాను'' అంది.

''అది సరే, మా వాళ్లతో నువ్వు సర్దుకుపోతావు. బాగానే వుంది కాని మా అమ్మమ్మ ఒప్పుకోవద్దూ ? మా నాన్నకే యింతవరకు ఇల్లంటూ లేక అత్తవారింట్లో ఉంటున్నారు'' అని రామం నిట్టూర్చాడు.

రంగారావుని స్టెతస్కోపుతో పరిశీలించిన డాక్టరు, ఆయన భార్య వసుంధరతో అన్నాడు : 'అదేమిటమ్మా, లబ్ డబ్ అనవలసిన ఈయన గుండె 'సైలెన్స్, సైలెన్స్' అంటున్నదేమిటి ?'

'ఆయన లైబ్రేరియన్ కదుటండీ - అందుకని' - అని ఠక్కున చెప్పింది వసుంధర.

— పియల్ సుందరావు/విజయవాడ–8

# తెలుగు జ్యోతి

**The Telugu Fine Arts Society, Inc.**
**(A tax exempt and not for profit corporation)**
**10 Taylor Run, Holmdel, NJ 07733**

తెలుగు కళా సమితి

***************************************
సంపుటి:16 అక్టోబరు-నవంబరు 1999 సంచిక:6
***************************************



**Board of Trustees**
**1998 & 1999**

*President*
Dr. Mrs. Janani K. Krishna
10 Taylor Run .
Holmdel, NJ 07733
P: (732) 957-0404
F: (732) 264-1102
sjkbkrish@worldnet.att.net

*Vice President*
Dr. Rama K. Narra
P: (732) 828-8268
narrark@aol.com

*Secretary*
Dr. K. Srinivas Rao
76-22, 265th St.
New Hyde Park, NY 11040
P: (718) 347-9070
F: (718) 343-3429
rao@lij.edu

*Treasurer*
Dr. Murali R. Kolli
P: (914) 357-1196
mrkolli@aol.com

**Committees**

*Annual Events*
Dr. Satyaveni Rao
P: (732) 335-7671
satyaveni@aol.com

*Membership Services*
Dr. Ramakrishna Seethala
P: (609) 936-9195
seethalr@bms.com

*IT Services & Special Projects*
Mr. Shanthikumar Chilumula
P: (732) 389-3008
Shanthikumar@yahoo.com

*Community Affairs:*
Mrs. Seetha Avatapalli
P: (609) 275-2802
seetha10@hotmail.com

*Youth Affairs:*
Dr. Prem Nandiwada
(732) 536-6375
neelun@aol.com

***Advisor:***
Mr. Venkaiah Dama
P: (718) 762-7173
F: (718) 886-7007
vdama@aol.com


## మామాట

పాఠకులకు తెలుగు జ్యోతి, తెలుగు కళా సమితి తరఫున దీపావళి శుభాకాంక్షలు. నవంబరు 1వ తేదీన ఆంధ్రప్రదేశ్ అవతరించి 23 సంవత్సరాలయింది. ఈసారి ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ బలం పుంజుకొని నెగ్గింది. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి, వారి మంత్రివర్గానికి అభినందనలు.

28, 29 వ పేజీలలోని శ్రీ రామనాధంగారి మెఱుపులు నర్మగర్భంగా ఉన్నాయి. తృప్తి అనేది మానవునికి ఉండవలసిన ముఖ్యలక్షణం. జీవనానికి కావలసిన వసతులు సమకూరిన పిమ్మట పరులకు సహాయం చేయడం కూడా మానవలక్షణమే. ప్రపంచంలోని అన్ని మతాలు ఈ విషయాన్నే బోధిస్తాయి. అలాగే ఇక్కడి తెలుగువారు కొందఱు కూడి హైదరాబాదులో వనితలలో, పిల్లలలో కాన్సర్ వ్యాధి ముందుగానే కనుక్కుని చికిత్సకు వీలుగా ఒక సంస్థను ఆరంభించారు. ఇది మంచి ప్రయత్నం. అందుకు విరాళాలకై నవంబరు 20వ తేదీన న్యూజెర్సీలో ఒక కార్యక్రమమును జరుపుతున్నారు. (వివరాలు 11వ పేజీలో). అందరూ చేయూతనివ్వగలరని కోరుతున్నాను.

ఈ సంవత్సరం ప్రతిష్ఠాత్మకమైన రాజాలక్ష్మి పురస్కార గ్రహీతలలో ఒకరైన శ్రీ ఎస్.వి. రామారావుగారు చికాగోలో స్థిరపడ్డారు. ఆయన ప్రపంచ ప్రఖ్యాతి పొందిన వర్ణచిత్ర కళాకారుడు. మన సమితి, తెలుగు జ్యోతుల అభిమానులు. ఆయనకు మన తరఫున అభినందనలు.34,35వ పేజీలలో ఆయనను గురించిన విషయాలు చదివి మా అభిప్రాయాలు తెలియజేయండి.

వచ్చే శతాబ్దపు మొదటి ఉగాది తెలుగుజ్యోతి సంచికను ప్రత్యేకసంచికగా వెలువరించవలెనని అభిప్రాయపడుతున్నాము. మీరందరూ రచనలను పంపవలసిందిగా ప్రార్థిస్తున్నాము.

గత సంచిక హైదరాబాదు వార్తలలో శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావుగారు తెలుగుదేశంలో చేరారనే బదులు శ్రీ చండ్ర రాజేశ్వరరావుగారని అచ్చుతప్పు దొర్లినందులకు క్షమార్హులం.

తెలగు జ్యోతిని మరల మాసపత్రికగా మార్చడానికి మీ సహకారసహాయలు ఎంతో ముఖ్యం. నూతన సంవత్సరంలో నిర్ణయం తీసుకుని మీ విరాళాలనందజేయండి. తెలుగు సాహిత్యం ఉత్తర అమెరికా గడ్డపై పదికాలాలపాటు విస్తరింపజేయటానికి దోహదం చేయండి.

ఇప్పటికింతే మరి.

ఇట్లు తమ నేస్తం........ కిడాంబి రఘునాథ్.


**Editor, Telugu Jyothi**
Dr.Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (732) 463-0876
F: (732) 463-1221
Kidambi1@aol.com



***Telugu Jyothi Committee:***
Dr. Kidambi Raghunath, Dr. Murty Bhavaraju, Mr. Bose Bethanapalli, Mrs. Bharati Bhavaraju, Mr. Ramakrishna Chalikonda, Dr. Janani Krishna, Mrs. Suprabha Pavuluri, Mr. Diwakar Peri, Mr. Raghava Ponnaluri, Mr.Rao Potharlanka, Mrs.Prabha Raghunath, Dr. D. Srinivasa Rao, Dr.K.Srinivasa Rao, Dr. K.V. Rao, Dr. P. Venugopala Rao, Mr. U. Anantha Sudhakar, Dr. Sathyam Upadrashta.


## విషయసూచిక


1. From the President........ 3
2. మామాట..... 4
3. తె.క.స. వార్తలు... విశేషాలు 5
4. నీతి సాహస్రి .. చాణక్య సూక్తులు 5
5.. TFAS Information 6,7,9
6. దీపావళి -- మల్లాది మంగతాయారు....... 12,13
7. కుంటి ప్రశ్నలు.... మల్లాది వెంకట కృష్ణమూర్తి..... 15
8. శ్రీమతి మల్లాది సుబ్బమ్మతో ముఖాముఖి.... 16,17
9. తలపులలో తండ్రీ...గేయం... సుప్రభ.... 17
10. తానా నివేదిక... జనని కృష్ణ...... 19
11. స్వప్నభంగం... పెద్దకథ... ముదిగొండ శివప్రసాద్..... 20-23
12. కార్తీకదీపం... వ్యాసం... జననీ కృష్ణ.. 24,27
13. ముత్తుస్వామి గణపతి కృతులు...ద్వారం వి.జె.లక్ష్మి.... 25-27
14. మెఱపులు-రిక్షారాయడు....వేమూరివేంకటరామనాధం. 28,29
15. తెలుగుజ్యోతి....గేయం..కోలగొట్ల సూర్యప్రకాశరావు.. 29
16. గృహప్రియ.. పిండివంటలు.. కృష్ణవేణి పెంట.... 29
17.. మృతుల భాష. బహుమతి కథ.. వి.చంద్రశేఖర రావు 30,31
18. ఒక్కసారి రారా.. పాట...మంతవాది శ్రీరామమూర్తి....... 31
19. చెట్టంత మగాడు... కథ...విశ్వనాథ పావనిశాస్త్రి...... 33
20. నింగ నిండా... నివేదిక... దూపి ధర్మారావు......... 34,35
21. మంచు తునక... గేయం.. నరసింహ శర్మ..... 35
22. రాజాలక్ష్మి పురస్కారాలు.... 35
23. అనుకోని సంఘటన... వల్లూరి చాముండేశ్వరి...... 36
24. Matrimonials.... 37
26. The Cerise of my Dreams..Poem..Bulusu Lakshman 37
27. Application Form.... 38



The views expressed in the articles published in this magazine are those of the authors only and not necessarily those of the management or editorial board.


******************************************************


We acknowledge with thanks Mr. Kanuri Jagadish Prasad, the Editor and the management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, the Editor of Wisdom magazine for permitting us to publish articles from their magazines.


******************************************************

# తెకస వార్తలు

సెప్టెంబరు 18, 1999: ఫేర్‌ఫీల్డ్, కనెక్టికట్‌లో చి॥ అక్కపెద్ది శిరీష (శ్రీమతి సుగుణ – డా. ప్రసాద్ అక్కపెద్ది గార్ల పుత్రిక) కూచిపూడి నాట్యరంగప్రవేశము రమ్యంగా జరిగింది. తెకస కార్యక్రమములలో పాల్గొని, నాట్యప్రదర్శనలద్వారా చి॥ శిరీష మనకు చిరపరిచితురాలు. రంగప్రవేశమునకు 600 మందికి పైగా విచ్చేసినారు. ప్రత్యేకించి హైదరాబాదునుండి వచ్చిన 18 సం॥ కుమారి శ్వేత రవీంద్రనాథ్ తన గాత్రంతో ప్రేక్షకులను ఆకట్టుకొన్నది. ప్రతిభావంతులైన ఈ చిరంజీవులిరువురికీ తె.క.స. శుభాకాంక్షలు. గురువు – సూత్రధారిణి శ్రీమతి ఇందిరా శ్రీరామ్ – శ్రీ వెంపటి చినసత్యంగారి శిష్యురాలు. మన సంఘసభ్యురాలైన ఇందిరకు అభినందనలు.

సెప్టెంబరు 26, 1999: కాలిఫోర్నియాలో నివసిస్తున్న శ్రీ విశ్వనాథ అచ్యుతదేవరాయలవారు (కవిసామ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ పుత్రులు) తమ సతీమణితో పయనిస్తూ న్యూజెర్సీలో విడిది చేసిన సందర్భంగా వారి గౌరవార్థం మన సభ్యులు డా. అప్పాజోస్యుల సత్యనారాయణ గారింట సాహితీసదస్సు జరిగినది. అచ్యుత దేవరాయలవారు "మానవజీవితంలో వేదముల స్థానమేమిటి?" అన్న విషయంమీద ప్రసంగించి కొన్ని స్వీయకవితలు చదివి వినిపించారు. ముఖ్యంగా వారు వ్రాస్తున్న గేయకావ్యం 'సీత' నుండి కొన్ని పుటలు చదివారు. అద్భుతం గా భావగర్భితముగా వుందా కవిత్వం. సీత గేయకావ్యం అమెరికా భారతిలో సీరియల్‌గా ప్రచురితమవుతున్నది. తెలుగుజ్యోతికి కూడా రచనలు పంపుతామన్నారు.

అక్టోబరు 2, 1999: ఫిలడెల్ఫియాలో, డెలవేర్ వ్యాలీ తెలుగు సంఘంవారి ఆధ్వర్యంలో తానా కార్యవర్గం, తానా ఫౌండేషన్‌ల సమావేశం జరిగినది. ఆ సాయంత్రం విందుభోజనానంతరం ఫౌండేషన్ నిధి సేకరణకై హైదరాబాద్ లోని సౌమిత్రి ప్రొడక్షన్స్‌వారి జానపదనృత్య ప్రదర్శన జరిగినది. దాదాపు 8వేల డాలర్లు సేకరించారు. ఈ దేశంలోని మన పిల్లలు శాస్త్రీయ, జానపదనృత్యాలు అంతకన్నా చాలా చక్కగా చేయగలరు. ఈ సమావేశ సంక్షిప్త నివేదికను ఈ సంచికలో పేజీలో చదవండి)

అక్టోబరు 10, 1999: బ్రిడ్జ్‌వాటర్ గుడిలో దసరా నవరాత్రి ఉత్సవములు ప్రారంభమైనవి. సంగీత కార్యక్రమములో మన మధుసారథి తన సితార్ వాయిద్యంతో సభికులనానందపరచారు. రోజుకోసారి అమ్మవారిని అలంకరించి, వివిధరూపాలలో పూజించి, సేవలు చేస్తున్నారు. విజయదశమిరోజున చండి హోమం. 15, 16, 17వ తేదీలలో సాంస్కృతిక కార్యక్రమములు, నాట్యప్రదర్శనలు కన్నులవిందుగా జరిగినవి. కుంభవృష్టిగా వర్షం కురిసినా వారాంతంలో 500 – 600 మంది విచ్చేశారు. వీరిలో దాదాపు మూడువంతులు ఇండియానుండి క్రొత్తగా వచ్చిన యువతరం. యువతరానికే కాదు, దేవతలకు కూడా అమెరికా బాగా నచ్చినది.

అక్టోబరు 15, 1999: తె.క.స. మాజీ అధ్యక్షులు శ్రీ శ్రీకొండ సత్యం–శ్రీమతి సత్యంగార్ల ప్రథమపుత్రుడు చి॥ శశిధర్‌ను – హైదరాబాదు వాస్తవ్యులు శ్రీ మునమర్తి రాధాకృష్ణగారి పుత్రిక సౌ॥ విజయలక్ష్మి నిచ్చి వివాహము భాగ్యనగరంలో బంధుమిత్రుల సమక్షంలో వైభవముగా జరిగినది.

అక్టోబరు 3, 1999: శ్రీ దామా వెంకయ్యగారి ఆధ్వర్యంలో తె.క.స. కార్యవర్గపు సమావేశం శ్రీ భావరాజుమూర్తి గారింట జరిగినది. రాగల కాలంలో తె.క.స. నిర్వహించవలసిన బాధ్యతలు, చేయవలసిన కార్యక్రమములు తీవ్రంగా చర్చించి కొన్ని నిర్ణయములు తీసుకొనడం జరిగినది.

# నీతి సాహసి – చాణక్య సూక్తులు

సంకలనం, తెలుగు సేత:

డా. రామవరపు శరత్ బాబు, డా. శ్రీమతి శారదాపూర్ణ శొంఠి

నైతిక విలువలు

సుఖస్యమూలం ధర్మః

ధర్మమే సుఖమునకు మూలము

ధర్మస్యమూల మర్థః

అర్థము (సంపద) ధర్మమునకు మూలము

అర్థస్యమూలం రాజ్యమ్

రాజ్యము సంపదకు మూలము

రాజ్యస్యమూల మిన్ద్రియ జయః

ఇన్ద్రియనిగ్రహము రాజ్యమునకు మూలము

ఇన్ద్రియజయస్య మూలం వినయః

వినయము ఇంద్రియ నిగ్రహమునకు మూలము

వినయస్యమూలం వృద్ధోపసేవా

పెద్దలను సేవించుట వినయమునకు మూలము

వృద్ధోపసేవాయా విజ్ఞానమ్

పెద్దలను సేవించుటవలన విజ్ఞానము కలుగును

విజ్ఞానేనాత్మానం సమ్పాదయేత్

విజ్ఞానము వలన ఆత్మజ్ఞాన మొనగూరును

సమ్పాదితాత్మా జితాత్మా భవతి

ఆత్మజ్ఞానము నొందినవాడు ఆత్మజయమునొందును

జితాత్మా సర్వార్థై స్సంయుజ్యతే

ఆత్మజయము నొందినవానికి సర్వార్థములు సమకూరును

అర్థికోన్నతి

అర్థసంపత్ప్రకృతి సంపదం కరోతి ॥

అర్థికాభ్యుదయము ప్రజాభ్యున్నతిని కలుగజేయును.

ప్రకృతి సమ్పదా హ్యనాయ కమపి రాజ్యం నీయతే ॥

ప్రజాభ్యునతి ఉన్నప్పుడు నాయకుడులేని రాజ్యముకూడ పరిపాలింపనగును.

నాస్తి ఖలస్యమిత్రమ్

దుర్మార్గునకు స్నేహితు (లంటూ) ఉండరు.

లోకయాత్రా దరిద్రం బాధతే

దరిద్రుని జరుగుబాటు బాధించును.

అతిశూరోదానశూరః

దానశూరుడే మిక్కిలి శూరుడు.

(ఇంకా వుంది)

Dear TFAS Members:

**TFAS BOARD OF TRUSTEES FOR 2000-01**

Our two-year term as TFAS Trustees will be ending this year and it is time to elect new trustees. According to our Constitution and By Laws, general members of good standing can nominate candidates for the years 2000-01 term. Dama Venkaiah, Chalikonda Ramakrishna and Bandaru Raja Rao have kindly agreed to serve as the nominating committee.

Please note that the nominee must be a TFAS member for at least one year as of October 22, 1999. Dama Venkaiah must receive the nomination before November 30, 1999. Please use the attached nomination form and remember that the nominee, proposer and seconder must sign the form.

We hope some of you are seriously considering to join the TFAS board of trustees for the next term. No doubt it would be an extra burden to be a trustee and perform the duties. However, if you were convinced that TFAS as an organization is very much needed and it should continue, every member would have to take his or her turn to do his or her share. The organization has served the cultural and literary needs of the Telugu community since 1984. There is much more to be done for the community and the youth. If you agree, please come forward to serve TFAS for the next term.

As a trustee, you need to work with the team of other trustees as an officer or a committee chair to plan and organize the various programs. You need to spare sufficient time to attend the trustee meetings and functions. A total of 9 trustees will be elected every two years. The portfolio distribution and job description will be decided after the election, based on your skills, interest and the time you wish to volunteer. You may wish to talk to one of the current or previous trustees as to the expectations. Also, please read the constitution and by laws included on the website: www.tfas.net or call me for a copy. The nomination form is also available from the website.

Sincerely,

Dr. Janani Krishna, President - TFAS.

---

## SANKRANTHI 2000 Youth programme:

*For the first time TFAS will be celebrating Sankranti on January 16th, 2000 at Bridgewater temple, lunch followed by cultural programs. We recognize the demand and need for youth participation on our programs. The Sankranti program will be dedicated to our Telugu youth ages 6 through 18 years. We want participants as well as youth volunteers. We are asking for participants in - group dances (classical and folk), Skit (15 to 20 minutes) in Telugu or English, Children talented in Music (Telugu vocal and instrumental) will be encouraged. Amatures are most welcome but a quality performance is expected. Please contact Satyaveni Rao at 973-335-7671 or Seetha Avatapalli at 609-275-2802.*

# FORM TO NOMINATE A CANDIDATE
# FOR 2000-2001 BOARD OF TRUSTEES
## THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A tax exempt and not for profit corporation)

(please type or print the information)

| |
|---|
| Name of the Nominee: (last name first) |
| Address: |
| |
| |
| |
| Telephone: |
| |
| Name of the Proposer: (last name first) |
| Address: |
| |
| |
| |
| Telephone: |
| Signature & Date: |
| |
| Name of the Seconder: (last name first) |
| Address: |
| |
| |
| |
| Telephone: |
| Signature & Date: |
| |

I accept the nomination to the TFAS Trustee position.
I have been a member in good standing for at least
one year by October 22, 1999.

Signature & Date:

Please send the nomination duly completed by NOVEMBER 15, 1999 to:

**DAMA VENKAIAH**
140-14 Laburnum Ave.
Flushing, NY 11355

Phone (718) 762-7173
FAX (718) 359-7384

NOMINATING COMMITTEE:
Dama Venkaiah, Rajarao Bandaru, Ramakrishna Chalikonda

**PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 15 YEARS**

# DR. VIJAYA RADHAKRISHNA MD. FAAP

**Board Certified Pediatrician and Associate Professor Of Pediatrics at UMDNJ**

**Actively teaching medical, PA students and Pediatric residents**

**Children with disorders including asthma, hyperactivity and attention deficits, childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offering online telephone advice during office hours. Also provide Free Prenatal pediatric counseling for expectant parents.**

Dr. VAIDEHI JONNA HAS SPECIAL TRAINING IN ADOLESECENT GYNECOLOGY

*Dedicated & Experienced Associates*

**DR. KALPANA REDDY KONDA, DR. VAIDEHI JONNA**
**&**
**DR. RAVI CHENNAPRAGADA**

*Admission Privileges as Senior Pediatrician at Four Hospitals*

| | |
|---|---|
| NEW BRUNSWICK: | RWJH AND ST PETER'S UNIVERSITY HOSPITALS |
| EDISON: | JOHN F KENNEDY MEDICAL CENTER |
| PLAINFIELD : | MUHLENBERG REGIONAL MEDICAL CENTER |

*We Accept Over 20 Health Care Insurance Plans*
*Two Fully Modernized Offices with State of Art Diagnostic Equipment and Computers*

**155 Stelton Road**
**Piscataway, NJ 08854**

**(732) 752-8442**

**2 D Auer Court**
**Willamsburg Commons**
**East Brunswick NJ 08816**
**(732) 390 -7552**

*Monday - Saturday (Day and evening Hours), Separate waiting Room for sick and well care*
*Best of all we communicate in Indian languages*

## TFAS - WHAT'S IN IT FOR ME ?

*TFAS is a non profit organization serving the Telugu community in NJ & Tri-state area.*

- TFAS gives you a platform to expose your talent----members get the priority. You may organize, coordinate or participate in our cultural programs.
- TFAS gives your children an opportunity to expose their talent & learn Telugu culture. Member's children are preferred participants.
- TFAS protects & supports its members in need of help. Ex: Medical or Legal emergencies. We offer organizational representation from the community.
- TFAS members get special admission rates for annual functions (Ugadi & Diwali). You meet new and established people during our functions to share experiences.
- TFAS members receive Telugu Jyothi - our literary magazine is for members only. TFAS life members get free matrimonial ads in TJ. Our members send articles for TJ.
- TFAS promotes networking among Telugus. We keep you updated with all local and community events and news via regular and Email.
- TFAS life members will get TANA membership, when TFAS becomes a full member of TANA.
- TFAS helps forming & promoting special interest groups. Ex: Sataswatha Samooham promotes Telugu literature in tri-state area.


**TFAS IS YOUR HOME AWAY FROM HOME. Join us & help us to help you.**

### TFAS E-mail

TFAS sends emails periodically updating all local & community news. It's cheap & fast. The address list is strictly confidential & will not be given out to others. Web master sends blind copies to maintain the confidentiality. This is the only easy medium for communication in an emergency. TFAS has been considering to minimize the labor & postal expenses, especially for low budget programs & during summer. When we have to conduct programs & meetings ( Saraswatha Samooham, Meeting important visitors & famous scholars from India) in a short notice. We urge all members and nonmembers to send your email addresses. TFAS members please inform & update your address changes.

### TFAS Web

Please visit TFAS web site at www.tfas.net, with all information about the organization ; its goals and activities. As you all know this is an ongoing process. Your suggestions/comments are welcome. We will be periodically updating our future programs and community events on web. We are happy to inform you that we are ready to accept (January-2000) long term/short term advertisements on our web for a very affordable price. We are planning to open an interactive youth page, community page and 'Ask the president' page. We need youth volunteers of ages15-25 for contributions to run the youth page. Soon we will be opening our literary section in TELUGU with the selected articles from our members and reproductions from Telugu Jyothi . JOIN US.



# NU DESIGNS

*"where creativity blooms"*

Parsippany, NJ

(973) 884-0885



## *Professional Decorating Service for Weddings, Parties & Special Events*

■ Wedding Mandaps ■ Custom decorations & Backdrops ■ Exclusive Arches
■ Creative Aisle Props, Aisle Runner ■ Elegant fresh floral centerpieces
■ Hall decorations ■ Wedding garlands
■ Gajara, Corsages & Boutonnieres ■ Dance Stage Decorations

❑ ***Banquet Hall Facilities, Catering*** *with Unbeatable Wedding Mandap & Reception Package* ❑

❖❖❖❖❖❖❖❖❖❖❖❖

******Specialized Decorations & Favors for Birthdays, Sweet 16, Showers & Anniversaries******

**"Unique Parties, Plus..."** Offering Largest Selection Of Balloons (Including, of latest summer movies), Balloon Columns & Arches, Sensational Centerpieces, Custom Printing on balloons, Balloon Drops, Novel Theme Decorations, Hand-crafted Cake Top Decorations for all occasions & Decoration Rentals.

*Experienced Designer & Decorator to guide you in making your special event, really Special!*
Call Malini Chandrasekhar at (973) 884-0885 for a personalized consultation.



*By Appointment Only* — *Weekends & Evenings Available*

# Livingston Pediatrics

## R.V. Yerramilli, M.D., F.A.A.P.

**Limited to Infants, Children & Adolescents**

345 Livingston Ave.
New Brunswick, NJ 08901
(732) 246-7171

77 Brunswick Wood Dr.
East Brunswick, NJ 08816
(732) 238-6644

# 2nd Annual Fund Rising Dinner


## AMERICAN TELUGU WOMEN'S ORGANIZATION, "ATWO"

**26 SUNSET ROAD WEST, SEARINGTOWN, NY 11507**
**Tel: (516) 621-0346 Fax: (516) 621-1699**
**Tax ID: 11-3450928**


## INDO-AMERICAN CANCER INSTITUTE FOR WOMEN & CHILDREN, HYDERABAD

**American Telugu Women's Organization** was founded as a way for Indian women living in the United States to help women in India to fight against **cancer**. This is the only institute of its kind: **a state-of -the-art cancer** center dedicated exclusively to the care of women and children.

This is an **autonomous** non-governmental, **not-for-profit**, **tax exempt**, organization which provides **free treatment** to the poor and needy up to 40% of the out-patients. The buildings have been completed. Equipment is being installed and is excepted to start functioning by February 2000. Thanks to all of you who supported this cause. Our continued support is needed to bring the Institution to full operational level.

We invite you to the **Second Annual Fund Raising Dinner** on

Saturday, November 20, 1999

**Reception:** 5:30 p.m. to 7:00 p.m.
**Presentations:** 7:00 p.m. to 7:30 p.m.
**Entertainment:** 7:30 p.m. to 9:00 p.m.

**Dinner:** 9:00 p.m.

Donation: $200 per couple
$125 per person

## Royal Albert Place

1050 King George's Post Road
Fords, New Jersey
(732) 661 – 1070

While in Hyderabad please visit the Institute; even better call Mr. Venkateswarlu P. the treasurer at 040-763-7717. He will receive you and give a tour of the Institute.

| | | |
|---|---|---|
| Dr. Tulasi Polavarapu | Mr. Yugandhararao Vallabhaneni | Mr. Venkaiah Dama |
| President | Event Sponsor | Fund Raising Chair |


**Board of Trustees**

**(USA)**

Dr. Tulasi Polavarapu
President
(516) 621-0346
Dr. Vijayalakshmi Gavini
(248) 626-6831
Dr. Mani Akkineni
(630) 920-0024
Dr. Ammani Dasari
(781) 862-4587
Dr. Subhadra Nori
Secretary
(914) 723-6526
Mrs. Jyotsna Reddy Gaddam
Treasurer
(516) 364-3088
Dr. Dattatreyudu Nori
Dr. Dasaratharama Reddy Gaddam
Dr. Raghava Rao Polavarapu
Mr. Venkaiah Dama
Fund Raising Chair
(718) 762-7173
Mr. Pailla Mallareddy
(516) 877-2082
Mr. Yugandhararao Vallabhaneni
(908) 806-6985
Dr. V. Rao Emandi
(813) 862 5489
Dr. Lokesh Vuyyuru
(804) 273 1658

**Board of Trustees**
**(INDIA)**

Dr Siva Prasad Rao Kodele
Managing Trustee
Mr. Krishnam Raju K.
Secretary
Mr. Venkateswarlu P.
Treasurer
Prof. Subba Rao Kakarla
Dr. Dattatreyudu Nori
Mr. Polla Reddy G.
**Scientific Board of Advisory Council**
Memorial Sloan-Kettering Cancer Center(USA)
Dr. Jatin Shah
Dr. Manjit Bains
Dr. Pramod Sogani
Dr. William Hoskins
Dr. Subhash Jain
Cornell Medical Center(USA)
Dr. Michael Osborne
Dr. Anne Moore
Dr. Mark Pasmantier
Dr. Richard Fraser
Dr. Michael Shapiro
Dr. Morton Coleman
Harvard Medical School(USA)
Dr. Jay Loeffler
Washington University Medical School(USA)
Dr. Carlos Perez
Providence Hospital & Cancer Center(USA)
Dr. Vinay K Malviya
Christie Hospital(UK)
Dr. G. Hanumantha Rao

# దీపావళి - దివ్య ప్రబోధం

—మల్లాది మంగతాయారు

హిందువుల పండుగల్లో అతిముఖ్యమైన పండుగ దీపావళి. దీనినే 'దివ్వెలపండుగ' అనికూడ అంటారు. ఆశ్వీయుజ బహుళ చతుర్దశిని - నరకచతుర్దశి అని, అమావాస్యను దీపావళి అమావాస్య అని చెబుతాం... ఇది రెండు రోజుల పండుగ.

లోక కంటకుడైన నరకాసురుడు మరణించిన దినం.. లోకానికి రాక్షస బాధ తప్పినందుకు సంతోషంతో చేసుకునే పండుగ ఇది. కుల మత వర్గ భాషాభేదాలు లేకుండా భారత దేశమంతటా జరుపుకునే ఈ పండుగ నిజంగా జాతీయ సమైక్యతకు చక్కని తార్కాణం.

ఆబాలగోపాలాన్నీ అలరించే నిండైన పండుగ దీపావళి.

పండుగ అనగానే ఇల్లువాకిలి శుభ్రం చేసుకొనడం, అలంకరణలు, తలంటి స్నానాలు, క్రొత్తబట్టలు, - పిండివంటలు, దేవతార్చన, నైవేద్యం, విద్యార్థులకి - ఉద్యోగులకి సెలవుకావడం బంధుమిత్రుల ఆగమనం, విందులు - వేడుకలు అభినందనలు వగైరాలన్నీ మామూలే.

ఇది మిగతావాటికి మల్లేకాదు... కాస్త ఖర్చుతోకూడిన పండగే. టపాకాయలు - తినుబండారాలు... చమురు దీపాలు .... ఊరికేవస్తాయా! నరకాసురుడు టపాకాయలు కాల్చమని చెప్పలేదు... కానీ, టపాకాయల పొగవల్ల వానలతో తడిసి బురద బురదగా ఉన్న నేలలో పుట్టి తేమలో పెరిగి వ్యాధులు కల్గించే క్రిమి కీటకాదులు నశిస్తాయని, మన సరదాకి, మన క్షేమానికి మనం కాలుస్తున్నాం. రకరకాల పేలుళ్లు కాల్పులు.... చప్పళ్లు... అదో సరదా.... అదో సంబరం.... ఏటా ఒకసారి ఈ వేడుక జరగాల్సిందే. పండుగ పది రోజులుండగానే ఈ హడావిడి ఉంటుంది.

పండుగ నాడు ప్రమిదల్లో చమురుపోసి వత్తులువేసి దీపాలు వెలిగించడమే ప్రాచీనంగా వస్తున్న ఆచారం. శ్రమపడకుండా బల్బుల తోరణాలతో ఇల్లూ ప్రాంగణం అంతా అలంకారం చేయ్యొచ్చు కానీ, — ప్రమిద దీపాల్లో ఉండే అందం వాటికి రాదు. దీపంతో దీపాన్ని వెలిగించడం ఒక ఆరాధనగా భావించారు.

"దీపం జ్యోతి పరబ్రహ్మ-
"దీపం సర్వ తమోపహమ్
దీపేన సాధ్యతే సర్వం" — - అంటూ చిత్తశుద్ధితో దీపకాంతికి నమస్కరిస్తాం.

కారణం - భగవంతుడే ఆ పరంజ్యోతి....

చీకటిని పోగొట్టగల శక్తి ఒక్క దీపానికి తప్ప లోకంలో ఏ వస్తువుకూ లేదు. ఆ శక్తినే భగవంతుడంటున్నాం. భగవంతుని తెలియడమే ఆత్మజ్ఞానం.

ఆత్మజ్ఞాన కాంతులతో - అజ్ఞానాంధకారాన్ని పోగొట్టాలన్నమాట ఈ పండుగ పరంగా ఎన్నో కథలు - గాథలు ప్రచారంలో ఉన్నాయి:

అవి:-

1. నరకాసుర వధ
2. బలిచక్రవర్తి కథ
3. పితృదేవతలకు నరక బాధ తప్పించమని యమధర్మరాజుని పూజించే కథ
4. రావణ వధానంతరం శ్రీరాముడు సీతాసమేతుడై అయోధ్య తిరిగి వచ్చి రాజ్యాభిషిక్తుడైన కథ
5. విక్రమాదిత్యుని పట్టాభిషేకం కథ ఇత్యాదులు....

ఇంతేకాక ఈ పండుగను జైనమతస్థులు మహా పర్వదినంగాను, ఉత్తరదేశీయులు లక్ష్మీపూజ - సువర్ణపూజ చేయడం, వ్యాపారస్తులు క్రొత్త లెక్కలు ప్రారంభించడమూ, కర్షకులు మరుపంటకు వలసిన ఏర్పాట్లు చేసుకోడం, రాజులు రాజకీయోత్సవంగాను కొందరు సంవత్సరాది పండుగగాను, మరి కొందరు కేదారేశ్వర వ్రతంగానూ జరుపుకోడం పరిపాటి.

కానీ వీటన్నిటిలో నరకాసుర కథనే ఈ పండక్కి ముఖ్యకారణంగా చెప్పుకుంటున్నాం.

దానవత్వానికి - మానవత్వానికి - దైవత్వానికి గుణాలే కారణాలు. ఉదా||కి దేవకీవసుదేవుల్ని మానవులు గాను, దేవకీదేవి సోదరుడైన కంసుని దానవుడిగాను, దేవకీ వసుదేవుల నందనుడైన శ్రీకృష్ణుని దైవంగాను భావిస్తున్నాం. వీటన్నిటికీ కారణం వారివారి గుణాలే కదా!

రాక్షసుల్లో రెండు రకాలున్నారట. జాతిరీత్యా రాక్షసులని, గుణాలరీత్యా రాక్షసులని.

రాక్షసులు సైతం తీవ్రంగా తపస్సు చేసి వరాలు పొందడం తపశ్చర్యచే సాధించిన శక్తులతో వారు లోకాన్ని బాధించట... ఆ లోక కంటకులైన రాక్షసుల వల్ల బాధలు తప్పించేందుకే భగవంతుడు అవతరిస్తాడన్న విషయం అందరూ చెప్పుకునేదే.

ఇది ద్వాపరయుగంనాటి కథ:-

నరకుడు భూదేవి కుమారుడు. వాని, — జననకాలదోషం రీత్యా అసురుడైనాడు.

ప్రాగ్జ్యోతిష పురానికి ప్రభువు... పరమ దుష్టుడు... అహంకారి, మాయావి, పరమాత్మను మరచిన వాడు. దేవతల్ని పరాభవించాడు. ఋషుల్ని - మునుల్ని బాధించాడు. రాజుల్ని దోచుకున్నాడు, స్త్రీలను అపహరించాడు. చెరబట్టాడు. యాతనలు బెట్టాడు. వాడి ఆగడాలకి అంతూ పంతూ లేకపోయింది. ఇంకా యింకా అలౌకికమైన శక్తుల్ని సంపాదించాలని, సాధించాలనీ వాడి దురాలోచన....

ఆ నరకుడి రాజ్యంలోనూ, చుట్టుపట్లా ఏటు చూసినా శాంతిలేదు - భద్రతాలేదు. దుఃఖం తప్ప సంతోషం లేదు. అందరి మనస్సులు భయంతో విరిగిపోయాయి. స్త్రీ లోకం బెదిరిపోయింది. కన్నీటి పాలైంది. నరకుడి కంటపడరాదని రాత్రుల్లో కూడ దీపాలు పెట్టుకోరట. రాజ్యమంతా చీకటే. జనసంచారం లేని వీధులు... కలవరపరచే నిశ్శబ్ద వాతావరణం. మానవులే కాదు... దేవతలు, ఋషులు, మునులు అంతా కలతపడి... వారంతా తమను కాపాడమని ఆర్తత్రాణ పరాయణులైన శ్రీహరిని వేడుకున్నారట.

"ధర్మ సంస్థాపనార్థాయ
సంభవామి యుగే యుగే" — అని దుష్టశిక్షణ, శిష్టరక్షణ ధర్మ పరిరక్షణకోసం అవతరించే ఆ స్వామి వెంటనే వారి మొరాలకించి గరుడ వాహనమెక్కి యుద్ధ సన్నద్ధుడై రాగా, ఆయనతోబాటు సత్యభామ కూడ యుద్ధరంగానికి బయల్దేరింది.

ఆమె సూర్యోపాసకుడైన సత్రాజిత్తుని పుత్రిక. స్వాతి నక్షత్రాన జన్మించినట్టిది. సర్వశక్తిమంతురాలు... అందుకే కృష్ణుడు ఆమె రాకకు సమ్మతించి ఉంటాడు.

నరకాసుర వధ జరిగింది.

నరకాసురుడు స్త్రీలను చెరబట్టిన దుష్టుడు. స్త్రీ శక్తిచేతనే అటువంటి వాడి సంహారం జరగడం అర్థవంతం.... రావణుని కథ అంతేకదా!

తమో రూపుడైన నరకాసుర వధకు సత్యభామ సాధనం కావడం సముచితం... స్త్రీ అబల కాదు - సబల. శక్తిరూపిణి. శరణంటే కరుణిస్తుంది.... హాని తలబెడితే హతమారుస్తుందనేదే ఇందలి గుణపాఠం.

శ్రీకృష్ణుడు సత్యభామాసమేతుడై నరకునితో యుద్ధం చేసి విజయంతో తిరిగి వచ్చాడు. నాటితో నరకునిపీడ వదిలిందని లోకమంతటా దీపాల తోరణాలు కట్టి ప్రజలంతా ఆనందోత్సాహాలతో 'దీపావళి' పండుగ చేసుకున్నారు. సత్యభామ ఘనతను కీర్తిస్తూ స్వాతి నక్షత్రం రాగానే అంతా తలంటుకుని మంగళ స్నానం చెయ్యడం నాటినుంచీ వస్తూన్న ఆచారమే.

ఆనాటి స్నానం గంగాస్నానంతో సమానమన్నారు.

తైలం = లక్ష్మీకరం, జలం = గంగతుల్యం.

అంతశ్శౌచాన్ని గురించి వామన పురాణంలో —

ఆత్మా నదీ సంయమ పుణ్యతీర్థా
సత్యోదకా శీల శమాధి యుక్తా
తస్యాం స్నాతః పుణ్యకర్మా పునాతి
నీ వారిణా శుద్ధ్యతి చాన్తరాత్మా||... ఎంతటి ఔచిత్యం!!

దీపావళినాడు సంపదలక్ష్మిని పూజించి తమకున్న ధనాన్ని సద్వినియోగం చేసుకుంటామని అమ్మవారి దగ్గర ప్రమాణం చెయ్యాలట.

నరకాసుర సంహారంతో లోకంలో అలుముకొన్న చీకట్లను, దుఃఖాన్ని అజ్ఞానాన్ని పోగొట్టే జగత్కల్యాణకరమైన సూర్యోదయం వచ్చిందని అంతరార్థం.

చీకటి అజ్ఞానానికి, - వెలుగు విజ్ఞానానికి సంకేతాలు. మానవుడికి మూడు విధాలైన దృష్టులుంటాయంటారు.

1. అజ్ఞాన దృష్టి:- అంటే లౌకికమైన సంబంధ బాంధవ్యాలు, అపేక్షలు, మమకారాలు, పంతాలు-పట్టుదలలు, ఆస్తులు-అంతస్తులు - వైవిధ్యాలు ఇత్యాదులు.

2. జ్ఞానదృష్టి:- సర్వ్యులలో సద్గుణాలే కనబడటం.

3. విజ్ఞాన దృష్టి:- విశ్వమంతా దైవస్వరూపంగా గోచరించడం.

నరుడు అజ్ఞాన దృష్టిని విడిచి జ్ఞాన దృష్టిని అలవర్చుకున్నపుడే విజ్ఞానదృష్టి వైపు ప్రయాణించగల్గుతాడు.

విజ్ఞానమే - పరమాత్మ.

దీపావళినాడు పెట్టే దీపాల్ని వెలిగించే జ్యోతి - పరంజ్యోతి. వెలిగింప బడేవి జీవన జ్యోతులు... అని అర్థం గ్రహించాలి. ఆ పరతత్త్వం తెలీక జ్యోతుల్ని వేరుగాభావిస్తారు.

ప్రమిదలు (దేహాలు) వేరుగానీ వెలిగే దీపం ఒక్కటే - అదే చైతన్యం అని అంతరార్థం.

"ఒక సూర్యుండు సమస్త జీవులకు
తానొక్కొక్కడై తోచు పోలికన్ " —


ఆకాశం ఒకటే... సూర్యుడు ఒక్కడే.

"తానొకడైనా తలకొక రూపై తోచు" - నని మహాకవి వాక్కు. కామక్రోధాదులనేవి నరుణ్ణి నరకానికి పంపించే గుణాలు. కామ - క్రోధ - లోభ - మోహ - మద - మాత్సర్యాలను జయించని వాడు నరకుడు..... అపకీర్తి పాలయ్యాడు.

నారాయణుని అనుగ్రహం పొందాలంటే నరుడు ఈ గుణాలకి దూరంగా ఉండాలని భావం.

ప్రతి మనిషి సదాచారం కలిగి, తన శక్తిని జ్ఞానాన్ని, సమయాన్ని సంపదను సద్వినియోగం చెయ్యాలని, స్వార్థం లేని వాని జన్మే సార్థకమని, చీకట్లను తొలగించే దీప శిఖలాగా ప్రతి స్త్రీ - ప్రతి పురుషుడు ఉపకారగుణం కల్గి జీవించాలని, - దీపావళి మనకు చేసే దివ్య ప్రబోధం.

"తమసోమా జ్యోతిర్గమయ"




**LAW OFFICES OF**

**JAYSHREE J. PATEL**

Immigration Matters, Immigrant & Non-Immigrant Visas,
Permanent Residence Green Card,
H1 B, F-1, L-1, Labor Certificate, O&P, J-1 Visas

**Real Estate, Closings- Residential & Commercial**

*Our clients inlcude Business Houses, Individuals, Software Companies & Educational Institutions.*

**WE GUARANTEE YOU BEST RATES, PROMPT & EFFICIENT SERVICE**

Call: (732) 404-4051, Fax: (732) 404-4054,
Email: Jayshree10@yahoo.com


1430 Oak Tree Road, Iselin, NJ 08830

# WORLD CLASS TRAVEL

**A FULL SERVICE TRAVEL AGENCY**

IATA ARC CLIA

**DOMESTIC & INTERNATIONAL AIR TICKETS**



**AMTRAK TICKETS & VACATIONS**




GOLF VACATIONS

**HOTEL & CAR RESERVATIONS**

**VACATION PACKAGES DOMESTIC & WORLD WIDE**

**DREAM CRUISES TO FIT EVERY BUDGET**

SKI PACKAGES



**VISA SERVICES & PASSPORT PHOTOGRAPHS ON PREMISES**

**SPECIAL GROUP RATES**

**INCREDIBLE SPRING BREAK PACKAGES**

**FOR YOUR CONVENIENCE WE ARE OPEN**

**MONDAY THROUGH FRIDAY**
**9AM – 6PM**

**THURSDAY 9AM-- 8PM**
**SATURDAY 8.30AM-3.00PM**

**1329 PRINCE RODGERS AVENUE**
**(ACROSS BRIDGEWATER COMMONS)**
**BRIDGEWATER**
**NEW JERSEY 08807**

**PHONE: (908) 722 8300 FAX: (908) 722 1990**

---

ప్రశాంతంగా మీ ప్రయాణం కొనసాగాలంటే, మీ విశ్రాంతి దినాలలో కులాసాగా గడపాలనుకుంటే మీ ప్రయాణసౌకర్యాల నిమిత్తం మా ఉపాధ్యక్షురాలు శ్రీమతి ప్రేమ రొద్దంను సంప్రదించండి.

0198/1298

# కుంటి ప్రశ్నలు - కొంటె సమాధానాలు

రచన : మల్లాది వెంకట కృష్ణమూర్తి

1. కన్నెపిల్లలు దిండుక్రింద చక్కెర పొట్లాన్నెందు కుంచుకుంటారు?
తియ్యటి కలల కోసరం
2. బార్బర్స్ అన్ని విషయాలలోను ఎందుకు ముందుంటారు?
వాళ్ళకు షార్ట్ కట్స్ తెలుసు కాబట్టి
3. ఇంగ్లీషులో C లెటర్ మాంత్రికుడులాంటిది ఎందుకని?
అది ASH ను CASH గా మారుస్తుంది కాబట్టి
4. మ్యూజిక్ డైరెక్టర్ ముఖ్యమంత్రి అయితే?
జాతీయగీతానికి క్రొత్త ట్యూన్‌ని కడతాడు
5. 5 బంగాళాదుంపలని ఓ తల్లి 6 గురు పిల్లలకెలా పంచిపెడుతుంది?
బంగాళాదుంపల కూరచేసి
6. అంకుల్‌కి ఉప్మా తినడానికి చెంచా తెమ్మంటే వద్దంటావేమ్రా?
ఈయన పందిలా తింటాడని నాన్న చెప్పారుగా చెంచాదేనికి
7. రాముా పాలున్నవి 6 ఏమిటో చెప్పు?
పెరుగు, జున్ను, కాఫీ, టీ, రెండు ఆవులు
8. రేగుపళ్ళు తింటున్నపుడు పురుగులుంటాయేమో చూచుకుని జాగ్రత్తగా తిను!
నేనెందుకు జాగ్రత్తపడతాను? అవే జాగ్రత్తపడాలి.
9. అంతిమక్రియలకు రాజమర్యాదలు పొందాలనుకునే రాజకీయవేత్తలు ఏంచేయాలి?
మరణించాలి
10. ఇండియన్ ఏనుగుకు- ఆఫ్రికన్ ఏనుగుకు మధ్యగల తేడా ఏమిటి?
3000 మైళ్ళు
11. నేను ఎర్రరంగు మఫ్లర్ తో మీ బార్బర్ షాపుకు రాలేదు. ఎందుకలా అడిగావు?
ఇంకోరంగయితే మీ గొంతు తెగినట్లు తెలుస్తుంది కాబట్టి
12. పైలట్స్‌ను ఎందుకు నమ్మవచ్చు?
విమానంలో పైకి తీసుకువెళ్ళిన ప్రయాణీకులను పైనేవదలిరారు
13. అదేమిటి? కొవ్వొత్తి నెందుకు తిన్నావు?
డాక్టరు లైట్ మీల్స్ తీసుకోమన్నారు కాబట్టి
14. ఎరోప్లేయిన్ ను కనిపెట్టినదెవరు?
రాంగ్ బ్రదర్స్
15. మీ హియరింగు ఎయిడ్ బావుంది ఎంతకు కొన్నారు?
పదికి ఆరునిమిషాలు తక్కువ
16. మనిషిపళ్ళకి దేవుడు విషం ఎందుకివ్వలేదు?
తరచు నాలిక కొరుక్కుంటారని
17. డాక్టర్ ఇంకనేను బ్రతికేది 50 సెకన్లే
ఒక్కనిమిషం ఆగవయ్యాబాబు
18. విత్తనం దేంతో స్టార్ట్ అవుతుంది?
''వి'' తో
19. కారుదేంతో స్టార్ట్ అవుతుంది?
పెట్రోలుతో
20. మీరు కుడి చేత్తో రాస్తారా ఎడంచేత్తో రాస్తారా?
బాల్ పెన్నుతో
21. ఈ అగ్గిపుల్ల వెలగదేమిటి?
ఆశ్చర్యం ఇందాక వెలిగిందిగా!
22. 8 గురు ఆడపిల్లలున్న లాయరును ఏమని పిలవాలి?
తండ్రి
23. రెండ్రోజులుగా రోజుకో ఆపిలు తింటున్నావెందుకురా కన్నా?
డాక్టరుగారి కిటికీ అద్దం పగల కొట్టాను కాబట్టి
(An apple a day - keeps the doctor away)
24. ఈ మందు నాకు పనిచేస్తుందని అంతగట్టిగా ఎలా చెప్పగలరు?
ఇది తీసుకున్న రోగులు మళ్ళీ రాలేదు కాబట్టి
25. నెలక్రితం సర్కస్‌లో సింహంనోట్లో తనచేతినుంచి ఫీట్స్ చేసినతని పేరు గుర్తుందా?
అప్పటి పేరు తెలీదు ఇప్పుడందరూ అతన్ని అవిటివాడు అంటారు
26. వెయిటర్ ఈ కాఫీలో ఈ పురుగేంచేస్తోంది?
వెనక్కు ఈదుతున్నట్టుంది
27. రిటర్న్ టిక్కెట్టు సరేనయ్యా ఎక్కడికి అని అడుగుతున్నాను?
ఇక్కడికే అని ఎన్నిసార్లు చెప్పాలి
28. వెయిటర్ కాఫీలో చచ్చిన ఈగ ఏమిటి?
రూపాయి కాఫీలో చచ్చిన ఈగ కాకుండా బ్రతికిన ఏనుగు ఎలా వస్తుంది సార్!
29. వెయిటర్ ఈ టేబిల్‌క్లాత్ మీద ఈ మరకేమిటి?
ఏమోనండి నేనిక్కడ చేరి 6 నెలలే అయింది
30. వెయిటర్ ఇడ్లీతో పాటు సాంబారు తేకుండా అపుడే కాఫీతెచ్చావేంటి?
అదే సాంబార్ సార్
31. వెయిటర్ పెసరట్టుతో ఉప్మావద్దంటే అదే తెచ్చావే?
అది చట్నీ సార్
32. ఈగ నా కాఫీలోకి ఎలా వచ్చింది?
ఎగిరి సార్
33. వెయిటర్ కాఫీ ఎమిటోయ్, బోర్న్‌వీటాలా తగలడింది?
నేను మీ కిచ్చింది టీ సార్
34. వెయిటర్, కాఫీలో ఈ గండుచీమ ఏమిటి?
అది కప్పు అడుగు భాగంలో ఉన్న తన భర్తకోసం వచ్చి వుంటుంది
35. వెయిటర్, చికెన్ సూపులో చికెన్ లేదా?
పొండి సార్ మరీను డాగ్ బిస్కట్లలో ఎక్కడన్నా డాగ్ వుందా
36. ఆడవారిని చిత్రహింసలపాలు చేయాలంటే ఏంచేయాలి?
చీరలకొట్టులోని అద్దాలన్నీ తీసేసి రోజంతా అందులోనే లాక్ చేయాలి!
37. చాకలి తెచ్చిన బట్టల్లోని చేతి రుమాలును చూచి సుబ్బారావు భార్య ఎందుకు అరచి మూర్ఛపోయింది?
ఆమె వేసింది bed sheet కాబట్టి.



ప్రముఖ ఫెమినిస్ట్ కార్యకర్త

# శ్రీమతి మల్లాది సుబ్బమ్మ గారితో

*ఇంటర్వ్యూ - భావరాజు భారతి, చిలుముల శాంతికుమార్*

*ప్ర: మిమ్మల్ని ఫెమినిజానికి ప్రేరేపించిన కారణాలేమిటి?*

జ: నా చిన్నతనం నుండి చుట్టూ ఉన్న సమాజంలోని ఆడవారి కష్టాలను చూసి ఈ ఉద్యమంలోకి వచ్చాను. అంతేగానీ వ్యక్తిగత అనుభవాలు ప్రేరణ కాదు. కానీ అందరూ మా ఆయన పై అనుమానపడతారు. నిజం చెప్పాలంటే ఆయన మేల్ ఫెమినిస్ట్ అని చెప్పాలి. వృత్తిరీత్యా ఆయన ప్లీడరు. చాలా గొప్ప వ్యక్తి. నేను సాగిస్తున్న ఉద్యమాలన్నీ ఇద్దరం కలిసే చేస్తున్నాం.

*ప్ర: ఈ రకమైన ధోరణులలో ఉన్నవారిలో మీరు ఎవరినైనా ఆదర్శంగా తీసుకున్నారా లేక స్వీయ ప్రేరణ, స్వీయ ఆలోచనలే మార్గదర్శకాలా?*

జ: టంగుటూరి వీరేశలింగం పంతులు గారు, గురజాడ అప్పారావు గారు ఇలా కొంతమంది ఉత్తేజపరిచినా ఎక్కువమట్టుకు నా స్వీయ ప్రేరణ ఆలోచనలే మార్గదర్శకాలు.

*ప్ర: ఫెమినిస్ట్ సంస్థలపై గాని, ఫెమినిస్ట్ కార్యకర్తలపై గానీ మగవారి దృష్టి ఎలా ఉందని మీ అభిప్రాయం?*

జ: నూటికి తొంభైతొమ్మిది మంది మొగవారు తమ స్వార్థం చూసుకునే వారే తప్ప ఫెమినిస్ట్ ఉద్యమాలపై గానీ, స్త్రీకి స్వేచ్ఛనిచ్చేవారు గానీ తక్కువ

*ప్ర: ఫెమినిజం మన సమాజంలో ఎంతవరకు అవసరం?*

జ: ఫెమినిజం అంటే స్త్రీ పురుషుడిని డామినేట్ చెయ్యడం కాదు. స్త్రీ పురుషులు అన్ని రంగాల్లో సమానంగా ఉండాలనేదే ఫెమినిజం యొక్క నిర్వచనం.

*ప్ర: స్త్రీలు స్వేచ్ఛని, హక్కులని వారి అడ్వాంటేజ్‌కి తీసుకుని మగవారిని ఇబ్బందులపాలు చేస్తున్నారని ఓ అపవాదు. అందులో ఎంతవరకు నిజం ఉంది?*

జ: స్త్రీ సహజంగా మాతృదేవత. ఎప్పుడూ కరుణ ప్రేమ, దయ, సానుభూతి ఉంటాయి. నూటికి తొంభై మంది మగవారు ఆడవారిని బాధించే వారైతే, నూటికి పదిమంది ఆడవారు మగవారిని (అంటే భర్తలను) బాధలుపెట్టేవారు. ఏ విషయంలోనైనా ఎక్కువ శాతం ఉన్నదే చెప్పుకుంటాం కాబట్టి, స్త్రీలు మగవారిని ఇబ్బందులపాలు చేస్తున్నారనేది సరైన విషయం కాదు.

*ప్ర: ప్రభుత్వం అనుసరిస్తున్న స్త్రీలకు సమాన హక్కుల చట్టం నిజంగా స్త్రీలకు ఎంతవరకు ఉపయోగపడుతోంది?*

జ: చట్టాలు వేరు, నిజ జీవితం వేరు. చట్టాలకి నిజ జీవితాలకి సంబంధం ఉండటంలేదు. చట్టాలను మనం గౌరవించము. చట్టంలో ఎక్కడ లూజ్ పాయింట్స్ ఉన్నాయా అని చూస్తాము. అందుకే చట్టాలవల్ల తొంభై శాతం న్యాయం జరగటం లేదు.

*ప్ర: ముందుకు సాగుతున్న 21వ శతాబ్దంలో కూడా ఇంకా వరకట్న సమస్య ఉందంటే అది విచారించదగ్గ విషయం. ఈ వరకట్న సమస్యని నిరోధించడానికి మీ ఫెమినిస్ట్ సంస్థలు ఏరకమైన చర్యలు తీసుకుంటున్నాయి?*

జ: వరకట్న సమస్య కేవలం మా ఫెమినిస్ట్ సంస్థల కార్యకలాపాల వల్లనే తొలగిపోదు. అందుకు సమాజం కూడా సహకరించాలి. కట్నాలు తీసుకునే అబ్బాయిలని, వారి తల్లిదండ్రులను సామాజిక బహిష్కరణ చేయాలి అప్పుడు కానీ మార్పు రాదు.

*ప్ర: కులాంతర వివాహాలు అనేక సామాజిక సమస్యలను తొలగించడానికి ఉపయోగపడతాయని కొందరి అభిప్రాయం. అందులో ఎంతవరకు నిజం ఉంది? వాటిపై మీ దృక్పథం ఏమిటి?*

జ: కులం పోయిన నాడు సమానత్వం ఏర్పడుతుంది. కాబట్టి వాటిని సమర్థిస్తాను.

*ప్ర: భార్యలను బానిసలుగా చూసే మగవారిపై మీ సంస్థల తిరుగుబాటు ఎంతో హర్షనీయం. అలాగే భర్తలను పీడించే ఆడవారిపై మీ సంస్థలు ఏ రకమైన ధోరణిని ప్రదర్శిస్తాయి? వారిని వ్యతిరేకిస్తాయా? లేక తటస్థంగా వ్యవహరిస్తాయా?*

జ: మాకు పక్షపాతం లేదు. ఇద్దరూ ఒక్కటే. ఎవరి తప్పుంటే వారిని వ్యతిరేకిస్తాము.

*ప్ర: చాలామట్టుకు స్త్రీవాద సంస్థల కార్యకలాపాలన్నీ నగరాలకే పరిమితమౌతున్నట్టు అనిపిస్తోంది. నిజానికి పల్లెటూర్లలో కూడా వాటి ఆవశ్యకత ఎంతైనా ఉంది. అందుకు మీ తరపున ఏ రకమైన కృషి ఉంది?*

జ: పట్టణాలలో ఉంటూ చదువుకున్నవారే అన్యాయంగా ప్రవర్తిస్తున్న ఈ రోజుల్లో ఇక పల్లెటూర్లలో ఉన్నవారికి ఏం చెబుతాం. అయినా మా కార్యకలాపాలను కేవలం పట్టణాలకే పరిమితం చేయకుండా పల్లెటూర్లలో కూడా చేస్తుంటాం. కానీ తక్కువ. ఇంకా ఎక్కువ చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

*ప్ర: ప్రేమ వివాహాలు మన సమాజానికి ఏమైనా మంచి చేస్తున్నాయా? ఉదాహరణకు వరకట్న సమస్యలాంటి వాటిని నిరోధించడం. లేకపోతే వాటి వల్ల చెడు ఎక్కువ జరుగుతోందా?*

జ: పెద్దలు కుదిర్చిన పెళ్ళిళ్ళ కన్నా ప్రేమ వివాహాలు ఎక్కువ విజయవంతమౌతాయి. అవి తప్పక సమాజానికి మంచినే చేస్తాయి కాబట్టి వాటిని సమర్థిస్తాను.

*ప్ర: ఆడదానికి ఆడదే శత్రువు అని నానుడి. కోడల్ని పీడించే అత్తలను చూస్తే అందులో నిజం లేకపోలేదు అనిపిస్తుంది. అటువంటి అత్తలను సరిదిద్దే కార్యకలాపాలు మీ సంస్థలు నిర్వహిస్తాయా?*

జ: అత్తకూడా పురుషాధిక్య సమాజంలో ఒక భాగం. అత్తాకోడళ్ళ పోట్లాట సైకలాజికల్ ఫీలింగ్స్ వల్ల కలిగే పర్యవసానం. కొడుకుపై ఆపేక్షొద్దీ తనకు దూరమౌతున్నాడన్న భావనతో తగాదాలు మొదలౌతాయి. ఏ తప్పు చేసినా కొడుకు కోసమో లేక కొడుకుకు సహకరించడం కోసమో చేస్తుంది అయితే అది మారాలి. మారాలని మేం ప్రచారం చేస్తున్నాం.

*ప్ర: ప్రవాస భారతీయ స్త్రీలకీ భారత స్త్రీలకీ స్వేచ్ఛా పరిధిలో తేడాలేవైనా గమనించారా? అవేమిటి?*

జ: మనిషి ఎక్కడ ఉన్నా మనసులోంచి వచ్చేది భావం. పురుషాధిక్యత సనాతన కాలం నుండి నరనర్నాల్లో జీర్ణించుకు పోయిన భావం. అంత సులభంగా పోదు. కాబట్టి ప్రదేశాలని బట్టి భావాలు అంత సులభంగా మారిపోవు. కాకపోతే, భారతదేశం కన్నా కొద్దిగా బెటర్.

*ప్ర: పాశ్చాత్య స్త్రీ సమాజానికీ, భారతీయ స్త్రీ సమాజానికీ మీరు గమనించిన తేడాలేమిటి?*

జ: పెద్దగా తేడా ఏమీ లేదు. కాకపోతే, పాశ్చాత్య దేశాలలో స్వేచ్ఛాపరిధి ఎక్కువ కావడం మూలాన, భారతదేశంతో పోలిస్తే విడాకులు సులభంగా తీసుకోగలుగుతారు. అంతే. నా ఉద్దేశ్యం సులభంగా విడాకులు తీసుకోవడం మంచిపని అని కాదు. అపార్థం చేసుకోకండి. కొంతమంది మల్లాది సుబ్బమ్మ గారు భార్యా భర్తలను విడదీసే వ్యక్తి అని అంటారు గానీ, నా ఉద్దేశ్యం ఏ చిన్న మనస్పర్థలు వచ్చినా విడాకులు తీసుకోమని కాదు. కలిసి జీవించడం దుర్లభమన్న పరిస్థితులలో, శారీరక, మానసిక హింసలకు లోనౌతూ జీవించడం కన్నా విడాకులు తీసుకొని ఒంటరిగా జీవించడం మేలు అన్నది నా అభిమతం.

*ప్ర: మీ కార్యకలాపాల ఫలితాలు మీరు ఆశించిన మేరకు కనబడుతున్నాయా? లేక ఇంకా మంచి ఫలితాలు రావాలంటే ఏం చేయాలి?*

జ: నేను నూటికి నూరు శాతం సమాజాన్ని మార్చాలనుకున్నాను. ఆ ఆశ యిప్పటికీ ఉంది. కానీ అది సాధ్యమా? నేను ఆశించిన దానిలో కొద్ది శాతం మాత్రమే మారింది. అంచెలంచెలుగా కొద్ది కొద్దిగా మారుతోంది నేను ఆశించిన మార్పు ఇంకా కొన్ని దశాబ్దాలైనా జరుగకపోవచ్చు. ఈ మార్పుకు ఒక్క మల్లాది సుబ్బమ్మ సరిపోదు. ప్రతి దేశంలోనూ, ప్రతి రాష్ట్రంలోనూ, ప్రతి జిల్లాలోనూ, ప్రతి తాలూకా లోనూ, ప్రతి ఊరి లోనూ, ఓ మల్లాది సుబ్బమ్మ ఉన్ననాడు ఈ సమాజం మారుతుంది.

*ప్ర: ప్రపంచంలో ఏ దేశం మీ అభిప్రాయాలకు దగ్గరగా ఉంది? ఏ దేశం దూరంగా ఉంది?*

జ: అమెరికా దేశం కొంచెం దగ్గరగా ఉంది. పాకిస్తాన్‌దేశం చాలా దూరంగా ఉంది.

*ప్ర: అమెరికాలో ఉన్న కొంతమంది భారతీయ స్త్రీలకు స్త్రీ జనోద్ధరణ పట్ల ఆసక్తి ఉంది. అటువంటివారు ఏ రకమైన సహాయాన్ని అందించగలరు?*

జ: కళా సంస్థలతో బాటుగానే స్త్రీ సామాజిక సంస్థలను స్థాపించండి. అవి స్త్రీలకు గుర్తింపు తీసుకువస్తాయి. వారిలో అవేర్ నెస్ పెరుగుతుంది.

## తలపులలో .... తండ్రీ ...

చదివితి నెన్నో మార్లు సభయందున కైతల నెన్నియో వడిన్
కదలగ నీదురూపు యిట కన్నుల ముందర నాట్యమాడుచున్
ముదమున అశ్రు బిందువులు జారగ తల్చునీదు ప్రేమమున్
చదువుల నిచ్చి, భాషయును నేర్పిన తండ్రికి, నీకు మ్రొక్కెదన్
ఉదయపువేళ గీతలను గానము జేసిన నీదు కంఠమున్
వదనముపైన నాట్యముల జేయుచునుండిన నాటి నవ్వులున్
పదములలోని మర్మముల బోధల జేసిన నీదు పాఠముల్
మెదలగ నాదు డెందమున జన్మను యిచ్చిన నీకు మ్రొక్కెదన్.
గదుమక ఎప్పుడున్ చతురు లాడెడి పోకిరి కుర్రమూకలన్
అదుపున యుంచి బాటలను చూపిన యొజ్జగ నిన్ను మెచ్చుచున్
పదవులపైన నాశలను చూపక విద్యల పెంపు జేయుచున్
పదముల మాధురిన్ చవిని చూపిన తండ్రిగ నీకు మ్రొక్కెదన్.
కలమును తోడుగా హలము చేతను దాలిచి యెల్లవేళలన్
పొలమును దున్నుచున్ పలుకు సేద్యము చేసితి నీవు మేటిగా
కలకల కంఠమున్ సహన భావము తోడను పాఠశాలలన్
బిలబిల లాడుపాపలకు భాషను నేర్పితివీవు శాంతమున్.
గురువుగ నాడునీవచట నేర్పితి వెంతయొ బాల్యమందునన్
పరువపు ప్రాయమున తనయ నొజ్జగ చూడగ పొంగిపోతివే
ఎరుగను నీదువాస మెచటో యిపుడెంతయు కాంచనెంచినన్
మురియుచు నీకు చెప్పనిట లేఖిని చూపెడి నాట్య భంగిమల్.
కరుణను చూపుచున్ జనని భారతి యీయగ పల్కులెన్నియో
గరిమనుజూపి నీ తనయ వ్రాయగ పద్యము మెండుగాయిటన్
మురియగ నీవు లేవనుచు డెందము క్రుంగును నిన్నుదల్చుచున్
గరువము జూపకీ తనయ మ్రొక్కుచు కోరును నీదు ఆశిసుల్
తరుణము వచ్చెనీ సుతకు యీధర నిప్పుడు పేరు నిల్పగన్
గరువము తోడనా శిరము నెత్తుక నిల్వగ కైతలల్లుచున్
కురియుము ఆశిసుల్ వడిని భాషయు మెండుగ పెంపునొందగన్
హరి చరణాబ్జముల్ విడిచి యో నిమిషంబిట చూపునిల్పుచున్
విలవిల లాడితిన్ మదిని నిన్నటి రోజున భాషలేమిచే
కలకల రావమున్ సుధల పొంగెడి కైతల నంద జేయుచున్
కిలకిల నవ్వుదున్ యిలను రేపిక డెందము పొంగిపోవగన్
గలగల పారగన్ వడిగ ఏరుల భంగిని సాగి పద్యముల్

\- సుప్రభ

# SUBRAHMANYAM GANTI
## M.D.,F.A.A.P

*Kind and Gentle Care for Your Child*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

*Williamsburg Commons*
*2C Auer Court*
*East Brunswick, NJ 08816*

**(732) 390-0211**

2nd location in operation
4.7 MILES OR 10 MINUTES DRIVE FROM
MIDDLESEX MALL, STELTON ROAD, PISCATAWAY
JUST MINUTES FROM JFK & MUHLENBERG HOSPITALS

*906 Oak Tree Road*
*Suite E*
*South Plainfield, NJ 07080*

**(908) 822-1181**

*By Appointment Only*
*Weekends & Evenings Available*

*Most Insurances Accepted*

*Affiliated to JFK, Muhlenberg, St. Peters & Robert Wood Johnson Hospitals*

# ఫిలడెల్ఫియాలో తానాకార్య వర్గపు సమావేశం

అక్టోబరు 2వతేదీ భారత జాతిపిత జన్మదినమే కాదు ఫిలడెల్ఫియా తెలుగువారికి పర్వదినంకూడ - 2001 తానామహాసభలు ఫిలడెల్ఫియాకు తరలి రానున్నవి.

తానా కార్యవర్గపు సభ్యులు (Executive Committee), అధికార వర్గపు సభ్యులు (Governing_Body), తానా ఫౌండేషన్ ట్రస్టీలు సమావేశమై తీవ్రమైన చర్చలు జరిపి కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. డెలవేర్‌వాలీ తెలుగు సంఘం వారి సహకారంతో, శ్రీ గుత్తా రాజకుమార్ గారి ఆతిథ్యంలో జరిగిన ఈ సమావేశం తానా చరిత్రలో మరో క్రొత్త పుటను తిరుగవేసింది.

క్రొత్త కార్యవర్గపు పరిచయాలనంతరం, అధ్యక్షులు శ్రీ నాదెళ్ళ గంగాధర్‌గారు తానా రాజ్యంలో ప్రజలవద్దకుపాలన రానున్నదని తెలిపారు. మూడు దశాబ్దాలకు పైగా ఉత్తర అమెరికాలో నివాసమున్న ప్రవాసాంధ్రుల వివరాలను తెలియచేస్తూ "Who is Who - Telugu Almanac" ప్రచురించనున్నామని తెలియచేశారు. ప్రాంతీయ సమావేశములు జరిపి తెలుగువారిలోని ఐక్యతను బలపరచాలని కోరారు.

కార్యదర్శి శ్రీనెహ్రూ గారు 22సం॥ల (తానా సంరంభాలవివరాలన్నింటిని సమీక్షించి,) తానా చరిత్రను సంక్షిప్తంగా, TANA Reference Manual రూపంలో ప్రచురించవలెనని తెలిపారు.

శ్రీ జంపాల చౌదరి గారు తానా పత్రికను Web Magazine గా రూపొందించాలని తానా చరిత్ర వివరాలను గతవైభవాన్ని వెబ్‌లో భద్రపరచాలని చెప్పారు. తానావారు తెలుగు Encyclopedia వ్రాయనున్నారని కూడ తెలిపారు. దీనికి కాగలవ్యయమునకై విరాళములు సేకరించమని సభ్యులను కోరారు.

మూసపాటి శ్రీహరి గారు తానా పత్రిక టంచనుగా అందవలెనని కోరారు. ఇది మొదలు కార్యవర్గపు చర్చలు, సభ్యుల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు, సంభాషణలు వ్రాత పూర్వకంగా దాఖలు చేయవలెనని తెలిపారు. (Any formal communication between excutive committee member should be doucumented in writing with a copy to the Secretary)

శ్రీ మల్లికార్జునరావుగారు ద్వాదశమ తానా సభల వివరాలు తెలియచేస్తూ, సిన్సినాటీ సభలలో దాదాపు 220,000 డాలర్లు మిగిలినవని లాస్ ఏంజిల్స్ సభలలో దాదాపు 250,000 డాలర్లు మిగిలినవని కూడా తెలిపారు. ఈ మిగిలిన ధనంలో కొంత భాగం తానా ఫౌండేషన్ చేయనున్న సత్కార్యములకు కేటాయించ గలమని శ్రీగంగాధర్ గారు ప్రకటించారు. గతంలో దిగ్విజయంగా జరిగిన తానా సభలలో మొదటి పది సభలకూ ఆదాయ వ్యయములు ఇంచుమించు సరిపోవడం జరిగింది. (Break even with minimum profit or less for the ten conferences).

జనవరి 2000 నాటికి తానా జీవిత సభ్యుల సంఖ్యను 2000 మందికి పెంచాలన్న ధ్యేయంతో ప్రస్తుత తానా సభ్యత్వ రుసుమును 50 శాతం తగ్గించామని శ్రీముత్యాల పద్మశ్రీ గారు తెలిపారు.

(Life membership is reduced to $125 from $250.)

2001 వ సం॥లో తానా సభలు జరుపవలెనని ఫిలడెల్ఫియా, డెట్రాయిట్ సంఘములు పోటీపడినవి. ఇరువర్గములవారు (స్థూలంగానూ - సూక్ష్మంగానూ) వివరాలన్ని సేకరించి, ప్రశంసనీయంగా, ప్రదర్శించారు. కానీ ఈమధ్యకాలంలో MidWestలో తెలుగుసభలు జరిగివున్నవి కనుక, (Chicago, Cincinnati - TANA; Detroit - ATA), ఫిలడెల్ఫియాలో తెలుగు సభ లెన్నడూ, జరుగలేదు కనుక, కార్యవర్గపు సభ్యులు తులాభారంలో ఫిలడెల్ఫియాకు ఓటువేసి నెగ్గించారు. ఫిలడెల్ఫియా వారికిది ముదావహం. తె.క.స. తమ పూర్తిసహకారమును ప్రకటించిరి. త్రైరాష్ట్రములలోని తెలుగువారికి మరో చక్కని అవకాశం. తె.క.స. తరపున ఫిలడెల్ఫియా వారికి అభినందనలంద చేస్తున్నాము.

ఈ సమావేశంలో వ్యక్తమైన కొన్ని ముఖ్యవివరాలివి:

1. 1977లో తెలుగు మహాసభ జరిగినది.
2. తానా పేరిటగా జరిగిన ప్రథమ సమావేశం వేడుకలు 1979లో డెట్రాయిట్ లో జరపబడినవి.
3. 1977లో ప్రప్రథమ మహిళా సమావేశం - ఫిలడెల్ఫియాలో - మన సంఘ సభ్యుల basement లో జరిగినది.
4. తొలి తానా పత్రిక ప్రప్రథమ ముద్రణ - మార్చి 1982వ సంవత్సరములో జరిగినది. దానికి తెలుగుజ్యోతి సంపాదకులు శ్రీకిడాంబి రఘునాథ్ గారు స్వయంగా చేతి దస్తూరితో సంపాదకీయం వ్రాసి వున్నారు.
5. డెట్రాయిట్ తెలుగు సంఘం వారి ప్రత్యేకత - వారి రాజ్యాంగంలో తానాకు జీవితాంతం సభ్యత్వం వుండవలెనని వ్రాసియున్నారు. (as per their constitution- they will continue as dues paying organisation to TANA )
6. University of Michigon Diwali Celebrations are excellent and well organised.

*– నివేదిక సంకలన కర్త*

**డా. జనని కృష్ణ, Holmdel, NJ**

**TANA Executive Committee (Total 17) 16 attended** - They are: Nadella Gangadhar, Chalasani Mallikarjuna Rao, Mutyala Padmasri , Guthikonda Ravindranath, Musapeta Srihar, Gorrepati Navaneetha Krishna, Cherukupalli Nehru, Vinamuri Sujata, Janaki Rao, Lavu Sudhakar, Gutta Raj Kumar, Divi Koteswarlu, Surapaneni Laxminarayana (Nadella Ranakumar, Jampala Chowdhary & Nunna Ram represented proxy votes)

**TANA Foundation**: Total 15 - Present 8, Absent 7. Guthikonda Ravindranath, Kotapati Sambasiva Rao, Gedela Damodar, Doddapaneni Babu Rao, Vallabhaneni Yugandhar Rao, Tipirneni Tirumala Rao, Motupalli Naidu, Veerisetty Venkat attended.

**Guests of honor:** Dama Venkaiah, Kidambi Raghunath, Janani Krishna (Governing Body Member), Sonty Kanya, K.C. Prasad, Paruchuri Sudhakar, Allada Janardhan (Governing Body Member), Danthuluri Suseela, Kosaraju Vijayasarathi, Bandla Hanumaiah etc. Allada Janardhan from Philadelphia and KC Prasad from Detroit gave presentations on TANA 2001 convention.

# స్వప్నభంగం – 3 (పెద్ద కథ)

ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్, **Hyderabad, AP**

తాయారు, శ్రీనాథుడు తిరుపతి కొండ మెట్లెక్కడం మొదలు పెట్టారు.

పెట్టెను మాత్రం తమ వూరి నుండే మొక్కుకై వచ్చిన ఒక తెలిసిన వాడితో బస్సులో ముందుగా పంపించారు.

బాగా ఎండ తగ్గాక సాయంత్రం ఏ మూడున్నర నాలుగు గంటలకో నడక మొదలైంది.

ఒక్క మోకాళ్ళ పర్వతం చేరడానికే గంటకు పైగా పట్టింది. 'ఏడు కొండలవాడా! వడ్డీకాసులవాడా! అడుగడుగు దండాలవాడా! గోవిందా! గోవిందా!' కొండ నెక్కుతున్న భక్తుల నిరవధిక స్తోత్ర పాఠాలు

" అబ్బా - నేనింక ఎక్కలేను బాబూ " తాయారు ఓ గోపురం వద్ద కూలబడింది.

శ్రీనాథుడు నవ్వాడు -

" మంగా! శ్రమిస్తే కాని శ్రీనివాస సాన్నిధ్యం లభించదని దానిలోని అంతరార్థం. ఇంటి నుండి కారులో బయలుదేరి స్వామి వారి సింహద్వారం ముందు దిగితే అతడికి స్వామినందుకోవడంలో వున్న కష్టం ఎలా తెలుస్తుంది? అందుకే చూడు శ్రీశైలం, తిరుపతి, అమర్‌నాథ్, బదరీ, అన్నీ పర్వతాగ్రాల మీద, కీకారణ్యాల మధ్య దాటవీలుకాని నదులకు నడుమ నిలిచాయి వెలిశాయి ",

తాయారు శరీర శ్రమను భర్త మాటలు పోగొట్టలేక పోయాయి. ఆ గోపురంలో సోడాలు అమ్ముతున్నారు.

తాయారు ఓ సోడా తాగింది.

కాసిని పల్లీలు బటానీలు కొనుక్కొని తిరిగి నడక సాగించింది.

శ్రీనాథుడు మాత్రం హుషారుగా పాలపిట్టలా దూసుకుంటూ ముందుకు సాగాడు.

భక్తులు రకరకాల వేషాల వాళ్ళు, భాషల వాళ్ళు, వయసుల వాళ్ళు మూటలు కూడ నెత్తిన పెట్టుకొని నడక మార్గంలో పయనం సాగిస్తున్నారు.

రకరకాల కోరికల వాళ్లు

గమ్యాల వాళ్లు

చేస్తున్న రత్నాల వ్యాపారంలో లాభం వచ్చినందుకు నడిచి ఎక్కే మొక్కు చెల్లించి ఓ రత్నాన్ని స్వామి వారి హుండిలో వేసేందుకు వస్తున్న బీదరు చెన్నబసప్ప -

కూతుళ్ళ పెళ్ళి కోసం గత్యంతరం లేక పొలమూ, ఇల్లూ అమ్మి పెండ్లి పూర్తి చేసిన ఓ తండ్రి, ఎన్నికలలో నిలబడి గెలిచి పదవి సంపాదించి అది ఇప్పించినందుకు గాను బాలాజీకి తలనీలాలు సమర్పించడానికి వచ్చిన ఒక ము.పి.వాలా.

దత్తు తీసుకున్న ముసలమ్మ త్వరగా కాలం చేసి ఆస్తి, అధికారం చేతికి వచ్చినందుకు - కల్యాణం చేయించడానికి బయలుదేరిన ఉలవపాడు వెంకయ్య; నయం కాదనుకున్న టి.బి. నుండి బయటపడి పత్నీ సమేతంగా నేరుగా రాయవెల్లూరు నుండే తిరుపతి కొండ ఎక్కుతున్న సాయిలూ, రత్నావళీ!

' తాయారూ! కోరికలు తీస్తున్న కొద్దీ నీరూరే దొరువుల వంటివి. వాటిని పరమేశ్వరుడైనా సరే సమగ్రంగా ఎలా తీరుస్తాడు? '

మంగకు ఈ మాటలు రుచించలేదు. ' కవిరాజా! కోరికలు ముత్యపు చిప్పలు కూడ కావచ్చు. కొందరు భక్తుల హృదయాలు స్వాతి వానకు పడే పరమేశ్వరుని అనుగ్రహ రస బిందువులకై ఎదురు చూస్తూ వుంటాయి. ఒక కిరణం, ఒక తుషారం పడితే చాలు ముడుచుకొని లోలోపల దానిని ముత్యంగా మార్చుకుంటాయి.

శ్రీనాథుని హృదయం పరవశించి పోయింది.

మంగతాయారిప్పుడు ఉత్తమ జాతికి చెందిన కవిత్వం చెప్పింది. తన సహవాసంతో ఆమె జన్మ పునీతమైంది.

' మంగా! ఇంత చక్కని ఉపమానం ఎలా చెప్పావు?'

' ఏదో మీ దయవల్ల, పూలతో కూడిన దారానికి వాసన పట్టదూ చందన వృక్షం చుట్టూ వున్న తరువులన్నీ చందన వృక్షాలుగానే మారవూ. అలాగే "

ఈ ఉదాహరణలన్నీ తాను ఏదో సందర్భంలో వాడినవే - వాటిని తాయారు జాగ్రత్తగా జ్ఞాపకం పెట్టుకున్నది - మళ్ళీ తన మీదనే ప్రయోగిస్తున్నది.

తాయారు చాలా మందంగా నడుస్తున్నది - అందువల్ల శ్రీనాథుడు మనోవేగాన్ని గమనవేగంతో అనుసంధానించ లేకపోయాడు.

త్రోవకిరువైపులా రకరకాల చెట్లు, రంగు రంగుల పండ్లు. పండ్లన్నీ తినడానికుపయోగపడేవి కావు. పూలన్నీ సుగంధాన్ని వెదజల్లేవి కావు - అయినా సరే! అన్నీ ఉండాల్సిందే - సృష్టిలో దేని స్థానం దానిదే! అవేమి ఓషధులో!

చీమలు బారులుగా సాగిపోవడం వల్ల రాతికి బాగా వేలెడు వెడల్పు బాట ఏర్పడింది.

ఎన్ని యుగాలిలా చీమలు నడిస్తే రాయి చీలిందో, ఎన్ని తరాల భక్తుల నిరంతర పాద ఘట్టన చేత ఈ పుట్టలూ గుట్టలూ బాటలుగా పేటలుగా మారాయో.

" తాయారూ! చూడు, చూడు ఈ రంగుల పిట్టలెలా ఎగురుతున్నాయో - తోక ఎరుపూ తెలుపూ, దేహమంతా నలుపు, తలమీద వేలెడు కిరీటం - ఓహో! ఈ ఒక్క పక్షిని చూస్తే చాలు తాయారూ మన శ్రమ మొత్తం పోయి యాత్ర సార్థకం కావడానికి' -

తాయారు కోపంతో అన్నది ' పక్షులూ, కోతులూ చూసి యాత్ర సార్థకం చేసుకునేందుకు కాదు మనం వచ్చింది - మొక్కుబడి చెల్లించుకోవాలి. స్వామి వారిని చూడాలి.'

" అదీ చూస్తాము. ఇదీ చూస్తాము - ఇదంతా చూడటం కూడా అది చూడటంలోని భాగమే! ఆ విశాల నేత్రాల వాడి కరుణా కటాక్షమే ఈ ప్రకృతిగా పరిణమించి మనలను పలకరిస్తున్నది - దేహం పులకరిస్తున్నది."

' కానీ స్వామీ! యాత్రికులంతా అంత తెలివి మీరిన వారు కారు. తమ దోవ వెంట తాము పరుగెత్తుకుంటూ పోతున్నారు.'

' మూర్ఖులు - వాళ్ళంతా భక్తులు కాదు తాయారూ - చాలామంది బేరగాళ్ళు - స్వామివారి కటాక్షాన్ని అలుసుగా తీసుకొని బేరం వేసి లాభం వస్తే వడ్డీ చెల్లించేందుకు పరుగెత్తుకు పోతున్నారు - వాళ్ళకి తురాయి పిట్టల తోకలు కన్పడవు - రాళ్ళ మధ్య దారి పక్క పూచిన గడ్డిపూవు పలకరింపు వినపడదు. ఆకాశంతో ఈ చల్లని వేళ సప్తాశ్వాల నుండి ఒక తెల్లని కిరణం ఏడురంగుల పూలను పూయిస్తున్నప్పుడు ఏడవ కొండపై నుండి చూడటం పేరు భగవదుపాసన కాదా? కాని ఆ ఉపాసన చేయలేరు వీళ్ళు - కేవలం పరుగెత్తుతున్నారు కాలాభిముఖంగా - శలభాల్లాగా - జీవచ్ఛవాల్లాగా '.

తాయారుకు భర్త స్వామి దూషణ చేస్తున్నాడనిపించింది - ' మీ పిచ్చి మితిమీరి పోతున్నది - దేవునికభిముఖంగా పోయే భక్తులను దూషిస్తే మీకు పుట్టగతులు వుండవు - '

' తాయారూ - తాయారూ నీదింత మట్టి బుర్ర అనుకోలేదు. దేవుణ్ణి నేను తిట్టడం లేదు - దేవుడు ఏడుకొండల పైనే కాదు ఏడుకొండల నిండా వున్నాడు చూడమంటున్నాను - ఆరాధించమంటున్నాను - ఇంతకన్నా సరళాతి సరళంగా ఇంకెలా చెప్పను. నా వేందాంతం - కొండ పైనా కిందా మీద లోపలా కూడా స్వామి నాకు దర్శనమిస్తున్నాడు ".

ఒకచోట కొండ పైభాగం నుంచి జలధార సన్నగా ప్రవహిస్తున్నది. కింద కాశీరత్నం తీగెలు అల్లుకొని వున్నాయి -

ఆ పక్కనే కొన్ని పేరు తెలియని గడ్డిమోదుగు ఆకులూ - జలబిందువులు కొన్ని మోదుగు ఆకుల పైబడి, చింది తుషారాలుగా మారి కాశీరత్నం పూల చిన్నారి రేకులపై చిద్రుపలుగా రాలాయి - కారిన ఆ నీటి రేఖ గాలిలో కలిసి చల్లదనం కిందికి పరివర్తన చెందింది.

" ఓహో! దివ్య సౌందర్యానికిది పరాకాష్ఠ! పరమేశ్వర తత్వానికిది ప్రత్యక్ష వ్యాఖ్యానం - సౌందర్య గుణం పాకారంగా నిలిచి జలం వాయువుగా స్పర్శగా మారి శబ్దంగా పర్యవసిస్తున్నది. అనుభూతి పరిణామం చెందుతున్నది. తాయారూ - ఇదుగో స్వామి వారిక్కడ చూడు - పలుకు తేనెలతల్లి పవ్వళించిన వేళ సద్దు సేయకు తాయారూ - "

అన్నమాచార్యుని కీర్తనలు ఆయనలో పొంగి పొర్లుతున్నాయి - దూరాన చంద్రగిరి దుర్గం పురాతన వైభవానికి చిహ్నంగా కొడికట్టిన దీపంలా కన్పడుతున్నది.

" ఇదుగో! ఇటు చూడు తాయారూ! అగాధమైన లోయల్లో నుండి ఉవ్వెత్తున తారాజువ్వల్లా పైకి లేచిన ఈ చెట్లు ప్రకృతి దేవాలయానికి సగర్వంగా ఎత్తిన ధ్వజస్తంభాల్లా వున్నాయి - పరమేశ్వరుని పాదార్చన కోసం పుడమితల్లి దాల్చిన పూలకిరీటంలా వుంది ఈ లోయలో తల పైకెత్తిన చెట్ల సౌందర్యం " శ్రీనాథుడు ఏదో లోకంలో విహరిస్తున్నాడు. అక్కడ బస్సు రోడ్డూ - కాలిబాట - కలుస్తాయి.

తాను మాత్రం అలసిపోయి కాలిబాట చివర కూర్చున్నది తాయారు- ఇంతలో ఓ కారు ఆ మార్గాన దూసుకుంటూ పోతూ తాయారును చూసి ఆగింది.

వెంటనే కారు తలుపు తీసుకొని వైదేహి దిగింది.

తలెత్తి తాయారు చూసింది ఆశ్చర్యంగా. ' అక్కా'

" తాయారూ - ఎప్పుడు బయలుదేరారు - ఏమిటి? "

అక్కకు చెల్లెలు తన తీర్థయాత్ర క్రమం వివరించింది.

" రానూ పోనూ నడచి వస్తామని మొక్కుకున్నా మక్కా - అందుకని....... ".

" అరే - మాకు, కనీసం జాబన్నా వేయలేదేమిటి? " వైదేహి సాధించింది.

" నేనేం కలగన్నానా మీరూ ప్రయాణం పెట్టుకున్నారని "-

"ఔను - అది కూడ నిజమే - మా వారికి ఈసారి బిజినెస్‌లో బాగా లాభం వచ్చింది - సారాయికి పనికి రావనుకున్న అనాబ్‌షాహిని ఉత్తరాది వాడొకడు హోల్‌సేల్‌కు కొన్నాడు - రూపాయికి రెండు రూపాయల లాభం- అందుకని వారు అకస్మాత్తుగా ఇలా ప్రయాణం పెట్టారు. రాత్రి బయలుదేరాము. కారులో హైదరాబాదు నుంచి " - శ్రీనాథుడు కారు డ్రైవింగ్ చేస్తున్న లక్ష్మణమూర్తిని పలకరించాడు.

లక్ష్మణమూర్తి ముభావంగా, మర్యాద సూచకంగా ఏవోయథోచితమైన మాటలు నాలుగు మాట్లాడాడు. ఆ మాటల్లో ఆప్యాయత లేదు. సమానస్థాయి వాణ్ణి గౌరవించినట్లు లేదు.

" తాయారూ రండి, కారెక్కండి ఇద్దరూనూ. ఓహో - మొక్కు కదూ, సరే! మేము కాటేజి ముందే రిజర్వు చేయించాము - మీ కోసం పైన ఎదురుచూస్తుంటామయితే " వైదేహి చెల్లెల్నీ, బావగారినీ తమ కాటేజీకి ఆహ్వానించింది.

లక్ష్మణమూర్తి కాటేజి నెంబర్ చెప్పాడు.

శ్రీనాథుడు తల వూపాడు.

వైదేహి కారెక్కింది.

చెల్లెల్ని విష్ చేస్తూ చెయ్యి వూపింది.

కారు తారు రోడ్డు మీద దూసుకొని పోయింది.

'' తాయారూ! చూడు, చూడు ఈ రంగుల పిట్టలెలా ఎగురుతున్నాయో - తోక ఎరుపూ తెలుపూ, దేహమంతా నలుపు, తలమీద వేలెడు కిరీటం - ఓహో! ఈ ఒక్క పక్షిని చూస్తే చాలు తాయారూ మన శ్రమ మొత్తం పోయి యాత్ర సార్థకం కావడానికి' -

తాయారు కోపంతో అన్నది ' పక్షులూ, కోతులూ చూసి యాత్ర సార్థకం చేసుకునేందుకు కాదు మనం వచ్చింది - మొక్కుబడి చెల్లించుకోవాలి. స్వామి వారిని చూడాలి.'

'' అదీ చూస్తాము. ఇదీ చూస్తాము - ఇదంతా చూడటం కూడా అది చూడటంలోని భాగమే! ఆ విశాల నేత్రాల వాడి కరుణా కటాక్షమే ఈ ప్రకృతిగా పరిణమించి మనలను పలకరిస్తున్నది - దేహం పులకరిస్తున్నది.''

' కానీ స్వామీ! యాత్రికులంతా అంత తెలివి మీరిన వారు కారు. తమ దోవ వెంట తాము పరుగెత్తుకుంటూ పోతున్నారు.'

' మూర్ఖులు - వాళ్ళంతా భక్తులు కాదు తాయారూ - చాలామంది బేరగాళ్ళు - స్వామివారి కటాక్షాన్ని అలుసుగా తీసుకొని బేరం వేసి లాభం వస్తే వడ్డీ చెల్లించేందుకు పరుగెత్తుకు పోతున్నారు - వాళ్ళకి తురాయి పిట్టల తోకలు కన్పడవు - రాళ్ళ మధ్య దారి పక్క పూచిన గడ్డిపూవు పలకరింపు వినపడదు. ఆకాశంతో ఈ చల్లని వేళ సప్తాశ్వాల నుండి ఒక తెల్లని కిరణం ఏడురంగుల పూలను పూయిస్తున్నప్పుడు ఏడవ కొండపై నుండి చూడటం పేరు భగవదుపాసన కాదా? కాని ఆ ఉపాసన చేయలేరు వీళ్ళు - కేవలం పరుగెత్తుతున్నారు కాలాభిముఖంగా - శలభాల్లాగా - జీవచ్ఛవాల్లాగా '.

తాయారుకు భర్త స్వామి దూషణ చేస్తున్నాడనిపించింది - ' మీ పిచ్చి మితిమీరి పోతున్నది - దేవునికభిముఖంగా పోయే భక్తులను దూషిస్తే మీకు పుట్టగతులు వుండవు - '

' తాయారూ - తాయారూ నీదింత మట్టి బుర్ర అనుకోలేదు. దేవుణ్ణి నేను తిట్టడం లేదు - దేవుడు ఏడుకొండల పైనే కాదు ఏడుకొండల నిండా వున్నాడు చూడమంటున్నాను - ఆరాధించమంటున్నాను - ఇంతకన్నా సరళాతి సరళంగా ఇంకెలా చెప్పను. నా వేదాంతం - కొండ పైనా కిందా మీద లోపలా కూడా స్వామి నాకు దర్శనమిస్తున్నాడు ''.

ఒకచోట కొండ పైభాగం నుంచి జలధార సన్నగా ప్రవహిస్తున్నది. కింద కాశీరత్నం తీగెలు అల్లుకొని వున్నాయి -

ఆ పక్కనే కొన్ని పేరు తెలియని గడ్డిమొదుగు ఆకులూ - జలబిందువులు కొన్ని మొదుగు ఆకుల పైబడి, చింది తుషారాలుగా మారి కాశీరత్నం పూల చిన్నారి రేకులపై చిర్రుపలుగా రాలాయి - కారిన ఆ నీటి రేఖ గాలిలో కలిసి చల్లదనం కిందికి పరివర్తన చెందింది.

'' ఓహో! దివ్య సౌందర్యానికిది పరాకాష్ట! పరమేశ్వర తత్త్వానికిది ప్రత్యక్ష వ్యాఖ్యానం - సౌందర్య గుణం సాకారంగా నిలిచి జలం వాయువుగా స్పర్శగా మారి శబ్దంగా పర్యవసిస్తున్నది. అనుభూతి పరిణామం చెందుతున్నది. తాయారూ - ఇదుగో స్వామి వారినిక్కడ చూడు - పలుకు తేనెలతల్లి పవ్వళించిన వేళ సద్దు సేయకు తాయారూ - ''

అన్నమాచార్యుని కీర్తనలు ఆయనలో పొంగి పొర్లుతున్నాయి - దూరాన చంద్రగిరి దుర్గం పురాతన వైభవానికి చిహ్నంగా కొడికట్టిన దీపంలా కన్పడుతున్నది.

'' ఇదుగో! ఇటు చూడు తాయారూ! అగాధమైన లోయల్లో నుండి ఉవ్వెత్తున తారాజువ్వల్లా పైకి లేచిన ఈ చెట్లు ప్రకృతి దేవాలయానికి సగర్వంగా ఎత్తిన ధ్వజస్తంభాల్లా వున్నాయి - పరమేశ్వరుని పాదార్చన కోసం పుడమితల్లి దాల్చిన పూలకిరీటంలా వుంది ఈ లోయలో తల పైకెత్తిన చెట్ల సౌందర్యం '' శ్రీనాథుడు ఏదో లోకంలో విహరిస్తున్నాడు. అక్కడ బస్సు రోడ్డూ - కాలిబాట - కలుస్తాయి.

తాను మాత్రం అలసిపోయి కాలిబాట చివర కూర్చున్నది తాయారు- ఇంతలో ఓ కారు ఆ మార్గాన దూసుకుంటూ పోతూ తాయారును చూసి ఆగింది.

వెంటనే కారు తలుపు తీసుకొని వైదేహి దిగింది.

తలెత్తి తాయారు చూసింది ఆశ్చర్యంగా. ' అక్కా'

'' తాయారూ - ఎప్పుడు బయలుదేరారు - ఏమిటి? ''

అక్కకు చెల్లెలు తన తీర్థయాత్ర క్రమం వివరించింది.

'' రానూ పోనూ నడచి వస్తామని మొక్కుకున్నా మక్కా - అందుకని....... ''.

'' అరే - మాకు, కనీసం జాబన్నా వేయలేదేమిటి? '' వైదేహి సాధించింది.

'' నేనేం కలగన్నానా మీరూ ప్రయాణం పెట్టుకున్నారని ''-

''ఔను - అది కూడ నిజమే - మా వారికి ఈసారి బిజినెస్‌లో బాగా లాభం వచ్చింది - సారాయికి పనికి రావనుకున్న అనాబ్‌షాహిని ఉత్తరాది వాడొకడు హోల్‌సేల్‌కు కొన్నాడు - రూపాయికి రెండు రూపాయల లాభం- అందుకని వారు అకస్మాత్తుగా ఇలా ప్రయాణం పెట్టారు. రాత్రి బయలుదేరాము. కారులో హైదరాబాదు నుంచి '' - శ్రీనాథుడు కారు డ్రైవింగ్ చేస్తున్న లక్ష్మణమూర్తిని పలకరించాడు.

లక్ష్మణమూర్తి ముభావంగా, మర్యాద సూచకంగా ఏవోయథోచితమైన మాటలు నాలుగు మాట్లాడాడు. ఆ మాటల్లో ఆప్యాయత లేదు. సమానస్థాయి వాణ్ణి గౌరవించినట్లు లేదు.

'' తాయారూ రండి, కారెక్కండి ఇద్దరూనూ. ఓహో - మొక్కు కదూ, సరే! మేము కాటేజి ముందే రిజర్వు చేయించాము - మీ కోసం పైన ఎదురుచూస్తుంటామయితే '' వైదేహి చెల్లెల్ని, బావగారినీ తమ కాటేజీకి ఆహ్వానించింది.

లక్ష్మణమూర్తి కాటేజి నెంబర్ చెప్పాడు.

శ్రీనాథుడు తల వూపాడు.

వైదేహి కారెక్కింది.

చెల్లెల్ని విష్ చేస్తూ చెయ్యి వూపింది.

కారు తారు రోడ్డు మీద దూసుకొని పోయింది.

బంధువులకు దగ్గరగా ఉండటం భర్తకెందుకో ఇష్టం లేదని తాయారు భావించింది.

ఆ బంధువులు తన బంధువులు - రక్తం పంచుకొని పుట్టినవారు - అందుకనే తాయారుకు చాలా బాధ కలిగింది - రాత్రి తెల్లవార్లూ కాళ్ల నొప్పులు తీర్చుకున్నది.

మర్నాడు ఉదయమే లేచి కాలకృత్యాలు నిర్వహించుకొని, స్నానం చేసి శుచియై తాయారు ఇవతలికి వచ్చే సరికి శ్రీనాథుడు కన్పడలేదు.

ఆయన ఏ తెల్లవారుజామునో లేచి శ్రీ పర్వతం పైనుండి మేఘాలను అందుకుంటూ వున్నాడని గ్రహించింది.

మల్లయ్యా, వెంకటాద్రి, రత్తాలు, ఉదయమే ఇడ్లీలు తిన్నారు.

ఇడ్లీ, ఉప్మా, పెరుగు, పాలు, అన్ని సత్రాలకే అమ్మకానికి వస్తాయి

తాయారు మాత్రం పచ్చి మంచినీళ్ళు పుచ్చుకోలేదు.

సూర్యుని కిరణాలు బంగారు మలామును పర్వతం మొత్తం పూస్తుండగా శ్రీనాథుడు వచ్చాడు.

' స్వామి వారి దగ్గర కూడా ఉషస్సును మరిచిపోలేదే '.

'తాయారూ,శ్రీపర్వతంమీదఉషస్సునీవైభాసించింది-స్వామివారు నాలో పవ్వళించి వున్నారట - ప్రాభాత సమీరాలు వారికి మేలుకొలుపులు పాడాయట - రా, త్వరగా విశ్వదర్శనం వేళ దాటుతున్నది'.

గదికి తాళం వేసి మల్లయ్య కుటుంబమూ, శ్రీనాథ దంపతులూ దేవాలయాభిముఖంగా పయనించారు.

ఇది నిత్యోత్సవం

వారోత్సవం

మాసోత్సవం

సంవత్సరోత్సవం -

ఇక్కడ ఋతువులతో ప్రమేయం లేదు -

ముహూర్తాలతో నిమిత్తం లేదు -

నిత్యకల్యాణం పచ్చతోరణం -

వేయి తిరణాల పెట్టుగా హడావుడి - 'అమ్మకాలు -రంగు రంగుల లక్కపిడతల దుకాణాల నడుమ నుండి స్వామి వారి బంగారు దేవాలయపు ప్రాంగణం చెంతకు చేరారు.

వడ్డీకాసులు, బంగారుకాళ్లు, బంగారు చేతులు, వెండికాళ్లు, వెండిచేతులు అమ్ముతున్నాడొక బక్క పిల్లాడు. ' పద్మావతీ శ్రీనివాస కల్యాణం - స్థలపురాణం ఐదు రూపాయల గ్రంథం - రెండు రూపాయలు మాత్రమే ' ఇంకొకడు వచ్చాడు. ' రూపాయన్నర కిస్తావా? మల్లయ్య బేరమాడాడు - రూపాయి అర్ధవై పైసలకు బేరం కుదిరింది.

వెళ్ళి క్యూను చూశారు.

అది కొండవీటి చేంతాడులా చాలా పొడుగున ఉంది.

' రా, తాయారూ వెళ్ళి నిలబడదాం. '

' ఎక్కడ? ఈ క్యూలో మైలు దూరంలోనా నిలబడటం.'

' మరెక్కడ నిలబడదామనుకున్నావు? ఎన్నికల్లోనా?' పరిహాసం చేశాడు.

' బాబూ - ఈ గేటు దగ్గర రెండు రూపాయలు చేతిలో పెడితే పక్కకు మార్గం గుండా వదులుతాడు మనల్నీ' శ్రీనాథుడు నవ్వాడు. కాని మల్లయ్యను కించపరచ దలుచుకోలేదు.

' ఏమండీ - అలా చేద్దామా '

' పది నిమిషాల ఆలస్యం కోసం పాపం కొనుక్కుంటామా ? స్వామి వారి ప్రాంగణంలో' మెల్లగా అన్నాడు భార్యతో -

' ఇందులో తప్పేముందీ ?'

' ఎందరు భక్తులిలా క్యూలో అర్ధరాత్రి నుంచే నిలబడి వున్నారో తెలుసా? వారందరినీ మోసగించి లంచమిచ్చి స్వామి దగ్గరికి పోతే ఆయన ప్రసన్నుడవుతాడనుకున్నావా తాయారూ '-

మల్లయ్యా వాళ్లూ డబ్బిచ్చి లోపలికి వెళ్లారు -

శ్రీనాథుడు భార్యతో సహా పుష్కరిణి దగ్గరకు పోయి కొంచెం తీర్థం నెత్తిన చల్లుకొని వచ్చి క్యూలో నిలబడ్డాడు. దాదాపు పదిగంటలయ్యే సరికి క్యూలో కొన్ని ఫర్లాంగులు మిగిలిపోయింది -

' స్వామీ కాళ్ల నొప్పులు పుడుతున్నాయి - కాస్త కవిత్వంతో నా బాధ పోగొట్టండి - ఎలా వున్నదీ క్యూ? చాంతాడులా వున్నదా? హనుమంతుడి తోకలా వున్నదా? చెప్పండి కొంచెం '.

' కలకండ నందుకోవడం కోసం వెళ్ళే చీమల బారులా వున్నది తాయారూ -'

' దీపాన్ని అందుకోబోయే హారతి కర్పూరంలా లేదూ' -

' లేదు-'

' అదేమిటండీ మీ కలకండ కన్నా మంచి ఉపమానం చెప్పాను నేను - తన్ను తాను హారతి చేసుకునే భక్తుని హృదయం కర్పూరం లాంటిది.- అందులో ఎంత స్వచ్ఛత, పరిమళమూ వుంటుందో గమనించండి'.

' పూలవాసన నారకు పట్టినట్టే నీకు కవిత్వం అబ్బినందుకు నేను పరమానందం పొందుతున్నాను. నిజమే, కాని తాయారూ! నీ ఉపమానం చాలా లోపభూయిష్టమైనది. - భక్తుడు హారతి కర్పూరం వలె స్థాణువు కాడు. జడం కాదు. చీమ వలె నిరంతర వ్యాపకత్వం కల జీవి. చీమ వలె చిన్నవాడైనా నిరంతరం సంచలనం గల కుశాగ్ర బుద్ధి. లౌకికమూర్తి. ఆ చీమ వెళ్ళి కలకండను తాకినప్పు డింకేముంది? బ్రహ్మానందమే - అయితే తాయారూ! అంత బ్రహ్మానందంలో కూడా చీమ తన అస్తిత్వాన్ని కోల్పోదు. ఇక్కడే అనుభవించే దొకటి - అనుభవింపబడే దొకటి రెండూ వుంటాయి. హారతి కర్పూరం శూన్యవాదాన్ని ప్రతిపాదిస్తున్నది. తన్ను తాను మొత్తం నశింప జేసుకున్నప్పుడు అనుభవం ఎవరికి? దేవుడికా? '

(ఇంకా వుంది)

# కార్తీకదీపం

–జననీ కృష్ణ, Holmdel, NJ

కార్తీక మాసంలో పౌర్ణమినాడు తేజస్విని కృత్తికాదేవి తన ప్రియుడైన చంద్రునికి మరింత చేరువై వింత శోభలతో దేదీప్యమానంగా వెలిసిపోతుంది. పౌర్ణమినాడు రేరాజు పూర్తి తేజంతో ప్రకాశిస్తాడు. కృత్తిక – కార్తికేయుని నక్షత్రం దివ్య తేజో స్వరూపం. యీరెండింటి కలయిక మనకు పర్వదినం. మానవ జీవితాలు కూడా అలాగే కాంతివంతంగా, తేజోమయంగా నిలవాలని కోరుతూ, చంద్రునకో నూలుపోగులా కార్తీకదీపం వెలిగిస్తాము. ఎత్తున ధ్వజస్థంభానికి కట్టడం వలన ఆకాశ దీపంగా ప్రసిద్ధి కెక్కిన యీ కార్తీక దీపం సమస్త మానవాళికి ఆశాదీపం. రారాజులు కూడ కార్తీక దీపమును మట్టి ప్రమిదలలోనే వెలిగిస్తారు. కారణం మట్టి (మృత్తి) పృథివీ స్వరూపం – జ్యోతి అగ్ని స్వరూపం. యిక్కడ పంచ భూతముల సామరస్యం వుంది.

పాండవ మధ్యముడైన అర్జునునకు ప్రత్యేక స్థానం వున్నట్లు, పంచ భూతము లయిదింటిలోనూ మధ్యమ మైన అగ్నికి అగ్రస్థానం వున్నది. అగ్నికి రెండు విశిష్ట లక్షణములు. ఒకటి తేజస్సు, రెండవది ఉష్ణత. అగ్ని రూపంకన్నా అగ్నిలోని తేజస్సు అమోఘం, ప్రసరించే వెలుగు అపారం. శబ్ద స్పర్శ రూపములున్న అగ్ని అద్వితీయమే కాదు, ద్వితీయం కూడ. ఒకటి దాహాగ్ని. యిది గోచరమైనది, దహించునది. రెండవది అనతి దాహాగ్ని, అగోచరమైనది. యిది మండదు, మండించదు. ఉష్ణత రూపంలో ఉంటుంది.

ఆవాహనీయాగ్ని, యిది దాహాగ్ని రూపం. యాగాది క్రతువులలో అగ్ని ప్రధాన దేవత. అగ్ని రూపంలోనే అన్ని దేవతల నావాహన చేస్తారు. యజ్ఞఫలమైన హవిస్సును దేవతల కందచేయువాడు కనుకనే అగ్ని దేవుడు హవ్యవాహనుడైనాడు. పురాణాలలో యజ్ఞానంతరం సాక్షాత్కరించి ఈప్సిత సిద్ధి చేయు వర ప్రదాత. అగ్నిమూలంగానే మనం భువినుంచి దివికి వర్తమానం పంపుతాం.

ప్రకృతిలోని వృక్ష సంపదలో దాగిన వేడి కానరాకున్నా, ప్రజ్వరిల్లే దావాగ్ని (forest fire) దాహాగ్నికి మరో నిదర్శనం. భూమిలో దాగిన వేడికి అగ్ని పర్వతములే సాక్ష్యం. జీవాధారమే కాదు, జీవనాధారము కూడ నయిన అగ్ని కోపగించిన ప్రళయాగ్నిగా మారి సృష్టినే దహించి వేయుగలరు.

సముద్ర కెరటాలు చల్లగా వుంటాయి. సముద్రపు లోతులలో నున్నది బడబాగ్ని. ఇది అనతి దాహాగ్ని. ఇది సముద్రపుటడుగున నుండి సమస్త సాగర జీవులకు వెలుగు నిస్తుంది, వేడి నిస్తుంది. బడబానలపు ప్రభావంతో పెరుగుతున్న సాగర ప్రపంచమును తిలకించవలెననిన, సముద్రపు లోతులు చూడాలి. బడబాగ్నిలా బాధల్ని దాచుకుంటారు కొందరు. జఠరాగ్ని అనతి దాహాగ్ని రూపం. సృష్టికి మూలమయిన భగవంతుడు సమస్త ప్రాణకోటిలో తానై వున్నాడు. సమస్త జీవరాసులలోని ప్రాణం, కదలిక పరమేశ్వరుడు. జఠరాగ్ని రూపంలో అంతర్గతముగా నిలిచి, మానవులతో బాటు సృష్టిలోని పశుపక్ష్యాది సమస్త ప్రాణులనూ కాలమానకంగా, సజీవంగా నిలిపి జీవింప జేస్తున్నాడు. భగవానుడు నిర్వికారుడు, నిరాకారుడు. వేదాలలో, ఉపనిషత్తులలో భగవంతుని పరంజ్యోతిగా, మాటలకందని మహాతేజంగా పోల్చి వున్నారు. విరాడ్రూపమును కంటికానని విధంగా తేజోమయంగా వర్ణించారు. చివరకు Bible లో కూడ దైవాన్వేషణలో శ్రమించి, మానవ జీవితాలను సరిదిద్ది శాసించగల ధర్మ సూత్రములను సంపాదించిన Moses కూడ (10 Commandments) ఆదేవుని దివ్యశక్తిగా, అద్భుత తేజంగా వర్ణించాడు.

తేజస్సుకు మరో ఉపమానం సూర్యబింబం. యిది దేవదేవుని నేత్రం. సూర్యుని వేడిని, వెలుగును వాడుకోవాలి. అలాగే దైవ దత్తమైన జ్ఞాన సంపదను సద్వినియోగం చేసుకోవాలి. దేవదేవుని కానీ, సూర్య బింబమును కానీ సామాన్య నేత్రములతో చూడ ప్రయత్నిస్తే అంధత్వం సంప్రాప్తమవుతుంది. పరమ యోగీంద్రుల భావ వీధులలో తిరుగాడు పరంధాముడు బహిర్ముఖంగా అగోచరుడు. ఆ భగవానుని అంతర్ముఖంగా జ్ఞాననేత్రంతో చూచి ఆలోచించి అర్థం చేసుకోవాలి.

ఆ దివ్య తేజోరూపం సామాన్యుల కగుపించక పోయినా, ఆ సర్వాంతర్యామి మనలో, మన చుట్టూ నిలిచి తన తేజస్సుతో యీ సృష్టిని ప్రకాశింప చేయుచున్నాడు. ఆ వెలుతురును మనం చూడడమే కాదు వెలుతురులోనే ప్రపంచాన్ని చూడగలం. దేవుని చూడలేం కాని అగ్నిని చూడగలం. అగ్ని కూడ కాలుష్యాన్ని వధిస్తుంది. ఏ మాలిన్యమూ అంటనిది. తాను ప్రకాశించి ప్రకాశింప చేస్తుంది. భగవంతుడు స్వయంభవుడు. అగ్ని స్వప్రకాశుడు. తనకు తానే ఆవిర్భవించి ప్రకాశించగలడు. కనుకనే నిరాకారుడైన ఆ భగవంతుని అగ్ని స్వరూపమైన జ్యోతి రూపంలో ఆరాధిస్తాం. "గృహాణ మంగళం దీపం, త్రైలోక్య తిమిరాపహం" అంటూ ముందుగా దీపం వెలిగించి, పిదప ఆవాహన చేస్తాం.

ఆ దేవదేవుని ప్రతి నిత్యం వివిధ రూపాలలో, వివిధ నామాలతో ఆరాధిస్తాం. కానీ అగ్ని దేవుని మాత్రం అగ్ని రూపంలోనే ఆరాధిస్తాం. హిందువులకే కాదు, క్రైస్తవులకు , జ్యూయిష్ వారికి కూడ గుడిలో దీపం (candle) వెలిగించడం సదాచారం. యిందులో మరో విశిష్టత దాగి వున్నది. అగ్ని ఊర్ధ్వగామిని. "అగ్రం నయతి యితి అగ్ని" అగ్ని సహకారంలో మనం కూడ ఊర్ధ్వలోకాలను చేరగలమనే విశ్వాసం. అగ్ని వలనే మానవాళి కూడ నిర్మలంగా జీవించి ఉత్తమ దృక్పథంతో ఉన్నత స్థాయి చేరుకోవాలన్న సారాశం కూడ వుంది. తన చుట్టూ వున్న మాలిన్యాన్ని దహించునగ్ని మలినం లేనిది, పరమ పవిత్రమైనది. కనుకనే అగ్ని సాక్షిగా ప్రమాణాలు చేస్తాము.

సత్పురుషుల మనస్సు వలె నిశ్చలంగా నిర్మలంగా వెలిగే దీపాన్ని చూచిన శుభప్రదం, కన్నులకు సంతృప్తిగా వుంటుంది. "దివ్యజ్యోతి నమోస్తుతే" అంటూ భక్తితో నమస్కరిస్తాము. యీ జ్యోతి అంతర్గతమైన అజ్ఞానాంధ కారమును, బహిర్గతమయిన తమస్సును దూరం చేస్తుంది. మానవ జీవితంలో ఆడంబరాలు అనవసరమనే సత్యం ప్రమిదలో నిరాడంబరముగా నిలిచి వెలిగే మట్టి దీపాన్ని చూస్తే తెలుస్తుంది. అగ్ని రూపం కన్నా తేజస్సు అమోఘమైనది. అలాగే, నిరాడంబరులయిన యోగీంద్రులలోని జ్ఞాన సంపద అపారం. భాగవతోత్తములు తమ మనసే ఒక ప్రమిదగా, భక్తిని వత్తిగా, శ్రద్ధను యింధనముగా చేసి అంతరంగంలో జ్ఞాన దీపమును వెలిగించుకుంటారు. యింధనములో లోపం వున్నా, వత్తిలో బలం లేకున్నా దీపం పూర్తిగా వెలుగదు. అలాగే భక్తి శ్రద్ధలు లోపిస్తే ఆత్మ జ్యోతి ఆరిపోతుంది.

( మిగతా 27వ పేజీలో)

# ముత్తుస్వామి దీక్షితులవారి గణపతి కృతులు

శ్రీమతి ద్వారం లక్ష్మి,
తిరుపతి - 517502

"శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం, చతుర్భుజమ్
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోపశాంతయే ॥

అని మనం చేయబోయే సర్వకార్యాలకూ ముందుగా విఘ్న రాయుడనీ, గణేశ్వరుడనీ ఎన్నో నామాలతో మనం కొలుచుకునే ఈ గణపతి హిందూసంప్రదాయంలో తనదైన విశిష్టస్థానాన్ని కలిగియున్నాడు. వేదాలు, ఆగమాలు, పురాణాలు ఈ స్వామిగురించి ప్రస్తావించాయి. యజుర్వేదంలో గణపతి వర్ణన ఉన్నది. ఇక భవభూతి రచించిన మాలతీమాధవీయం అనే సంస్కృతరచనలో వినాయకుని ప్రస్తావన ఉన్నది. చారిత్రాత్మకంగా గుప్తులకాలంలో గణపతిని జనబాహుళ్యం ఎక్కువగా ధ్యానించి కొలిచినట్లు చరిత్రకారులు పేర్కొన్నారు. సుమారు క్రీ.శ. 10వ శతాబ్దకాలానికి భారతదేశమంతటా గణపతి తత్త్వం, ఉపాసన ఎక్కువగా ప్రచారంలోకి వచ్చాయి.

భారతీయ సంస్కృతికి రెండుకళ్ళైన సంగీత, సాహిత్యాలు రెండింటిలోనూ గణపతిని గురించిన ఎన్నో రచనలు ఉన్నాయి, ముఖ్యంగా సంగీతపరమైన రెండు విశేషాలను పేర్కొనవచ్చు. మొదటిదేమిటంటే, ఏ కర్ణాటకసంగీతసభఐనా, కచ్చేరీ ఐనా ప్రారంభసమయంలో సర్వసాధారణంగా వినాయకస్తుతి సంబంధమైన రచనలను ప్రదర్శిస్తాయి. ఇక, రెండవ విశేషం, - కర్ణాటక సంగీతవిద్యార్థులకోసం క్రమబద్ధమైన ప్రారంభిక అభ్యాసరచనలను కూర్చిన కర్ణాటక సంగీత పితామహుడు', 'ఆదిగురువు' ఐన పురందరదాసుల వారు గణపతికి ఇచ్చిన ప్రాముఖ్యత.

శ్రీగణనాథ సింధూరవర్ణ
కరుణాసాగర కరివదన
లంబోదర లకుమికరా
అంబాసుత అమరవినుత ॥

సిద్ధచారణ గణసేవిత
సిద్ధివినాయక తే నమోనమో
లంబోదర లకుమికరా
అంబాసుత అమరవినుత ॥

సకలవిద్యా ఆదిపూజిత
సర్వోత్తమ తే నమోనమో
లంబోదర లకుమికరా
అంబాసుత అమరవినుత ॥

అని కర్ణాటక సంగీత విద్యార్థులందరూ స్వరాలతో పాటు సాహిత్యాన్ని కూడా అంటే ధాతువు, మాతువులలో ప్రప్రథమంగా నేర్చుకునే రచన ఈ పిల్లారిగీతమే. ఈ పద్ధతిని పురందరదాసులవారే ప్రవేశపెట్టగా, తరతరాలుగా సంప్రదాయంగా నేటికీ కొనసాగుతోంది ఈ శిక్షణావిధానం.

మన కర్ణాటక సంగీతప్రపంచంలో అన్నమయ్య, పురందరదాసు, త్యాగయ్య, ముత్తుస్వామిదీక్షితర్, పట్నం సుబ్రహ్మణ్యయ్యర్, రామ్నాడ్ శ్రీనివాసయ్యంగార్, మైసూర్ వాసుదేవాచార్, ముత్తయ్య భాగవతార్ - లవంటి మహావాగ్గేయకారులందరూ గణపతిని తమ సంగీతరచనామాలికలతో అర్చించారు. వీరందరిలో అత్యధికసంఖ్యలో గణపతిపై సుమారు 26 వరకూ కృతులను రచించిన ఖ్యాతి ముత్తుస్వామి దీక్షితులవారికి చెందుతుంది.

క్రీ.శ. 1775 - 1835 కాలానికి చెందిన ముత్తుస్వామి దీక్షితర్ కర్ణాటక సంగీతరత్నత్రయంగా మనం ఆరాధించే త్యాగయ్య, దీక్షితర్, శ్యామశాస్త్రులలో రెండవవారు. ఈయన కర్ణాటక సంగీతనిధికి అమూల్యమైన తన సంగీతరచనా నిధినిక్షేపాలను చేర్చి, భారతీయ సంగీత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడు. సంస్కృత, తమిళ, తెలుగుభాషల్లో, వేద, ఆగమ, తత్త్వ, మంత్ర, తంత్ర, జ్యోతిష శాస్త్రాల్లో, వీణ, సరిందా వంటి వాద్యాల్లో అనర్గళమైన పండితుడు. నవగ్రహాలపై నవగ్రహకృతులనూ' (నారకృతులు), శ్రీకమలాంబా నవావరణ కృతులనూ, శ్రీ నీలోత్పలాంబా నవావరణ కృతులనూ, శ్రీ అభయాంబా నవావరణ కృతులనూ, శ్రీ గణాధిపతి కృతులను పంచలింగస్థకృతులను మొదలైన ఎన్నో సాముదాయకృతులతో బాటు, అందమైన అనేక కృతులు, రాగమాలికలనూ కూడా రచించిన ధన్యజీవి.

గణపతి స్వామిపై దీక్షితర్‌కున్న భక్తినీ, గణపతి తత్త్వ, ఉపాసనా మొదలైన అంశాలపై వీరికున్న గొప్ప అవగాహననూ, సంగీత సాహిత్యాలు - రెండింటి సమ్మేళనంలో వెలువడిన దీక్షితర్ వారి గణపతి కృతుల రచనా విశేషాలనే తలుచుకుందాం.

దక్షిణ భారతదేశంలోని తిరువారూరు శ్రీపురంగా, కమలాపురంగా' కూడా ఖ్యాతిగాంచిన గొప్ప పుణ్యక్షేత్రం, ఇదే ముత్తుస్వామి దీక్షితర్ జన్మస్థలం. ఈ క్షేత్రంలో ఆగమ, తంత్ర శాస్త్రాల అనుసారం షోడశ గణపతులను ప్రతిష్ఠించినట్టు పెద్దలు చెప్తారు. ఇదే పుణ్యస్థలంలో బాల్యం నుండీ తిరుగాడిన దీక్షితర్ ఈ గణపతిమూర్తుల నుండి స్ఫూర్తిని పొందారేమో! పదహారుమంది షోడశగణపతులనూ స్తుతిస్తూ వేర్వేరు విభక్తులలో సుమారు 26 కృతులను రచించారు ముత్తుస్వామి దీక్షితర్.

ప్రథమో బాలవిఘ్నేశో ద్వితీయ స్తరణోభవేత్
తృతీయో భక్త విఘ్నేశశ్చతుర్థో వీర విఘ్నకః
పంచమః శక్తి విఘ్నేశః షష్ఠో ద్విజగణాధిపః
సప్తమః సిద్ధిరుద్దిష్టః ఉచ్ఛిష్ఠశ్చాష్టమః స్మృతః
నవమో విఘ్నరాజస్స్యాత్ ద్వాదశో లక్ష్మీ నాయకః

త్రయోదశో మహావిఘ్నో విజయస్స్యాచ్చతుర్దశః
నృత్తాఖ్యః పంచదశస్స్యాత్ షోడశోర్ధ్వ నాయకః
ఏతత్ షోడశకం నామ స్తోత్రం సర్వార్ధసాధకమ్
త్రి సంధ్య యః పఠేన్నిత్యం స సుఖీ సర్వతో జయీ
తస్య విఘ్నాః పలాయంతే వైనతే యాద్యథోరగాః
గణేశ్వర ప్రసాదేవ మహాజ్ఞానీ భవేదకర్ధ్రువమ్ " ॥

పై శ్లోకంలో వివరించబడ్డ పదహారు గణపతుల పేర్లు వరుసగా బాల, తరుణ, భక్త, వీర, శక్తి, ద్విజ, సిద్ధి, ఉచ్ఛిష్ట, విఘ్న, క్షిప్ర, హేరంబ, లక్ష్మీ, మహా, విజయ, నృత్త, ఊర్ధ్వ గణపతులు.

"జలభూత శుభాకారమ్
చతుర్గుణ సమన్వితమ్
సర్వవిఘ్నహరం దేవం
భజామి గణనాయకమ్" ॥

అనే గణపతి తత్త్వాన్ని దీక్షితర్ తన కృతుల్లో చక్కగా వర్ణించారు.

నేడు మనకు లభ్యమైన, ప్రచారంలో ఉన్న గణపతి కృతులలో కృతులను కూడా ప్రస్తావిస్తాను.

వాతాపిగణపతిం భజేహం
వారణాస్యం వరప్రదం శ్రీ ॥

హంసధ్వని రాగం ఆదితాళంలోని ఈ కృతి దీక్షితర్ వారి రచనల్లోని సంగీత, సాహిత్య, మంత్రోపాసనా రీతుల పాండిత్య ప్రకర్షకు ఒక మచ్చు తునక. ఉచ్ఛ్వాస, విశ్వాస రూపమైన హంసనుండి ఉత్పన్నమైన నాదరూపుణ్ణి హంసధ్వని రాగంలో రచించడం, ఐదుప్రాణాలకూ ఆధారమైన గణనాథుణ్ణి ఐదుస్వరాల ఔడవరాగంలో స్తుతించడం, భూతాది సంసేవిత చరణం' అనే అనుపల్లవిని పంచభూతాలతో సేవించబడే గణపతిని సూచిస్తూ పంచమ స్వరంలో ప్రారంభించడం మొదలైన రహస్య విశేషాలు దీక్షితులవారి పాండిత్యానికి అద్దం పడతాయి. ఈ కృతిని తెలియని పండిత, పామరులు ఉండరు' అనడం అతిశయోక్తి కాదు. ఇటువంటి బహుళ ప్రచారం పొందిన ఈ కృతి అద్భుతమైన, ఆకర్షణీయమైన సంగీతకూర్పు కలిగిఉంది. ఇది ఉత్తమవాగ్గేయకారుడిగా దీక్షితర్‌ను ఉన్నతస్థానంలో చూపుతుంది.

'పంచమాతంగ ముఖ గణపతినా
పరిపాలితో హం సుముఖేన శ్రీ' ॥

హేరంబగణపతి పంచముఖాలతో భక్తులకు దయచూపే గణపతి. వరద, అభయ, పాశ, సృణి, కపాల, దంత, మోదక, ముద్గర, అక్షమాల అనే పదిచేతులు కలిగి, కమలాపురం అనికూడా ప్రసిద్ధిచెందిన తిరువారూరులో విహరించే, ఇంద్రాదిసమస్త దేవతలచేత పూజించబడే, శ్రేష్ఠమైకాంతిగల పెద్దపొట్టగలవాడైన, గౌరవర్ణముకలిగి, దయగల వాడైన, కలియందలి మాలిన్యమును పోగొట్టే పంచముఖాలు గలిగిన, కుమారస్వామి వంటి శక్తి మంతుడిని సోదరునిగా పొందిన హేరంబగణపతి చేత దయతో పాలించబడ్డానని దీక్షితర్ ఈ కృతిలో వివరించారు. ఈ కృతిలో రాగముద్ర 'కలిమలహరణ పరేణ' అనే పదంలో ఎంతో చక్కగా, అర్థవంతంగా 'మలహరి' రాగాన్ని సూచించడం గమనార్హమైన ఇంకొక విశేషం.

'హస్తి వదనాయ నమస్తుభ్యం
హాటకమయ మంటపే సింహాసనస్థితాయ'॥

అనే నవరోజురాగకృతిని మిశ్రజాతి ఏకతాళంలో రచించారు దీక్షితర్. 'సమానవరోజసే' అనే పదంలో రాగముద్రను కూర్చారు దీక్షితర్.

[5]'మూలాధర చక్ర వినాయకామూల్య వర ప్రదాయక'
అనే శ్రీ రాగ కృతి (ఆదితాళం) లో, తిరువారూరు త్యాగరాజు స్వామివారి దేవాలయంలోని గణపతి విగ్రహాన్ని సూచించారు. ఈ గణపతి సర్పాన్ని కలిగియున్నాడు.

'శ్రీగణేశాత్పరం నహిరేరే' అనే ఆర్ద్రదేశిరాగ మిశ్రఝుంపెతాళ కృతి 'కాశీరామక్రియ రాగం ఆదితాళం లో ఉచ్ఛిష్ట గణపతిని స్తుతించినే ఉచ్ఛిష

గణపతౌ భక్తిం కృత్వా ఉన్నత పదవీం వ్రజరేరే'
అనే కృతి, నటనారాయణిరాగం ఆదితాళంలోని

[5]'మహాగణపతే పాలయాశుమాం మాయామయవల్లభాపతే' జంఝూటిరాగం ఏకతాళంలోని గణేశ కుమార పాహిమాం గజముఖ' అనే కృతి, మోహనరాగం ఆదితాళం లోని' గణపతిం భజేహం రత్నసింహాసనపతిం సురపతిం', వరాళిరాగం ఖండజాతి ఏకతాళంలోని 'లంబోదరాయ నమస్తే కుంభజపూజితాయ ఇభవదన వరదాయ, సావేరి రాగం రూపకతాళంలోని కరికలభముఖం', ఆరభిరాగం, త్రిపుటతాళంలో రచించిన గజరాజేన సంరక్షితోహం', అఠాణా రాగం ఖండజాతి ఏకతాళంలోని నామాంకాస్థితయా వల్లభయాశ్లిష్టం' కృతి,నాటకురంజి రాగం త్రిపుటతాళంలోని గజధీశాదన్యం నజానేహం గురుస్వరూపావతారిణో' కృతుల్లోని అపురూపకృతులు

బేగడ రాగం రూపకతాళంలో
వల్లభనాయకస్త భక్తో భవామి
వాంఛితార్ధదాయకస్య వరమూషిక వాహనస్య

అనే కృతి సంగీతలోకానికి సుపరిచితమైన రచన.

ఇదే విధంగా వేగవాహిని రాగం రూపకతాళంలోని, వినాయక విఘ్ననాశక మాం తారయ దయానిధే', వేగవాహినీ రాగంలోనే ఆదితాళం లో కూర్చిన 'గజాననయుతం గణేశ్వరం శ్రీ', ఈశమనోహరిలోని రూపకతాళంలోని, వినాయక విఘ్ననాశక మాం తారయ దయానిధే', వేగవాహినీ రాగంలోనే ఆదితాళం లోకూర్చిన గజాననయుతం గణేశ్వరం శ్రీ', ఈశమనోహరిలోని రూపకతాళకృతి శ్రీ గణనాథం భజరే చిత్త పరాశక్తియుతం', రాగచూడామణిలోని 'శ్వేతగణపతిం', రుద్రప్రియ రాగం ఆదితాళంలో గణనాయకం భజేహం', చామరం రాగంలోని రూపకతాళకృతి 'సిద్ధివినాయకం అనిశం చింతయామ్యహం ప్రసిద్ధగణపతిరవతుమా సిద్ధి వినాయకో మాతంగముఖ' అనే చాపుతాళకృతి, నాటరాగంలోని ఏకతాళకృతి 'మహాగణపతిం మనసా స్మరామివశిష్ఠ వామదేవ వందిత', కళ్యాణిరాగం రూపక తాళంలో 'గణపతే మహామతే గౌరీ కుమార మాంపాహి' కృతి - ఇవన్నీ సంగీతలోకంలో నిత్యం వినబడే కృతులు.

ఒక్కొక్క కృతిలో గణపతిని ఒక్కొక్క హృద్యమైన, విశిష్టమైన రీతిలో స్తుతించారు దీక్షితర్. నాదలయానందకరుడిగా గణపతిని అభివర్ణించారు ఈశమనోహరికృతిలో.

నాగయజ్ఞ సూత్రధరం
నాదలయానందకరం

'గంభీరగాత్రుడి'గా అభివర్ణించారు కళ్యాణి రచనలో నామదేవాది వక్ర వారిజ గంభీరగాత్ర; నాటకురంజి కృతిలో గణపతిని నిత్య విద్యాప్రబోధినో" అంటారు దీక్షితర్. గణపతికి ప్రియకరమైన భక్ష్యాలనుదహరిస్తూ 'జంబూ కదళీఫలహార భక్షితాయ' అని ఆరభిరాగకృతిలో తెలియ జెప్పారు. 'అష్టాంగయోగవర హఠాణవాది వశిష్ఠాది తపోధన సేవిత గణనాథం' అనే ప్రయోగంలో అఠాణ' రాగముద్రను జొప్పించిన విధానం, 'పార్వతీప్రియకరం మోహనకరం' అని సులలితంగా 'మోహన' రాగముద్రను ప్రవేశపెట్టిన తీరు, ఇదే విధంగా 'మహాకావ్యనాటకాది ప్రియం (నాటకృతిలో)', 'చామర పరివిరాజితం' (చామరం కృతిలో), 'మాతంగ ముఖం వల్లభా సమేత విరాగచూడామణిం (రాగ చూడామణి కృతిలో) 'దేవరాజపరితోషిత వేగవాహినీ వందిత' (వేగవాహినీరాగ కృతిలో) 'మహా నటనారాయణీ నందన మానిత దేవ దేవకీనందన' (నటనారాయణీ రాగకృతిలో), 'రామాక్రియా మోదనే, (కాశిరామక్రియ రాగంలో), 'హంసధ్వని భూషిత హేరంభం (హంసధ్వని రచనలో) వంటి రాగముద్రలు సుందరంగా దర్శనమిస్తాయి. ఇంకా 'పామరపండితాది నుతపదం 'ఉపనిషత్ప్రతిపాదితం, 'సిద్ధయక్షకిన్నరాది సేవితం (చామరం కృతి సిద్ధి వినాయకలో)'సన్నుతశుభగాత్ర' (వేగవాహిని - వినాయక కృతి), 'భేరీవీణా వాదనే (ఉచ్ఛిష్ట గణపతి - కాశీరామక్రియ,)- 'కళామాలినీ కమలాక్షీ సన్నుతస్య' (బేగడ - వల్లభనాయకస్య) వంటి ప్రయోగాలు గణపతిస్వామిని సకల విద్యలకు ఆదిపూజితుడిగా సమర్థిస్తాయి.

ఈ ఇరవై ఆరుకృతులూ ఇరవై ఐదు రాగాల్లో రచింపబడ్డాయి. వేగవాహినీ రాగంలో మాత్రం రెండు గణపతి కృతులను రచించారు దీక్షితర్. గణపతికృతులు తిశ్రజాతి త్రిపుట, ఆది, రూపక, మిశ్రజాతి ఏక, మిశ్రజాతి ఝంపె, చతురస్రజాతి ఏక ఖండజాతి ఏకతాళాల్లో రచించబడ్డాయి.

ఒక్కొక్క రచనగా పరిశీలించిన కొద్దీ ఎన్నో ఇంకా ఎన్నొ గొప్ప సంగీత. సాహిత్య విషయాలను. మంత్ర, తంత్ర, తత్త్వ విషయాలను తెలియజెప్తాయి ఈ గణపతి కృతులు.

ఈ విధంగా ముత్తుస్వామి దీక్షితులవారు గణపతి మూల తత్త్వాన్ని, నిర్గుణ, సగుణ, రూప, నామ, గుణ భేదాలతో గాన, ఉపాసనా, యోగశాస్త్ర విషయాలను గాణాపత్య మత సాంప్రదాయ రీతులను తన కృతులలో సవివరంగా వర్ణించారు.

విఘ్ననాయకుడి ఆశీస్సులను సంపూర్ణంగా పొంది, సంగీత గణపతిని సేవిస్తూ కర్ణాటక సంగీత సేవ నిర్విఘ్నంగా, సఫలీకృతంగా చేసుకున్న సంగీతజ్ఞుడు, ధన్యజీవి ముత్తుస్వామి దీక్షితర్. ...




దీపారాధన గురుముఖంగా లేదా స్త్రీముఖంగా చేస్తారు. కారణం తాను కాలిపోతున్నా తన చుట్టూ వెలుగు నింపే దీపంలాగున గురుబ్రహ్మలు, మాతృ మూర్తులు భావి తరాలకు విజ్ఞాన జ్యోతిని చూపిస్తూ మానవ జాతి అభ్యుదయానికి శ్రమ పడుతుంటారు. జాగ్రత్తగా వాడితే, చీకటిలో మనకు తోడుగా నిలిచి, వెలుగు బాట చూపే దీపం అజాగ్రత్తగా ప్రవర్తిస్తేఅగ్ని ప్రమాదాలకు దారి తీయగలదు. గుడిలో దీపాన్ని చూచి నమస్కరించాలే కాని ముట్టుకుంటే చేయి కాలుతుంది. అదే విధంగా జ్ఞానయోగులు నివురు కప్పిన నిప్పులాంటివారు, సత్పురుషులు. వారి చిత్తము నొప్పింపరాదు. వారి ఆగ్రహం శ్రేయస్కరం కాదు. అందరికీ వెలుగు జూపి అమోఘంగా వెలిగిన అఖండ జ్యోతి ఆరిపోతే కొండనెక్కిందంటాము. అలాగే మానవ, మాధవ సేవలలో తరించి, వెలుగు బాట చూపిన మహానుభావులు తనువు చాలిస్తే కీర్తి శేషులయారంటాము. కొండనెక్కే ముందు ఎంత చిన్న దీపమయినా చివరగా ఒక పెద్ద వెలుగు వెలిగి ఆరి పోతుంది. మానవులు కూడా సగటు జీవితాలు గడిపినా, అంతిమ దశలో నన్నా, కొన్ని సత్కార్యములు చేయడం సముచితం. దీపముండగనే యిల్లు చక్కబెట్టు కోమంటారు. అంటే అవకాశమున్నప్పుడు, శరీరంలో శక్తి వున్నప్పుడు సత్కార్యములు చేయాలి.

స్వయంగా పంచ భూత స్వరూపములైనప్పటికీ, తేజోవంతమైన అగ్ని రూపమును రెచ్చకొట్టాలని వాయువు, ఆర్పి వేయాలని వరుణుడు ప్రయత్నిస్తుంటారు. అదే విధంగా మనిషిలోని తెలివి తేటలను పెడ త్రోవన పట్టించాలని స్వార్థపరులు, జాతి మానవత్వాన్ని, సంస్కారాన్ని రూపు మాపేందుకు మన చుట్టూవున్న దుష్ట శక్తులెప్పుడూ ప్రయత్నిస్తుంటాయి.

ఎన్ని విఘ్నములెదురయినా, మనలోని "ఆత్మజ్యోతి" నారనీయక మానవసేవ మాధవసేవ ధ్యేయంగా చేపట్టిన సత్కార్యములను పూర్తి చేసి మన చుట్టూ వున్న కాలుష్యాన్ని కాల్చి వేయాలి. దీపం రెప రెప లాడుతూంటే చేయి కాలు తుందని తెలిసినా వెనుదీయక చేతులడ్డం పెట్టి దీపమారకుండా కాపాడుతాం. అలాగే సమాజంలో న్యాయం, ధర్మం నిలిపేందుకు కష్ట నష్టముల నెంచక ప్రతి పౌరుడు ముందడుగు వేసి చేయి కలపాలి.

గుడిలోని దీపానికి అందరం నూనె పోసి, వత్తి పూర్తిగా కాలేందుకు తోడ్పడతాం. వత్తిలా తాము కాలిపోతున్నా వేద జ్ఞానంతో గుడిలో దీపంలా వెలిగే గురుబ్రహ్మ లుంటారు. ఒక జ్యోతిని వెలిగించనందుకు మరో జ్యోతి కావాలి. అంటే అగ్నిని అగ్నితోనే వెలిగించగలం. మనలోని జ్ఞాన జ్యోతిని వెలిగించేందుకు వేద బ్రహ్మలైన యీ పుణ్య పురుషుల సహకార మవసరం. వారికి ప్రతి ఒక్కరం చేతనయిన సాయం చేసి వారిలోని విద్వత్తు పది కాలాల పాటు వెలిగేలా చూడడం మన కర్తవ్యం.

..... తమసోమా జ్యోతిర్గమయ .....



# మెఱపులు : రిక్షారాయడు

— వేమూరి వేంకట రామనాథం, Piscataway,NJ.

నేను విజయవాడ వెళ్ళినప్పుడల్లా వీలయినంతవఱకు ఒకే రిక్షావాడిని పిలుస్తాను. నా స్థానికమిత్రుడికి అతడు "ఆస్థాన" రిక్షావాడు. బేరం బాధలేదు. చేసినా పదిరూపాయలకన్న ఎక్కువ తీసుకోడు. "ఏమా" అని నా మిత్రుడిని అడిగితే "అతడినే అడిగి చూడండి" అన్నాడు.

అదివిని రిక్షారాయడు అందుకున్నాడు. "అయ్యా, అంతకన్న ఎక్కువెందుకయ్యా? ఏంసేసికొంటా?"

ఈ మాటలు చిత్రంగా ఉన్నాయి. "ఏం రాయడు, నీకు డబ్బు చేదా" అన్నాను.

"సేదు కాదండి. అయితే తీపి తినితిని యేంసేస్తానండి?

నా మిత్రుడికేసి చూశాను, కొంత ఆశ్చర్యంతో. అతడు రిక్షారాయడివంక చూశాడు.

రాయడు అన్నాడు, "రోజుకోరెండు వందలు పెట్టుకుంటానండి. అది సిక్కితే యిహ బండి యెయ్యనండి."

తరువాత నెమ్మదిగా అన్నాడు, "ఇంకా ఓ ముప్పై రావోలండి. వత్తాయిలెండి. ఇంకా నాలుగేగా. సాయంతనం–"

"సాయంత్రం, రాత్రి గిరాకి ఇంకా ఉంటుందిలే. రేట్లు బాగా ఉంటాయి" అన్నాను.

నా అర్థశాస్త్రాన్ని దిగతుడిచినట్లు రాయడు అన్నాడు, "రేటు పెంచనండి. అదే వస్తందండి. నా అనుబవం కాదయ్యా? మిగతోళ్ళు ఎక్కున సెప్పటం సూసి నా బండిమీదికెగపడతారండి. నాకు తెలుసు."

నేనన్నాను "మేమిప్పుడు ముప్పై యిస్తామనుకో. ఈ రోజుకు మానేస్తావా?"

"మానొచ్చుగాని, అట్టా మీదగ్గఱ ముప్పై ఒడుక్కోనండి. అది అన్నాయమండి. నేనెక్కువ సదువుకోలేదు గాని, యీమాత్రం తెలుసండి."

రిక్షా నడుస్తోంది. రాయడన్నాడు. "సూడండి, ఆ ముందోడు, ఆడి సెడ్డికి ఎన్ని అతుకులో. ఆడికి లచ్చరూపాయలున్నాయండి. ఏం సేత్తాడండి, తీసుకు పోతాడేంటండి?"

నేనేమీ అడగలేదు. అతడే చెప్పాడు, "నేనేం యెనకెయ్యలేదనుకోండి. ముప్పైయేలున్నాయండి. బాంకులోయేశా. ఇంటో పెడితో ఏ దొంగనేయితుడో నేను యాదాలోపంగా ఉన్నప్పుడు గుండం పెట్టొచ్చండి."

"ఎప్పుడైనా సరదాగా తాగావనుకో–" అని నేనంటూఉండగానే రాయడు గభాలున రిక్షాతొక్కటం ఆపి, నాకేసి చూసి అఱచినంత బిగ్గఱగా అన్నాడు, "నేనట్టా తాగనండోయి. ఆదివారం ఒక్కరోజేనండి. ఎవరన్నా రిక్షాగాళ్ళు పక్కనుంటే నన్ను బాగా తాగించి నా ఒళ్ళు గుల్ల సేస్తారండి. నా యింటో ఉన్నదంతా గల్లంతు సేస్తారండి."

మళ్ళీ రిక్షా త్రొక్కటం సాగించాడు. మాటలు కొంత తగ్గినట్లు ఉంది. తటాలున రాయడు అన్నాడు, "ఎందుకయ్యా రోజా తాగి సచ్చిపోవటం? వారానికొకసారి సాలండి."

నేను రోడ్డువంక చూస్తూ, "రాయడు, కొంచెం జాగ్రత్త, గోతులున్నాయి."

రాయడన్నాడు, "మనుసులున్నన్నోళ్ళు గోతులుంటాయి." విజయవాడ మ్యునిసిపాలిటీని మించిన వేదాంతం యిది; ఇదడికి ఆశుకవిత్వం వచ్చింది.

దారిలో ఒక అన్నదాన ప్రదేశం తగిలింది రిక్షారాయడు వెనక్కి తిరిగి అన్నాడు, "ఇక్కడ సూశారు, ప్రతి ఆదివోరం మద్దినేళ్ళకి ఊరికే అన్నం పెడతారు, పేదోళ్ళకి, అవిటోళ్ళకి, యారూ లేని వోళ్ళకీ. మా రిక్షా సన్నాసులు కూడా కొందఱెడతారండి. ఓ పూట కలిసొత్తుందని."

నాకర్థంకాక, "ఏమిటది కొంచెం అర్థం అయేట్లు చెప్పు" మన్నాను.

"యినండి. ఆళ్ళు తిండికి ఒప్పుకున్నసోట నెలకు ఇంతని యిత్తారండి. నేనూ అంతేననుకోండి. ఈ ఆదివోరం రాగానే ఆళ్ళు అమ్మమ్మ సచ్చిందనో, బాబాయి ఆసుపత్తిరికెక్కాడనో సెప్పి, నేనాడకెడుతున్నానమ్మా, నాకు ఈ పూట ముదరా యియ్యవమ్మ అని పాదేయపడతారు. ఆ అన్నపూర్ణమ్మ పాపం అంటూ అట్టాగే ఇస్తదండి. సూశారా, ఈడికోపూట కలిసొచ్చింది, దొంగసన్నాసి. అట్టా యెనకేసి యేం బావుకుంటాడండి?"

"ఏదో వీడూ అంతగా లేని వాడేగా" అని నేను సర్ది చెప్పినట్లు అనగానే, రాయడు విసిరాడు, "ఈడికేం తక్కువండి? ఈడికన్న ఎందఱో అసలు తిండి నోటికి తగలనోళ్ళున్నారు గదండి. నేనెందుకు పోనో తెలుసాండి? నేనెళ్ళి తినే తిండి నాకన్న తక్కువలో ఉన్నోడికి దక్కుతాది కాదండి. ఆడినోరు కొట్టడం పాపం కాదండి. పైగా నాకేం కరమమండి. నాకు కావలసింది నాకుంది. ఒంటిగాణ్ణి–"

ఆ రిక్షా ప్రయాణం పూర్తి అయింది. నాతో వచ్చిన మిత్రుడి వివాహం ఆ రాత్రి. రిక్షా రాయడికి అది తెలుసు. మేము దిగేప్పుడు అన్నాడు, "యినండయ్యా రాతిరి నిన్ను నా బండిలో తొక్కుకు పోవాలనున్నాది కాని, మీకు కారు ఉంటుందిగా పెళ్ళి అడావుడిలో! అయినా, నేను వత్తానండి. మీ పక్కనే నిలబడతాను."

నా మిత్రుడు నవ్వుతూ, నాతో అన్నాడు, "వీడు నిజంగా అంతపనీ చేస్తాడు."

రాయడు అన్నాడు, "మంచి పాంటు ఏసుకువత్తాలెండి." రెండు నిమిషాలయిన తర్వాత, "నాకో పోటో తీయాలండి, పాంటులో."

సరేనన్నాను. రాయడు అడిగాడు, "ఏ పాంటులో రానండి, ఓటి నీలం రంగుదుంది. ఇంకోటి, యీ అబ్బాయిగారి రంగు. ఏది బావుంటదండి, సెప్పండి."

"ఇంకేమైనా రంగులవున్నాయా"

"ఈ రొండు సాలండి నా బతుక్కి. మీలా మీటింగుల్లో మాట్టాడతానా, పెద్దోళ్ళని కలుత్తానా, ఎందుకండి? రెండు సాలవా? అయిదేళ్ళయిందండి, యీ రెండూ ఆరుసార్లు ఏసుకున్నానండి. అంతే."

"అంత సరిగా లెక్క పెట్టావయ్యా," అన్నాను.

"ఉన్నయి రెండు. యేసుకునే అవసరాలూ తక్కువేగదండి? ఎందుకయ్యా మితిమించిన ఆడంబరాలు?"

అనుకున్నట్లే రాయడు పెళ్ళికి వచ్చాడు. నా మిత్రుడు కారులో వెళ్ళాడు. నేను మఱొక బండిలో వెళ్ళాను, "రాయడూ, నీ పాంటు మరకలు సేసికోకు. ఫరవాలేదు, నేను వెడతానులే" అన్నాను.

మాటల సంధ్బంలో అడిగాను "రాయడూ, ఈరోజు నీ 200 రూపాయలు వచ్చాయా అప్పుడే?"

"లేదండి. అయితేయేమండి, నా రొండువొందలు అయ్యగోరి పెళ్ళితో సమానమండి? పోతేపోయింది యెదవడబ్బు."

"ఈ వారంతేపు ఎక్కువ సంపాదించవచ్చులే."

"అట్టా అనకండయ్యా, ఓ సారి ఆ ఆశకుపోతే యిహ అదే దారి

అవుతాది. పచ్చగడ్డికి అలవాటు పడితే గుఱ్ఱం ఎండుగడ్డికి పోతాదండి? ఏరోజెలా ఉంటందో. పరవాలేదయ్యా నాకు ముప్పైవేల రూపాయలు ఎనకున్నాయి. అయా ఎవరికో రాసేత్తానయ్యా. ఇయాళే కాదనుకోండి."

రెండు రోజుల తర్వాత నేను విజయవాడ వదిలాను. రైలుకు మన రాయడే తీసుకువెళ్ళాడు. నా మిత్రుడు కూడ నాతో ఉన్నాడు. 'నేనిస్తాలెండి' అని నన్ను వారించాడు. నా మిత్రుడు ముందు సామానువంక చూస్తూ వెడుతున్నాడు. అతడు చూడకుండా రాయడిని పిలిచి అతని చేతిలో కొన్ని నోట్లు పెట్టాను, "ఇది కిరాయి కాదులే" అంటూ. చాల అనిష్టంగా తీసుకున్నాడు. నేను నవ్వుతూ ముందుకు పోతూ విన్నాను, రాయడు ఆ నోట్లు లెక్కవేసుకుంటూ, "పెద్ద బుద్దే" అనటం, "ఈయాళ నా రొండొందల తిరగడం తక్కువయితాది!"

"తెలుగు జ్యోతి" జనవరి 1996 సంచికలో "సంతుష్టి" అన్న వ్యాసం వ్రాశాను. అది నా "మెఱపులు" అన్న పుస్తకంలో కూడ ఉంది.

ఈ వ్యాసంలోని రాయడు సంతుష్టి ఎంతగానో గల వ్యక్తి. సంతుష్టిని పెంపొందచేసుకోటానికి ఆధ్యాత్మిక విజ్ఞానం కాని, భగవద్గీత వంటి పవిత్ర గ్రంథాలలో పాండిత్యం కాని అవసరం కాదు. ఇది సూత్రప్రాయంగా గ్రహించవలసిన సద్గుణం కాదు; అంతకన్న ప్రధానంగా ఇది అనుభవంలో ప్రవేశపెట్టుకోవలసిన విశిష్ట మన:పథం.

ముగింపులో ఒక సూచన. మహాత్మా గాంధీ బోధించిన అహింస, బలహీనత వలన తప్పని సరి అయిన ఆచరణపథం ఎలా కాదో, ఆయన ప్రవచించిన సత్యాగ్రహప్రతిఘటన చేతకానితనం ఎలాకాదో, సంతుష్టి కూడ "దిక్కులేక" "చేతకాక" కట్టుబడి ఉండటం కాదు. "అతి" కొఱకు పిచ్చి పరుగులు పెట్టకుండా ఉండటం ఇందులో ఒక ముఖ్య-అంశం. అంతేకాదు, దక్కని "అతి" కోసం మధనపడకుండటం విచారంతో కుమిలిపోవకుండటం కూడ మఱొక ముఖ్య-అంశం.

రిక్షా రాయడిని నేను చూచిన కొలది ఒకటి అనిపిస్తుంది: ఒక మిలియను ఉన్నవాడికి మఱొక మిలియను లేనిదే సంతుష్టి ఉండదు, సాధారణంగా; కాని ఒక "రెండు వందల రూపాయలు" వస్తే చాలుననుకునే వాడి జీవితం సంతుష్టితో హాయిగా నడుస్తుంది, అని!

*****

## తెలుగుజ్యోతి

క. తెలుగు కళాసమితి నెరపు
తెలుగుజ్యోతి చదువరుల తృప్తిని గురిగా
పలుతెరగుల పాటుపడుచు
విలువగు కవితల నొడుపుగ వేయును సుగుణా.

గమనిక: కందపద్యమున | | | | (నల) U U (గగ) U | | (భ) | U | (జ) | | U (స) అను గణములు మాత్రమే వచ్చును. ఇందు 1, 3 పాదములందు పాదమునకు 3 చొప్పునను, 2,4 పాదములందు పాదమునకు 5 చొప్పునను గణములుండును. ఈ విధముగా పద్యమంతటికి 16 గణములుండును. 1,3,5,7,9,11,13,15 గణస్థానములలో | U | (జ) గణము నిషిద్ధము. మఱల 6,14 గణస్థానములలో విధిగా | U | (జ) గణమును గాని, | | | | (నల) మును గాని వాడవలెను. పైగా 2,4 పాదాంతములందు గురువుండవలెను. ఈ పద్యమునందు ప్రాసను పాటింపవలెను. 2,4 పాదములయందు మాత్రమే యతి ఉండవలెను. 2,4 పాదములయొక్క 4 వ గణము మొదటి యక్షరము యతిస్థానము.

– డా. సూర్యప్రకాశరావు కోలగొట్ల
**Cambridge, MA**

## గృహప్రియ – పిండివంటలు

**–కృష్ణవేణి పెంట, Mahawah, NJ.**

మన భారతదేశం మృదుమధురమైన రుచికరమైన తియ్యని పదార్థములు (స్వీట్స్), కారపు పదార్థములు (హాట్ స్నాక్స్) తయారు చేసుకొనుటలో ప్రఖ్యాతి గాంచిన దేశం.ఈ దిగువ ఒక తియ్యని పదార్థము, సేమ్యా, ఒక కారపు పదార్థము సునాయాసముగా గృహంలో తయారుచేయు విధానము వ్రాయబడింది.

### సేమ్యా (స్వీట్) :

కావలసిన పదార్థములు:

1. సన్న సేమియా– ఒక పేకెట్టు
2. పంచదార – ఒక కప్పు
3. జీడిపప్పు, రైజిన్స్
4. ఏలకు పొడి, కుంకుమ పువ్వు.
5. నెయ్యి (రెండు టేబిల్ స్పూన్స్; ఉప్పు ఒన్ ఫోర్త్ టీ స్పూను.)

తయారుచేయు విధానము:

మొదట సేమియా చిన్న చిన్న ముక్కలుగా చేయవలెను. పొయ్యిమీద మందముగా ఉన్న గిన్నెలో నెయ్యివేసి సేమియావేసి దోరగా వేయించవలెను. తరువాత సేమియా పూర్తిగా మునిగేవరకు నీరు పోయవలెను. సేమియా కొంచెము ఉడికిన తరువాత పంచదార వేసి బాగుగా కలుపుతూ, దగ్గరగా (close to paste) పడేటట్లు చూడవలెను. ఆ ప్రకారంగా దగ్గర పడిన తరువాత ఏలకుపొడి కుంకుమపువ్వు వేసి బాగుగా కలుపవలెను. ఒక ప్లేటుకు కొద్దిగా నెయ్యిరాసి, తయారుగావున్న సేమియాను ఆ ప్లేటులో వేసి ప్లేటు అంతా వ్యాపింపజేయవలెను. ఇప్పుడు కొంచెం జీడిపప్పు, రైజిన్స్ నేతిలో దోరగా వేయించిన తర్వాత, సేమియామీద బాగుగా సర్దవలెను. చల్లారిన తరువాత మనకు నచ్చినప్రకారం ముక్కలుగా కోసుకొని తినవచ్చును.ఈ విధానము సుమారు 10,15 నిముషాలకన్నా ఎక్కువ పట్టదు. శ్రమ, ఖర్చు తక్కువ.

### జీడిపప్పు – (హాట్ స్నాక్)

కావలసిన పదార్థములు:

1. సెనగపిండి – 2 కప్పులు
2. బియ్యపు పిండి – 2 టేబిల్ స్పూనులు
3. జీడిపప్పు – 100 గ్రాములు
4. పచ్చి మిరపకాయలు – 6
5. ఉల్లిపాయ – 1
6. అల్లం ముక్క
7. తగినంత ఉప్పు, నూనె

తయారుచేయువిధానము –

అల్లం, పచ్చిమిరపకాయలు, ఉల్లి సన్న సన్న ముక్కలుగా తరిగి ఉంచవలెను. ఈ తరిగినదంతా, జీడిపప్పు, ఉప్పు కలిపిన సెనగపిండి బియ్యపుపిండిలో వేసి బాగా కలపవలెను. ఈ కలిపిన సెనగపిండి లో బాగా మరగబెట్టిన రెండు టేబిల్ స్పూన్స్ నూనెను వేసి బాగా కలుపవలెను.తరువాత ఈ మిశ్రమములో కొద్దిగా నీరుపోసి గట్టిగా ఉండేటట్లు కలుపవలెను. ఈ కలిపిన పిండిని చిన్న చిన్న ఉండలుగా చేసి, డీప్ ఫ్రైపాన్‌లో బాగా మరిగిన నూనెలో వేసి దోరగా వేయించవలెను. ఈ విధంగా తయారైన పకోడీలు చాలా రుచికరముగా ఉండును.

# మృతుల భాష

– డా. వి. చంద్రశేఖర రావు

ఒక రహస్యమైన ప్రయాణం. పెద్దగా లగేజీ ఏమీ లేదు. గుడ్డ సంచి, లాల్చీ, పైజమా, మఫ్లర్. రెండు మ్మూడు కవితా సంపుటాలు. రాసుకోడానికో డైరీ. చాల్లా దూరం బస్సులలో ప్రయాణం. నాటురోడ్డు. దుమ్ము తెర. బస్సు కిందా మీదా మనుషులు. జనం మధ్యలోకి రహస్యంగా. అజ్ఞాత గాయకుడి కోసం వెతుకులాట. తెలంగాణా ప్రాంతంలో మనుషులు హఠాత్తుగా మాయమవటం ఆశ్చర్యకరమైన విషయమేమీ కాదు. మనిషి మాయమైన వెంటనే సంస్థలు, పార్టీలు రెడ్ ఎలర్ట్ అవుతాయి. వాల్‌పోస్టర్లు, పేపరు ప్రకటనలు, కోర్టుల ద్వారా చేసే ప్రయత్నాలు చకచకా జరిగిపోతాయి. శివయ్య గురించి అట్లాంటి ప్రయత్నాలేవీ జరిగినట్లు లేవు. లేఖల శీర్షికలో పాఠకుడెవరో రాసిన ఉత్తరం ద్వారానే ఈ విషయం తెలిసింది ప్రపంచానికి. శివయ్య పాటలు ఒక మిత్రుడి ఇంట్లో కాసెట్లలో విన్నాను. అతని ఫోటో అద్భుతం. అకల్మషమైన ప్రజల జీవభాష ఉందా పాటల్లో. పోరాట గీతాలకు అవసరమైన తూగు, ఉద్వేగం ఉన్నాయి ఆ పాటల్లో.

మనుషుల రొద. బస్సు లొడ లొడ శబ్దం. వల్లని దుమ్ము తెర హఠాత్తుగా ఆగిపోయింది. అలికిడి లేని నిర్జన ప్రాంతంలో బస్సు ఆగింది. నలుగురు ఆడవాళ్ళు మధ్య వయసున్న ఆసామీ దిగారు. పోలీసు అవుట్ పోస్ట్, సెంట్రీలు, కవాతు శబ్దాలు ఏవేవో ఊహించుకున్నారు. అట్లాంటిదేమీ లేదు. ఒక నిశ్శబ్దం! ఎండిపోయిన పొలాలు. ఒంటరిగా, నిర్లిప్తంగా ఎక్కడా వచ్చుదనమే లేని వేలలు. మనుషుల అలికిడే కాదు. పక్షుల అరువులు. కీటకాల చప్పళ్ళు ఏమీలేని భయం గొలిపే నిశ్శబ్దం. వాతో పాటు బస్సు దిగిన వాళ్ళు నన్ను పలకరించలేదు. నా ఉనికిని గమనించనట్లే ముందుకు సాగారు. నన్నని కాలిదారి. వాళ్ళేమీ మాట్లాడుకోవటం లేదు. యంత్రాల మాదిరి నడుచుకుంటూ వెళ్తున్నారు. బహుశా ఇక్కడ మాటలు కూడా నిషేధమేమో?

హఠాత్తుగా ఒక ప్రశ్న! ఇంతకీ నేను దేన్ని వెతుకుతున్నాను. కేవలం గాయకుడి గురించేనా? బహుశా కాదు. మామూలు మనుషులే గొప్ప కవులుగా గాయకులుగా రూపాంతరం చెందే ప్రక్రియను తెలుసుకోవాలని కూడా! హైదరాబాద్‌లో నలుగురు మిత్రుల సాయంతో శివయ్యగురించి హెబియస్ కార్పస్ పిటిషన్ కూడా వేశాము. శివయ్య తిరిగి కనిపిస్తాడా?

ఊరు దగ్గరైంది. ఊరంటే చైతన్యం. పచ్చదనం. కానీ ఈ ఊరు సంతాపంలా వుంది. దుఃఖంలా ఉంది. శవాన్ని ముందు పెట్టుకొన్న ఇల్లులా ఉంది.

"శివయ్యగారి కోసం వచ్చాను!" అరుగుపైన మౌనంలా కూర్చున్న వృద్ధుణ్ణి అడిగాను. "ఎవరు పోలీసులా?" చాలా నిర్లిప్తంగా అడిగాడు. "కాదు. పేపర్లో పని చేస్తాను!" నావైపు ఎగాదిగా చూసి తూర్పువైపుకి వేలు చూపి" విశ్వనాథం సార్ ఇంటికి వెళ్ళండి!" అంటూ లోపలికి వెళ్ళిపోయాడు.

తూర్పు వైపు వీధిలో చాలా దూరం నడిచాను. నిర్మానుష్యంగా ఉన్న ఇళ్ళు. తలుపులు తాళాలు వేసి ఉన్నాయి. కుక్కలు తోకాడించుకుంటూ ఇళ్ళ చుట్టూ తిరుగుతున్నాయి. అక్కడక్కడ ఇళ్ళ ముందు ముసలివాళ్ళు, ఎవరికోసమో ఎదురు చూస్తున్న వాళ్ళలా. ఎండిపోయి అస్థిపంజరాల్లా ఉన్న పశువులు. పూర్వమొకప్పుడు సిద్ధార్థుడిని బౌద్ధంలోకి నడిపిన దృశ్యాలు ఇట్లాగే ఉండేవేమో?

ఒక నడివయసు మనిషి, పంచె, లాల్చీ చేతులో పుస్తకాలు: కొంత చదువుకున్నవాడిలా కనిపించాడు. ఎవరు కావాలి అన్నట్లుగా చూశాడు.

"విశ్వనాథం అనేవారు గురించి, శివయ్య గురించి మాట్లాడుదామని ..."

ఆశ్చర్యంగా నా వైపు చూసి "నేను విశ్వనాథం! శివయ్య గురించి ఏమిటి కావాలి?" అన్నాడు ముఖాన్ని చిట్లిస్తూ.

సమాధానం చెప్పకుండా అతని వెంటే నడిచాను. "ఏ పత్రికలో పని చేస్తుంటావు?" జవాబు చెప్పాను. ఐడెంటిటీ కార్డు చూపించాను. హఠాత్తుగా ఏదో ట్రాన్స్‌లోకి వెళ్ళినవాడిలా ఆయన మాట్లాడటం మొదలుపెట్టాడు.

"ఊరి చావడిలో ఒక రోజు ముసలివాడి పాట కచేరీ. వద్దనుకున్నా అయస్కాంతంలా ఆ ప్రదేశానికి లాక్కువెళ్ళింది పాట. డప్పుపై వాయిస్తూ, లయగా చిందు వేస్తూ అతను పాడిన పాటలు వినడం గొప్ప అనుభవం.

చుట్టూ జనం. సినిమా, టివి సంస్కృతి అంతగా లేని పల్లె ఇది. పాట చుట్టూ మెల్లమెల్లగా మూగిన బెల్లవు చీమల్లా జనం.

కొంచెం మొరటుగా మురికి ఉన్నాడా మనిషి పెరిగిన గడ్డం. దువ్వని తల. చిరుగుల పంచె. ఛాతీపై పోరాడే వల్లని గొంగళి. అతని రూపానికి పాటలోని మాధుర్యానికి పొంతన కుదరదు. కళ్ళు మూసుకొని వింటేనో అనుకున్నాను. ఊహు! ఊగిపోతున్న అతని శరీరం. లయగా కదులుతున్న అవయవాలు, తుళ్ళిపడుతున్న నదిని చూస్తున్నట్లుగా ఉంటుంది. పాట, అతని బండబారిన పెదాలు మంచి మాత్రమేకాక మొత్తం దేహం నుంచి ఊర్తుతున్న జలలా ఉంది.

మామూలు పదాలే, మామూలు జీవితమే. పల్లెలు, సేద్యాలు, కల్లాలు, మార్పులు, కుప్పలు, దుక్కిటెద్దులు – పండగలు పబ్బాలు, గ్రామ జీవితం గురించే పాడుతున్నాడు. హఠాత్తుగా దృశ్యం మారుతుంది. పాటలన్నీ కుత్తుకలు తెగిన పూలగుత్తులవుతాయి. రక్తం గడ్డ కట్టించే దుఃఖగాథల్ని మెల్లమెల్లగా బయటకు తీస్తాడు. నిప్పుల పొయ్యిలోంచి నడుస్తున్నట్లుగా ఉంటుంది. కొంపదీసి ఇతను నక్సలైటు కాదు కదా! అనుకున్నాను.

ఆవేళ చాలా పొద్దుపోయేదాకా అతని పాట కచేరీ సాగింది. డప్పు భుజానికి తగిలించుకొని అతను మెల్లగా ముందుకు నడిచాడు. అతనేం అడగడే? డబ్బో, బియ్యమో, బట్టలో – కనీసం రాత్రికి తిండో? అతన్ని ఆపి పలకరించాను. వివరాలు అడిగాను. "ఓ ఊరంటూ లేనివాణ్ణి! మీరు దయతలిస్తే రెన్నాళ్ళు ఇదే నా ఊరు అవుద్ది!" అన్నాడు. ఈ పాటలన్నీ ఎక్కడ నేర్చావని అడిగితే "గాలి లోంచి ఎగిరివచ్చే వానలా, ఆ పల్లెలో, ఈ పల్లెలో విని వంట బట్టించుకొన్నవే! ఈ పాటలు రక్తమాంసాల్లో భాగాలయినాయి." అన్నాడు తన్మయంగా.

రాత్రికి అతన్ని మా యింటికి తీసుకెళ్ళాను. అన్నం పెట్టి, పడక ఏర్పాటు చేసి – నిద్రపోతూ అతను యధాలాపంగా ఒక పాట అందుకున్నాడు. నిద్ర గురించి, కలల గురించిన పాట. నిద్ర నాపుకోడానికి రాత్రులు అడవుల్లో నడిచి వెళ్ళే బాటసారులు పాడుకునే పాట. కమ్మని పాటల పరిమళం ముఖాన్ని తాకుతుండగా గొప్ప సుఖవంతమైన నిద్ర పోయానా రాత్రి.

ఆంధ్రజ్యోతి సచిత్రవారపత్రిక, న్యూజెర్సీ తెలుగు కళా సమితి, రాజా లక్ష్మి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన కథ.

అతని పాటల్ని సొంతం చేసుకోవాలనే పేరాశ కలిగింది. మరునటి రోజు, ఆ మరునటి రోజు అతనికి మా యింట్లోనే వసతి యిచ్చాను. స్కూలుకు తీసుకెళ్ళాను. స్కూలు పిల్లల కోసం అతను పాడాడు. అయస్కాంతం ముక్కల్లా ఇట్టే పిల్లల్ని ఆకట్టుకున్నాయి. పాఠశాల ఒక బృందగానం అయింది.

స్కూల్లోనే ఒక మూలనున్న గది యిచ్చి, అతనికి ఇష్టమైనన్ని రోజులు ఇక్కడ ఉండమని అడిగాను.

అతను మా పల్లెకు అధికారికమైన సంగీత విద్వాంసుడు అయ్యాడు. మధ్యాన్నం పొలాల మధ్యకు వెళ్ళి కూలీలగుండె చప్పుడయ్యే వాడు. సాయంకాలం గ్రామ చావడిలో పోరాట గాథలయ్యే వాడు. ఇళ్ళలో పండగలకు అతని పాటలే ప్రత్యేక విందు. గ్రామం అతన్ని తనలో కలిపివేసుకుంది.

"నా చిన్నతనంలో నాకు చదువు చెప్పించాలని మా అయ్య తెగ ఉబలాటపడేవాడు. ఫాదర్ల బడిలో నేశాడు ఉండటం కూడా అక్కడే. 'ఎస్!', 'నో' 'మై నేమ్!' లాంటి రెండు మూడు ముక్కలు తప్ప పాధర్ల భాష నాకు ఎక్కనే లేదు. వాళ్ళ ఇళ్ళు ఊడ్చి, బట్ట ఉతికి, జీతం లేని కూలీనయ్యానే గానీ నాకు చదువు అబ్బలేదు. అయిదో తరగతి మూడుసార్లు తప్పినాక మా అయ్య వినుగెత్తి నన్ను వెనక్కు తెచ్చాడు. "మొరటు జాతి! మీకు నాగరికమైన భాషలు రావని ఫాదిరి అయ్యవారు తిట్టి పంపేవాడు. నా వరకు వాళ్ళ భాషే మొరటుగా అనిపించేది. పచ్చి మాంసాన్ని తింటున్నట్లుగా ఉండేది. ఈ పాటలు, పదాలు, నిజమైన జీవ భాష ఇదేనేమో అనిపిస్తుంది!" అతని గతాన్ని చెప్పేవాడు.

"పల్లెలు చచ్చిపోయాయి. ఇక్కడ పనులు పుట్టవు" అంటూ భార్యాపిల్లలు సిటీకి వలస పొయ్యారు. పల్లెలు చచ్చిపోవటమేమిటి? పల్లెలు ఇప్పుడేగా మొదలు పెట్టింది అనుకొని ఇట్లా ఊళ్ళ వెంట పడ్డాను." అనేవాడు.

"నన్ను నక్సలైటు నంటూ పది రోజులు జైల్లో వేసి కుళ్ళబొడిచారు పోలీసోళ్ళు. నాకబు చేసుకొని 'పోరా పిచ్చి నా కొడకా!' అంటూ బయటకు తోలేరు." ఇంకా ఒక్కొక్క పాటలు ఎట్లా పుట్టి కుంది. ఆ సందర్భంగా వివరంగా చెప్పేవాడు. ఆరు నెలల పాటు మా ఊళ్ళోనే ఉన్నాడు. ఊరుదాటి అతని పాట పక్కనున్న పల్లెలకు పాకింది. ఊళ్ళన్నీ పాటల కర్మాగారాలు అయ్యాయి. రాత్రిపూట చేల మధ్య కుర్రవాళ్ళు ఎలుగెత్తిన పాటలయ్యేవాళ్ళు. మామూలు పాటగాడే అనుకున్న వాడు క్రమంగా ఉద్యమయ్యాడు. అతను రహస్యంగా కరపత్రాలు పంచుతున్నాడని పార్టీ మీటింగులకు వెళ్ళేవాడని అనుకునేవాళ్ళు. అయితే అదంతా పుకారే అని నా నమ్మకం.

నెల క్రితం ఒకసారి నాకు డియిఓ ఆఫీసు నుండి పిలుపు వచ్చింది. డియిఓ గదిలో మరో మనిషి క్రూరంగా ఉన్నాడు. నియంతలా కోపంగా, అసహనంగా మాట్లాడేడు. "ఇంటరాగేషన్ అంటూ నన్ను వెంట తీసుకెళ్ళాడు. రెండు రోజుల నరకం."

విశ్వనాథం క్షణం సేపు ఆగిపొయ్యాడు. అతని ముఖంలో దుఃఖమో, కోపమో తెలియని వింత భావం. ఆపైన మరింక మాట్లాడలేదు. అతని ఇల్లు కూడా వచ్చింది. ఇంటికి చేరగానే లోపలికి తీసుకెళ్ళి – కుర్చీ చూపించాడు. ఏడేళ్ళ పాప. మంచి నీళ్ళు తీసుకువచ్చింది. 'ఇది నా కూతురు!' అంటూ పరిచయం చేశాడు. ఆ పిల్ల నావైపు అనక్తిగా చూసి లోపలికి వెళ్ళింది. ఇల్లంతా బోసిగా, ఖాళీగా ఉంది." నా భార్యకు అనారోగ్యంగా ఉంది. ఇంటి పనులన్నీ చిన్నపిల్ల అదే చూస్తుంది." ఏదో సంజాయిషీ ఇస్తున్నవాడిలా చెప్పాడు.

కాఫీ చేసుకువచ్చిందా పాప. "ఈయన కోసం ఏదైనా వంట చెయ్యి! పట్నం నుంచి వచ్చారు. జర్నలిస్టట!" అంటూ ఆ పాపకు వంట పని పురమాయించి "మీరు రెస్ట్ తీసుకోండి. నేనట్లా ఊళ్ళోకి వెళ్లొస్తాను!" అంటూ బయటకు నడిచాడు విశ్వనాథం.

ఇల్లు ఖాళీగా, బోసిగా శపించబడ్డ గృహంలా వుంది. వంట గది. మధ్యలో గదికాక మరోగది. ఆ గదిలో విశ్వనాథం భార్య కాబోలు నీరసంగా పడుకొని వుంది. ఆమె పడుకున్న గదిలోంచి పెద్ద లైబ్రరీ కనిపిస్తుంది. మధ్య గదిలో గోడల నిండా ఫోటోలు. పసి పాపలవి. పెళ్ళి పోటోలు. ఇద్దరు ముగ్గురు కవుల ఫోటోలు కూడా శ్రీశ్రీ గురజాడ ఉన్నాయి. చిన్నప్పటి విశ్వనాథం ఫోటో కూడా వుంది. లేతముఖం, ఆవేశం, ఉత్సాహం పొంగుతున్నట్లుగా ఉంది.

వంటి గది వైపు వెళ్ళాను. పాత కాలపు కట్టెల పొయ్యి. పొయ్యి ముందో పీట. దాని ముందు కూర్చొని కట్టెలు ఎగదోస్తుందా పాప. నా అలికిడి విని "మంచినీళ్ళు కావాలా సార్" అని అడిగింది. వద్దులే అంటూ పక్కనున్న మరో పీట లాక్కొని కూర్చున్నాను. [illegible] శివయ్య గురించి చెప్పకుపో తుంది. ఆయన పాటల గురించి ఆయనతో గడిపిన రోజుల గురించి "నెల రోజుల క్రితం నాయన శివయ్య మామ టౌన్‌కని బయలుదేరారు.." లోపల నుండి ఖళ్ ఖళ్ మంటూ పెద్ద దగ్గు వినబడి లేచి అటువెళ్ళిందా పాప. లేచి నేనూ ఆ గదివైపు వెళ్ళాను.

మంచంపై ఒకవైపుకు ఒత్తిగిలి పడుకుంది ఆవిడ. ముఖం పడలిపోయి తీవ్రమైన అనారోగ్యం ముఖంలో తెలుస్తుంది. నా రాకను సూచిస్తున్నట్లుగా పొడి దగ్గు దగ్గాను. ఆవిడ మేలుకునే ఉన్నట్లు ఉంది. కళ్ళు తెరిచి 'ఏం కావాలి?' అన్నట్లుగా చూసింది. "శివయ్య గురించి. ఆయన గురించి సిటీలో అందరం ఆందోళన పడుతున్నాం. మీరేమయినా వివరాలు చెప్పగలరా?" అన్నాను మాటిగా.

నా వైపు క్షణం పాటు దిగులుగా చూసింది. ఆ ముఖంలో దుఃఖం. "నేనేం చెప్పేది? నేనే చెప్పేది?" అంటూ గొణిగింది. హఠాత్తుగా దుఃఖం పొగిలిన చ్చిందావిడకు. మంచం పైనుండి లేచి "రండి!" అంటూ నా చెయ్యి పట్టుకొని గది మధ్యలోకి లాక్కువెళ్ళింది. టేబుల్ సొరుగుల్లోంచి ఒక మూటను బయటకు తీసింది. తెల్లగుడ్డ మూటగా కట్టి ఉంది. "చూడండి!" నా ముందుకు తోసింది.

మూట తీసి నివ్వెరపోయాను. ఎండిపోయి, కుళ్ళిపోయి, వాసనకొడుతూ పాలిపోయి నను వచ్చని ఛాయలో ఉన్న చేతివేళ్ళు. చేతి నిండా నిర్దాక్షిణ్యంగా నరికివేయబడ్డ చేతి వేళ్ళు. "శివయ్యావి! శివయ్యావి!" అంటూ నేలపై కూలబడి పెద్దపెట్టున ఏడవసాగింది.

సంచిని భుజానికి తగిలించుకొని రోడ్డుపైకి వచ్చాను. నిర్మానుష్యం మళ్ళీ చుట్టుముట్టింది. సంచలనం లేని వీధులు. నక్కడు చెయ్యనిగాలి. నిర్లిప్తంగా చూస్తున్న ఆకాశం. ఊరిని దాటి వచ్చాను. ఊరిబాటపై నిలబడి ఎవరికోసమో ఎదురు చూస్తున్నట్లుగా ఒక ఆకారం. బహుశా అతను విశ్వనాథం ఏమో?

---

## ఒక్కసారి రారా

ఒక్కసారి రారా ఓమెహెరు బాబా
జనన మరణ చిక్కులో చిక్కుకున్నారా
॥ఒక్కసారి॥


నిన్ను జూచి ఎన్నో యుగములాయెరా
నిన్ను గానక నా కనులు కాయగాచె
॥ఒక్కసారి॥

మాయనిద్రనాది.......... మేలుకొల్పరాదా
మౌనమేలనయ్య జాలిమాలకయ్య
॥ఒక్కసారి॥

భక్తరంజన...... భక్తార్తి భంజన
భవనాశాంజన అలక్‌నిరంజన
॥ఒక్కసారి॥

- మంత్రవాది శ్రీరామమూర్తి
Edison, N.J

---



**Kalanjali School of Dance**

*(An Academy of Indian Classical Dance)*

Classes offered in Bharatanatyam, Kuchipudi Styles

**By**

**Smt. Sudha Devulapalli**

*Weekdays & Weekends*

**At Kendall Park & Edison**

**(732) 398-0849**

*Registration is now going on for beginners and advanced levels*

శ్రీ మతి దేవులపల్లి సుధచే

భరతనాట్యం, కూచిపూడి పద్ధతులలో నృత్యశిక్షణ

కెండల్ పార్క్, ఎడిసన్, న్యూజెర్సీ లలో

---

తెలుగు వారికి ప్రత్యేకంగా

తెలుగులోనే సంప్రదింపులు

# TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

---




- 22 kt. GOLD SETS

EXCLUSIVELY DESIGNED With.

- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
- CHAINS, COINS etc.
- PEARLS • CORAL
- JADE • GARNET
- CRYSTALS etc.

- FASHION JEWELRY SETS

(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

## CORAL & JADE NOVELTY INC.

80-35 159th STREET, JAMAICA N.Y. 11432

CALL SHANTA BHAT • 718-591-5154

సౌదామిని గిరిబాబుకి మేనమామ కూతురు! సౌదామిని అంటే గిరిబాబుకి తగని ప్రేమ! ఆమె మీద ఈగ వాలనిచ్చేవాడు కాదు.

పేరుకి తగ్గట్టే గిరిబాబు చిన్న సైజు పర్వతంగా వుంటాడు. ఎర్రగా, బుర్రగా, ఎత్తుగా, ఒత్తైన జుత్తుతో మనోహరంగా, మాచకమ్మలకు కూడా మరులెత్తించేటట్టుంటాడు. అతగాడి కండలు ఇనుప గుండ్లల్లే వుంటాయి, తొడలు రాతి స్తంభాల్లా వుంటాయి.

సన్నగా, తెల్లగా, పొట్టిగా వుండి, అతని భుజం దాకా కూడా రాని సౌదామిని ఓ మినీ మెరుపు తీగలా వుంటుంది. సన్నని ఆ మేనిలో సంపెంగలు రెక్కలు విప్పుకుంటాయి! ఆ దేహ కాంతిలో పారిజాతాలు పరిమళిస్తాయి! చిన్నని ఆ శరీరంలో చేమంతులు చిందులేస్తాయి!

పడగలు విప్పిన రెండు నల్లత్రాచులు పెనవేసుకుపోయినట్టుండే ఆమె జడ నడుస్తున్నప్పుడు పిరుదుల మీద దరువులు చేస్తుంటే, ఆ 'జడ కొరడా' దెబ్బలకే, ఆమె పిరదులు ఎక్కడ కందిపోతాయోనని, జడని పైకి మడిచి రిబ్బనుతో కట్టాడొకసారి గిరిబాబు! అబ్బురంగా అబ్బుర పడిపోయింది సౌదామిని!

సౌదామినీ-గిరిబాబూ పక్క పక్కన నడుస్తుంటే మెరుపూ,మేరువూ కలిసినడుస్తున్నట్టుగా వుంటుంది.

శోభనమైన మర్నాడు మొక్కుబడి తీర్చుకోవడానికి మొగుడితో మల్లికార్జునస్వామి గుడికి బయల్దేరింది సౌదామిని! ఏభై మెట్లెక్కి ఎగరొప్పుతున్న ఇల్లాలిని చేతుల మీది కెత్తుకున్నాడు గిరిబాబు! సిగ్గుపడుతూనే మొగుడి మెడ చుట్టూ చేతులు వేసి, ఎగిసి పడుతున్న ఎదురొమ్ముల్ని అతగాడి ఛాతీకేసి అదిమి పట్టుకుంది ఆమె! ఆపై అరవైమెట్లూ అలాగే అలాగ్గా ఎక్కేశాడు అతను!

శోభనం రోజున పిన్నత్తగారు పిన్న నవ్వులు నవ్వుతూ 'ఏమయ్యోయ్ అల్లుడూ! కాస్త జాగ్రత్త! ఆడగింజ, అప్పుడాలకర్రా అని- కొంచెం సుకుమారం!! మరీ నీ బలం అంతా ఉపయోగించి మోటుగా చెయ్యక శృంగారం! ఛస్తుందది!'' అంది.

అంతా ఘొల్లున నవ్వి, భళ్లున తలుపేశారు.

ఆ క్షణం నుంచీ, ఈ ఐదేళ్ళూ ఆమెని ఎంతో ప్రేమగా, ఆప్యాయంగా, సుకుమారంగా చూసుకుంటున్నాడు అతను!

కాని సౌదామినే అతని గురించి ఏమీ పట్టించుకోదు. అతని కేం కావాలో చూడదు.

గిరిబాబు మంచి భోజన ప్రియుడు! ఏం వున్నా లేకపోయినా, కమ్మని భోజనం వుంటే చాలు! అయితే ఆ విషయంలోనే మరీ నిర్లక్ష్యం సౌదామినికి!!

ఈ ఐదేళ్ళలో వంట చెయ్యడం మాత్రం ఏమాత్రం వంటబట్టలేదు ఆమెకి. ఉప్పులో పప్పేస్తుంది. పప్పులో కాలేస్తుంది. గిన్నె కాలేస్తుంది, తిరగమూత మాడ్చేస్తుంది. అన్నం పప్పులా వండుతుంది. పప్పు-పులుసులా చేస్తుంది. పులుసు దేనిలా తయారవుతుందో ఆ భగవంతుడికి తెలియాలి. రోజూ మరి ఆ దేవుడికి నైవేద్యం పెడుతుంది కదా!

కాని పతి దేవుడికి మాత్రం ఆమె ఇదంతా కావాలని చేస్తున్నట్టనిపించ సాగింది. ఇలా గత ఐదేళ్లుగా, కమ్మని భోజనానికి మొహం వాచిపోయిన గిరిబాబుకి సౌదామిని మీద అనురాగమూ, ఆప్యాయతా సన్నగిల్ల సాగాయి! అయినా పాపం, సన్నగా నైనా గిల్లకుండా సుకుమారంగా చూసుకుంటూనే వున్నాడు.

ఆ రోజు రాత్రి వెర్రి ఆకలితో ఇంటి కొచ్చాడు గిరిబాబు! మాడిన కూర, ఉడకని అన్నం వడ్డించింది సౌదామిని!

పిచ్చి కోపం వచ్చింది గిరిబాబుకి. ఆమెని చంపేశేయాలని వెర్రి కోపంతో లేచాడు. కాని పేగులో మిగిలిన ప్రేమని చంపుకోలేక పోయాడు. ఒక్క క్షణం ఆలోచించాడు. ప్రేమలోనే ఆమెని చంపాలనుకున్నాడు. ఔను! ప్రేమ! అదే సరైన మార్గం!

కడుపులోని ఆకలిని, కడుపు చేసే ఆకలిగా మార్చుకున్నాడు. ఆమెని నడుం పట్టుకుని ఎత్తి మంచం మీద పడేశాడు.

మేనకతో మహిషాసురుడల్లే
రంభతో రావణాసురుడల్లే
ఊర్వశితో ఉపసుందుడల్లే
తిలోత్తమతో త్రిపుర తారకుడల్లే
చెలరేగిపోయాడు.

**　　**　　**


బాగా పొద్దెక్కి, బద్ధకంగా ఒళ్లు విరుస్తూ కళ్లు తెరిచిన గిరిబాబు- గత రాత్రి గుర్తు కొచ్చి ఆత్రంగా చూస్తే ప్రక్కన భార్యలేదు. కంగారుగా మంచం మీంచి లేచి కూర్చుంటున్న అతని కెదురుగా కాఫీ కప్పుతో నిలబడి వుంది.

తెల్లని చీర!
పచ్చని రైక!
ఎర్రని బొట్టు!
నల్లని కాటుక!- ఆ ముఖంలో ఏదో వినూత్న సౌందర్యం!!

అద్భుతంగా ఆమెకేసి చూస్తూ, అప్రయత్నంగా కాఫీ కప్పు చేతిలోకి తీసుకుని, కాఫీ ఒక గుటకవేశాడు! మైగాడ్ మన్మథా! అమృతం!

"ఇదే కాదు, నీ కోసం ఏ క్లాస్ ఇడ్లీలు చేశాను బావో! కొబ్బరి చట్నీ, కారప్పొడి కూడా రెడీ! మధ్యాహ్నం లంచ్..." అంటూ వివరిస్తున్న సౌదామిని నోరు మూసి ఆశ్చర్యంతో ఏదో అనబోయిన గిరిబాబు నోరు నొక్కి, "చూడు మైడియర్ బావా! నో మాటల్స్- నో సుకుమారమ్స్! నన్ను సరిగ్గా చూసుకో! నిన్ను సరిగ్గా చూసుకుంటా! అది చాలు! దట్సాల్!'' అని గిరిబాబుని అల్లుకుంది సౌదామిని!!

-విశ్వనాథ పావనిశాస్త్రి



# నింగి నిండా రంగుల తెలుగు జెండా

నివేదిక: దూసి ధర్మారావు, Srikakulam, AP

"ఇది ఊహా, ఉపన్యాసం కాదు. నా చిత్రాలూ నేనూ ఒక మేఘం తునక. నా చిత్రాలు మీకు ఉషస్సులో అందాలు చూపిస్తాయి. మిమ్మల్ని సూర్యాస్తమయాల్లోకి తీసికొనిపోతాయి. నా ప్రతిచిత్రం ప్రపంచం అంతా ఒకటిగా చేసే మానవతా గోపురం

నేను చనిపోయాక బతకాలనుకొంటున్నాను.

నేను పైంటింగ్ చేసేముందు ఏ పైంటింగ్ చెయ్యాలో ఆలోచించను. నేను విహంగాన్ని. నాకై నేను ఏ బంధనాలు వేసుకోను. ఇరుక్కుపోను. నాకు ముందు పైంటింగ్ చేసేవారి సంప్రదాయమే నాలో ప్రవహిస్తున్నది. నేను కేవలం ఒక కొళాయిని మాత్రమే. కొళాయి నీటిని సృష్టించదు. కొళాయి త్రిప్పుతే నీరు వస్తుంది. అలాగే నా చేత బొమ్మలు వేయించేశక్తి ఎక్కడో ఉంది. అది ప్రేరేపిస్తుంది. నేను ఎందుకు పైంట్ చేస్తాను? ఒకరికోసం కాదు. నా కోసం. నేను చనిపోయాక తర్వాత బతకాలనుకుంటున్నాను. నా చిత్రాలే నన్ను బతికిస్తాయి. నా ముందుతరాలవారికి నేనొక్క లింక్ కావాలి. అందుకే నేను పైంటింగ్స్ వేస్తున్నాను.

## మీకు దేవుడు అర్థమయ్యాడా?

తొలిరోజుల్లోనే రాయప్రోలు సుబ్బారావు, భానుమతివంటి వారు నా కళాసృష్టిపై అనేకవ్యాసాలు రాసారు. అయినా తెలుగువ్యక్తి ఒక్కరు కూడా నన్ను గుర్తించలేదు. నేను చనిపోతే ఆంధ్రదేశంలో నా బొమ్మ ఎక్కడా ఉండదేమోనని నా భయం. 'నీ బొమ్మలు అర్థంకావు' అంటారు. ఏం? అవి ఎందుకు అర్థం కావాలి? మీకు దేవుడు అర్థమయ్యాడా? అయినా కోవెలకెందుకు వెళుతున్నారు? అలాగే నా బొమ్మలూనూ.

మీలో ఎంతమంది నా బొమ్మలు చూశారు? ఎస్.వి. రామారావు అంత గొప్పవాడు ఇంత గొప్పవాడు అని చెప్పుకుంటే సరిపోదు. ఒక బొమ్మ ఇంట్లో ఉంచుకోవాలని ఉండదా? ఇక్కడున్న విజ్ఞానులు, పెద్దలు, కళాపోషకులు, సంస్కారవంతులు, ధనికులు కళనీ కళాకారుల్నీ పోషించడం అనే ప్రమేయం ఒకటి ఉంది. అందరూ కలిసి నాలుగు మాటలు చెప్పుకుని ఎవరింటికివారు వెళిపోతే ఏమీ ప్రయోజనం ఉండదు. ఆర్టిస్ట్ ఉంటే బొమ్మకొనండి. రైటర్ ఉంటే పుస్తకం కొనండి. ప్రిజర్వ్ చేయడం అవసరం. అమరావతి కళారూపాలు ఇంగ్లండులో ఉన్నాయి కాబట్టి బతికాయి. అవి మాచర్లలో ఉంటే ఏ నిర్మాణం కోసమో వాడేసేవారు. మన కళారూపాలు ఎండకీ వానకీ ముక్కలైపోతున్నాయి. పట్టించుకునేవాడు లేడు.

## వర్ణరాహిత్యం వైపు....

ఒసారి పికాసోని ఎవరో అడిగారట, "నిన్ను ఖైదులో పెట్టి బ్రష్ ఇవ్వకపోతే ఎలా చేస్తావు?" అని. "పిచ్చివాడా! జైలుగోడమీద ఉమ్మితో బొమ్మలు వేస్తాను?" అన్నాడట. ఆలోచనకి రంగులక్కరలేదు. నేను కొత్తది కాకపోతే ఏదీ పైంట్ చెయ్యను. అసలు నా జీవితం మధ్యలో పద్దెనిమిదేళ్ళపాటు పైంటింగ్ చెయ్యలేదు. నా చిత్రాలన్నీ ట్రాపికల్ కలర్స్‌కి ప్రసిద్ధి. 1995లో నేను శ్రీకాకుళం దగ్గర అరసవల్లిలోని సూర్యదేవాలయానికి వెళుతున్నాను. ఆ సూర్యభగవానుడు తెలుపు. ఈ రంగులన్నీ తీసేస్తే మిగిలేది తెలుపే. తెలుపులోంచే రంగులన్నీ వచ్చాయి. ప్రిజమ్‌నుండి ఏడురంగుల విశ్లేషణ జరుగుతుంది. ప్రిజమ్ తీసేస్తే అంతా తెలుపే. అదే సూర్యభగవానుడి తత్వం. నాలో ఏదో ప్రేరణ. ఆ తరువాత వచ్చిన నా పైంటింగ్స్‌కి రంగులు లేవు. నా ఆలోచనలు వర్ణరాహిత్యంవైపు మార్పు చెందాయి.

పరిపక్వత వచ్చినపుడు, దైవానుగ్రహం తోడైనప్పుడు, కళారూపాలు క్రొత్తక్రొత్తగా వాటంతటవే ఆవిష్కృతమవుతాయి. రంగులు తీసేస్తే ఒక తేజస్సు, ఒక వెలుతురు. వెలుతురు భగవంతుడికి మారురూపం. ఏదో తెలియని ఒక శక్తి మొదటిసారిగా అనుభవంలోకి వచ్చింది. రంగు, రూపం, ఆకారం ఇవన్నీ బంధనాలు. క్రొత్తదనంలోకి వెళితేగాని మనిషి పెరగడు. అది నా ఆర్ట్. అదే నా తత్వం. సెలవ్."

వర్ణచిత్రలేఖనా ప్రపంచంలో పికాసో, బ్రేక్, మిరో, దాలి, మాక్స్ ఎర్నెస్ట్, జాక్సన్ పోలాక్ వంటి మహనీయుల చిత్రాల సరసన నిల్చి విశ్వమానవాళిని మంత్రముగ్ధం చేస్తున్న వర్ణచిత్రాల స్రష్ట, కళా తపస్వి శ్రీ ఎస్. వి. రామారావు గారి పై నైరూప్య ప్రసంగ వర్ణ చిత్రం విశాఖవాసులను కదిలించింది. ఆ ప్రసంగం మధురభావవీచిక. సప్తవర్ణగీతిక. ఆయన హృదయవేదన అందరినీ ఆలోచింపజేసిన రంగురంగుల భావ సమారాధన. విశాఖ నగరంలో జరిగిన ఒక సభలో ఆయన అభినందన సందర్భంగా, ప్రొఫెసర్ ప్రసన్నకుమార్, హిందూ పత్రికలో రామారావుపై ఏ.ఎస్. రామన్ రాసిన వ్యాసాన్ని ఉటంకిస్తూ ఇలా పరిచయం చేశారు. "పాశ్చాత్యదేశాలలో రామారావు వర్ణచిత్రాలు వార్తావ్యవస్థలోనూ, కళా సంస్థలలోను విస్తృతంగా విశ్లేషించబడుతున్న విషయం ఆంధ్రదేశంలో ఎవరితోనైనా ప్రస్తావిస్తే "ఈయన ఎవరు? ఏ ఊరివాడు? విదేశాలలో ఎందుకున్నారు? అంత గొప్పచిత్రకారుడైతే ఈ దేశంల ఎవరూ ఎందుకు గుర్తించలేదు? ఆయన మనందరికీ ఎందుకు తెలియదు?" లాంటి ప్రశ్నలు శతాధికంగా వస్తాయి.

ఆయన ఎవరో కాదు. మన గుడివాడ కుమారుడు. విశాఖకు అల్లుడు. పదహారణాల తెలుగువాడు. ఆయన చికాగోలో ఉంటున్నా అనేక విదేశ విశ్వవిద్యాలయాలలో వర్ణచిత్రబోధనాచార్యుడుగా పనిచేశాడు. తన తెలుగువాడిగా పుట్టినందుకు గర్వించడం మాత్రమేకాదు, తన వర్ణచిత్రాలన్నిటిమీద తెలుగులోనే సంతకం చేస్తాడు. ఏ.ఎస్. రామన్ మాటల్లో చెప్పాలంటే "ఆయన బిల్ క్లింటన్‌కీ, ఎలిజబెత్ 2కీ మరి కొద్దిరోజుల్లో తెలుగులోనే ఉత్తరాలు రాసినా మనం ఆశ్చర్యపోనక్కర్లేదు.

ఆ పైంటింగ్స్ ఎంత పాశ్చాత్య స్పర్శకలిగి ఉంటాయో అంతటి భారతీయతను ప్రతిబింబిస్తాయి. ఆయన కుంచె కుంచెకాదు. మంత్రదండం. ఆ వ్యక్తీకరణలో ప్రేరణమాత్రమే భారతీయం. దాని ప్రభావం విశ్వవ్యాప్తం. తొలిసారిగా ఏ.ఎస్. రామన్ 1967లో రామారావు చిత్రం చూశారు. లండన్‌లో ఎలెన్ రాస్ (హైబ్రో పత్రిక సంపాదకులు) ఒక చిత్రం చూపించి, చిత్రకారుడిపేరు చేత్తో మూసి, ఈ చిత్రం ఎవరిదో పోల్చుకోమని రామన్‌ని అడిగాడట. ఈయన తపీమని పికాసో అన్నారట. "కాదు. ఈయన మీ భారతదేశం చిత్రకారుడే" అని పేరు చూపిస్తే రామన్ ఆశ్చర్యపోయారట.

1962లో లండన్ విశ్వవిద్యాలయంలో చిత్రకళాభ్యాసంచేసి 1965లో తైలవర్ణచిత్రాలలో క్రొత్త ఒరవడి సృష్టించి, ప్రతిష్ఠాత్మకమైన లార్డ్ క్రాఫ్టి అవార్డు అందుకున్నారు. లండన్ వారి ఇంటర్నేషనల్ ఆల్ఫబెట్ ఆఫ్ మాడరన్ ఆర్ట్ ప్రదర్శనలో ఆసియాఖండం నుండి ప్రాతినిధ్యం వహించిన ఏకైక కళాకారుడు రామారావు.

International Herald Tribune లో Max Wykes వ్రాస్తూ "Rao more than any other contemporary artist Iknow achieves a perfect balance between east and west." అన్నాడు. Heronley Brites " Rama

Rao is an action painter using like water for lyrical flow."

ఒక తెలుగు వాడు ప్రపంచం అంచులలో రంగురంగుల తెలుగు జెండాలు ప్రతిష్ఠించాడు. తెలుగువాడుగా పుట్టినందుకు గర్విస్తున్నాడు. ఒ పసుపుచొక్కా, నల్లపాంటు తొడుక్కుని అతి సింపుల్‌గా ఉన్నాడు. ఆంధ్రదేశంలో గుడివాడదాటి ఆయన ఎక్కడికేనా వెళ్ళినవాడేనా అని ప్రశ్నించేంత అమాయకంగా కనిపిస్తున్నాడు. కదిలిస్తే వేదాంతిలా నవ్వుతున్నాడు. ఏదో తత్వబోధ చేసినంత ప్రశాంతంగా నెమ్మదిగా సాగే సెలయేరులో అందరినీ స్పృశిస్తూ మాటాడుతున్నాడు.

నా బొమ్మలు మీకెందుకు అర్థం కావాలి? అనే ప్రశ్నకు ఏ.ఎస్. రామన్ ఇలా సమాధానం రాస్తారు. "ఆర్టిస్ట్ భాష మనకి అర్థం కాకపోతే ఆయన బొమ్మలు మనకి అర్థం కావు. నువ్వు ఏదో తొందరలో వాటిని చూస్తూ వెళితే అవి నీకు బోధపడవు. ఎందుకంటే అయన బొమ్మలు చిత్రించరు. భావాలకు రంగులద్దుతారు. ఇక్కడొక సుకుమారమైన విరుపు. అక్కడొక నీలిరంగు ముద్దు. ఎక్కడో ఎడారిలోకి విసిరేసినట్టున్న ఒక పచ్చని గీత. అన్నిటినీ వెలిగించే దీపాలు. ఇవన్నీ మనకు అర్థంకావడానికి ఆయన రంగులభాష మనకర్థం కావాలి."

### ముక్తాయింపు

ఎస్.వి.రామారావు చిత్రాలు ప్రతి తెలుగింటి డ్రాయింగ్ రూములోనూ ఆహూతులకు స్వాగతం పలికితే ఆ కళాతపస్వి ఆకాంక్ష నెరవేరుతుంది. దిగ్దిగంతాలకు వ్యాపించిన ఒక తెలుగు తేజస్సుకు ఆపాటి కృతజ్ఞమై ఉండడం తెలుగువాళ్ళ విధ్యుక్త ధర్మం కాదా!

"Painting is visual music. Architecture is music in stone"
- Sir Herbert Read.

(Sri S.V. Ramarao lives in Chicago, IL. This year he is the recipient of the sprestigious "Raja Lakshmi Award" sharing withe Mr. A.S. Raman. He will receive this award at a function on November 17, 1999 in Madras, India. They will also be awarded K.V.Rao-Jyothi Rao award)

---

## మంచు తునక

( "To A Snow Flakel" - Francis Thompson)

ఎవ్వరి ఎదవో
ఊహతిమైతివి?
మా చేతలు
మించితివే
ఓ సుతిమెత్తని
చెమికీ
సుమదళమా!
ఏ వెలకును
దొరుకని
ఓ అనూహ్య
దివ్యలోక
లోహానిర్మిత
మైతివి?
ఎవ్వరు నొక్కిరి
నిన్నెవ్వరు చెక్కిరి?

ఆరిన రాజిత
వాయువులన్
''దేవుడు
చేసెను నన్నూ
వంకలు తీరిన
వెండి ఆవిరులను
ఇష్టమైన
తనకోరిక
తీరన్!
అచ్చముగా
నునులేతదిగా
అద్భుతమై
అర్భకమై
చిన్నదియై
మరి నమ్మెడిదై

మారుతమే
సుత్తువగా
మంచే
ఎంచిన
పరికరమై
దైవంబే
నను నొక్కెనులే
ఈ రీతిని
చెక్కెనులే"

అనువాదం- .
రాచకొండ
నరసింహశర్మ,
**Lebanon, PA**

## 1999 రాజాలక్ష్మి ఫౌండేషన్ వారి పురస్కారాలు

### *1999 రాజా లక్ష్మి పురస్కారం*

*డా. ఏ.ఎస్ రామన్:* పాత్రికేయులు. 1953లో ఆంగ్ల వారపత్రిక Illustrated Weekly of India కు ఉపసంపాదకులు గా మొదలుపెట్టి 1959నుండి అప్పటి ఆంగ్లేయ సంపాదకత్వము నుండి మొట్టమొదటి భారతీయ శాశ్వత సంపాదకత్వము స్వీకరించి ఆ పత్రికను భారతంలో అత్యధిక సర్క్యులేషన్ గల పత్రికగా రూపొందించారు. ఆయన Commissioner of VI Triennale India, an international art event held in New Delhi by Central Lalitha Kala Academy. Reciepent of National Fellowship and Art Critic's Awards.

*ప్రొఫెసర్ ఎస్. వి. రామారావు:* వర్ణ చిత్రకారుడు :గుడివాడలో జన్మించిన శ్రీ రామారావుగారు పణిక్కర్, ధనపాల్, రామగోపాల్, శ్రీనివాసులు గార్ల వద్ద వర్ణచిత్రలేఖనము అభ్యసించారు. City Council, London; Tufts U, Boston; U of Cincinnati,Cincinnati; Western Kentucky U , Bowling Green: లలో పనిచేశారు. Awards: "Most Outstanding Lithograher", OUtstanding Educator of America". Paintings at Museum of Modern Art, NY; Victoria and Albert Museum, London; Salar Jung Museum, Hyderabad; National Gallery of Modern Art, New Delhi; National Gallery of Wellington, New Zealand.

*(Raja Lakshmi award of Rs. 1,00,000 and Dr.K.V. Rao - Dr. Jyothi Rao award of $2,000 will be split between the receipients.)*

### *1999 రాజాలక్ష్మి సాహిత్య పురస్కారం:*

*ఆచార్య కొత్తపల్లి వీరభద్రరావు:* పండితులు. యాభై సంవత్సరాల పాటు విజయనగరం మహారాజా కళాశాలలో ప్రాచీనభాషా విభాగానికి ప్రధానాచార్యులుగా పనిచేశారు. ఢిల్లీ, విస్కాన్సిన్, హైదరాబాదు సెంట్రల్ విశ్వవిద్యాలయాలలో తెలుగు విభాగంలోనూ తెలుగు విశ్వవిద్యాలయంలో జ్యోతిష విభాగంలోనూ ఆచార్యులుగా పనిచేశారు. అధికారభాషా సంఘం ఛైర్మన్‌గానూ పనిచేశారు.

*డా. ద్వివేదుల విశాలాక్షి:* నవలా రచయిత్రి. విజయనగరంలో జన్మించారు. పలు కథలను రచించారు. వారు రచించిన "వైకుంఠపాళి", "వారధి", "ఎంత దూరం ఈ పయనం" నవలలు ప్రజాదరణ పొందాయి. ఆమె పెక్కు రేడియో నాటికలు కూడా రచించారు.

*(Award consists of Rs, 30,000 and citation, Rs. 10,000 from MAN-MAP Award by Dr. MDN Rao, Rs. 10,000 from Dr. Srinivasa Rao & Dr. Vasundhara Kalasapudi, Rs. 10,000 from Dr. Janani & Dr. Krishna Kocherlakota)*

### 1999 రాజాలక్ష్మి గురువును గుర్తించండి పురస్కారం

*శ్రీమతి జి. ఉషాబాల:* ప్రధానోపాధ్యాయురాలు, మునిసిపల్ అప్పర్ ప్రైమరీ స్కూలు, కాకినాడ. ముప్పది సంవత్సరాలుగా అధ్యాపకులుగా పనిచేసి ఎన్నో ప్రశంసలను, బహుమానాలను అందుకున్నారు.

*( Award consists of Rs. 10,000 instituted by Dr. Ramakrishna and Mrs. Savitri Jonnada)*

### 1999 లక్ష్మి రాజా వైదిక పురస్కారం

*బ్రహ్మశ్రీ భమిడిపాటి మిత్రనారాయణ యాజులు:* వేదపండితులు. వేదములలోనూ, యజ్ఞవిధుల నిర్వహణలోనూ నిష్ణాతులు. ఆంధ్రప్రదేశ్ గవర్నరు, శ్రీశ్రీశ్రీ కంచి కామకోటి పరమాచార్యుల గారలవద్ద ప్రశంసలనందుకున్నారు.

*(Award consists of Rs. 15,000, citation and memento & Rs. 10,000 from Sri Karidehal Venkata Rao of Hyderabad.)*

*నవంబరు 17, 1999 న చెన్నైలో జరిగే సభలో ఈ పురస్కారాలను అందజేస్తారు. తెలుగు జ్యోతి పాఠకులందరూ ఆహ్వానితులే.*

# అనుకోని సంఘటన

**–చాముండేశ్వరి వల్లూరి, No. Brunswick, NJ**

ఒక అనుకోని సంఘటన జరిగింది. నేను ఆంధ్రప్రదేశ్ వెళ్ళినప్పుడు, నా స్నేహితురాలు సంఘసేవకురాలు అయిన శ్రీమతి శారదగారు ఏర్పాటు చేసిన గెట్–టుగెదర్ మీటింగ్‌లో నా అమెరికా అనుభవాలు గురించి మాట్లాడడం. ఈ మీటింగ్ ఎక్కడా? అని అనుకుంటున్నారా? లడ్డులకి ప్రసిద్ధి చెందిన బందరులో జరిగింది.

సాయంకాలము అయ్యేసరికి అందర్నీ కలుస్తానని నాలో సంతోషం ఉరకలు వేసింది. నాకిష్టమైన ఆకుపచ్చ పట్టుచీర కట్టి, అద్దంలో ఒకసారి చూచుకొని వెళ్ళాను. అక్కడికి వచ్చిన సోదరీమణులు పట్టుచీరల రెపరెపలతో, గాజుల సందడితో, మల్లెపూల వాసనలతో ఆ హాలు కళకళలాడుతూ, చూడ ముచ్చటగా వుంది.

ఇక్కడ శ్రీమతి శారదగారి గురించి ఒక్కమాట చెప్పుకోవాలి. ఆరుపదులు దాటినా, వయస్సుతో నిమిత్తం లేకుండ ఆవిడ కాలాన్ని సంఘ సేవలో గడుపుతున్నారు. స్త్రీవిద్యాభి వర్ధిని సంఘ స్థాపకురాలు, మరియు ఆ సంఘ ప్రసిడెంటు.

అందరిని పరిచయం చేసుకున్నాక, చలాకీగా, వయస్సులో వున్న లలితగారు లేచి "ఆంటీ! మీరు ఎన్నిసార్లు అమెరికా వెళ్ళారు. మొట్ట మొదటిసారిగా ఏ సంవత్సరంలో వెళ్ళారు?" అని అడిగిన దానికి, నా సమాధానం విని "అబ్బ! ఇన్నిసార్లు వెళ్ళి వచ్చిన మీ దగ్గరనుండి చాలా తెలుసుకోవాలి, నేర్చుకోవాలి" అన్నది లలిత.

వెంటనే శ్రీమతి రాజేశ్వరిగారు "ఏమండి చాముండేశ్వరిగారూ మీరు, మీవారూ ఇప్పుడు ఈ వయస్సులో అమెరికాలో ఎలా టైం గడుపుతున్నారు? అందరు ఆఫీసుకి వెళ్ళిపోతే మీకు బోర్ కొట్టదా? అక్కడ వాళ్ళకి బైటికి తీసుకెళ్ళడానికి టైం ఉండదు. మనం మనంతట వెళ్ళలేము. ఎలాగ?" అని అడిగినదానికి.

"చూడండి రాజేశ్వరిగారూ! బోర్ కొట్టడం అనేది మన మనస్తత్వం బట్టి ఉంటుంది. పని మనల్ని విడిచి పెట్టదు. చేయాలంటే ఎన్నో ఉంటాయి. మా అబ్బాయి, మా అమ్మాయి కొడుకు ఆఫీస్‌కి వెళ్ళగానే, నా పనులు పూర్తి చేసుకుని వంట, పూజ అవగానే వండిన గిన్నెలు కడిగి, తుడిచి, ఎక్కడివక్కడ సర్ది బయట పడే సరికి మావారు ఆయన పనులు పూర్తి చేసుకొని , పేపరు చదివి, అందులో ముఖ్యమైన విషయాలు చెప్తుతారు. పైగా 11గం. నుండి టి.వి. లో షాపింగ్‌లో క్రొత్త క్రొత్తవి యింటికి పనికొచ్చే సామాను గురించి, ఎలా వాడాలో చూపిస్తారు. డిస్కవరీ ఛానెల్‌లో ప్రపంచంలో ప్రదేశాలని, వాళ్ళ అలవాట్లు, జంతువులు, వాటి జీవితాలు గురించి చూపిస్తారు. అమెరికావాళ్ళు మాట్లాడే ఇంగ్లీషు అంతగా అర్థం కాకపోయినా పకృతి దృశ్యాలు, జంతువులు, వాటి అలవాట్లు చూస్తూవుంటే అర్థం అవుతుంది. భోజనం అయిన తరువాత కాస్త విశ్రాంతి, మధ్యలో ఆఫీస్ నుండి ఫోన్ చేసి ఎలా వున్నామని అడుగుతూ వుంటారు.

సాయంకాలం తిరిగి పనులు. పిల్లలు వచ్చే సరికి వేడి వేడిగా తినడానికి వంట చేసి రెడీగా వుంచడం. మనం అక్కడ వుండడము వలన ఒక లాభం కూడ ఉందండి. మనం, మన పిల్లలు ఫ్రెష్‌గా చేసిన వంట తినే అవకాశం వుంటుంది. ఖాళీగా వున్నప్పుడు తెలుగు సినిమా కేసెట్లు తెప్పించుకొని చూస్తుంటాము. యిక్కడిలాగ కాలింగ్ బెల్ కొట్టి డిస్టర్బ్ చేసేవాళ్ళు అక్కడ వుండరు. తెలిసిన వాళ్ళు ఫోన్ చేసి ఎలా ఉన్నారు? ఏం చేస్తున్నారు? మా యింటికి రండి అంటు కుశల ప్రశ్నలు వేస్తుంటారు. అది ఒక రకమైన కాలక్షేపం.

ఒకమాట నిజమే! ఇక్కడలాగ ఎప్పుడూ పడితే అప్పుడు ఆటో ఎక్కి వెళ్ళడానికి సదుపాయం లేదు. శని, ఆది వారం, ఎక్కడో అక్కడ ఎవరింట్లోనో కలవడము, భోజనాలు వుంటాయి. అక్కడి మాట ఎందుకు, ఇక్కడ భార్య, భర్త పనులు చేస్తున్నారు. పెద్దవాళ్ళకి తోచక కాస్త కష్టంగానే ఉంటుంది. బోర్ అంటే ఎక్కడయిన ఎవరు ఏమి చేయలేరు. మన వయస్సుకి తగ్గట్టుగా గడిపితే ఏ దేశమైనా ఒక్కటే అని నా అభిప్రాయం!" చెప్పగానే అందరు నేను చెప్పింది నిజమన్నారు.

శ్రీమతి జయశ్రీగారు చక్కని ప్రశ్న వేసేరు. "ఆడపిల్లల్ని పెంచడం అమెరికాలో కత్తి మీద సాము లాగ ఉంటుందని వింటున్నాము మీ అభిప్రాయం చెప్పమని" అడిగారు.

"నిజమే! పిల్లల్ని అందులో ఆడపిల్లల్ని పెంచడం మనకి అక్కడయినా, ఇక్కడయినా కత్తిమీద సాము లాంటిది. యిక్కడి పిల్లలకి ఫ్రీడమ్ యిస్తే ఒకలాగ, యివ్వక పోతే ఒకలాగ బాధలు పడుతున్నాము. అమెరికాలో మనవాళ్ళు పిల్లలని మన సంస్కృతి, పద్ధతుల బట్టి పెంచడమా లేక అమెరికా పద్ధతులతో పెంచడమా అనేది ఒక ప్రాబ్లెమ్ గా వుంది. ఏది ఏమైనా వాళ్ళని వేలు పెట్టి చూపించే ఓపిక, సమయం ఎవరికి లేదు. ఎవరి పనులలో వాళ్ళు వుంటారు."

శ్రీమతి సీతగారు యింకో ప్రశ్న వేసేరు. "అమెరికాలో విడాకులు అనే వ్యవస్థ మనవాళ్ళ మీద ప్రభావం ఎలా ఉంది? ఎంతైనా విడాకులు అనే వ్యవస్థ మనవాళ్ళకి దూరంలోనే ఉందని చెప్పవచ్చు. మనవాళ్ళకి పెద్దలన్న, సంఘం అన్న, దైవం అన్న, భయం భక్తి వుంది."

చాలామంది కూరలు, బట్టలు గురించి అడిగేరు. అన్ని దొరుకుతాయని, పనసపొట్టు, పనసకాయ, గోంగూర, చింతకాయ, మామిడికాయ, వుసిరికాయ దొరుకునవని చెప్పి, పచ్చళ్ళు చేసేనని చెప్పేను. "అమెరికాలో అన్నీ ఒక ఎత్తు. మన ఇంటి ఆడబడుచులు ఇక్కడ పనివాళ్ళతో పనులు చేయించుకోవడం అలవాటు పడిన వీళ్ళు, అక్కడ ఎంతమంది నైన పిలిచి సునాయాసంగా వండి వడ్డిస్తున్నారు. బొబ్బట్లు, పులిహోర, లడ్డులాంటివి కష్టమైనవి, కొత్త కొత్తవి నేర్చుకొని సునాయాసంగా వంటలు చేస్తున్నారు. అది మటుకు నిజంగా మెచ్చుకో దగ్గ విషయం.

మనవాళ్ళు ఉద్యోగ రీత్యా, చదువు రీత్యా పై దేశాలకి వెళ్ళినా మన సంస్కృతిని మర్చిపోకుండా, పూజలని, నోములని, పండగలని చేస్తున్నారు. పెళ్ళిళ్ళు, ఒడుగులు, అన్ని పద్ధతిగా చేస్తున్నారు. అక్కడ పెద్ద వాళ్ళని చాల గౌరవిస్తున్నారు. స్నేహితుల తల్లి, తండ్రులు వస్తే వాళ్ళ తల్లి తండ్రులు వచ్చినట్లు సంతోషిస్తారు. భోజనాలకి పిలుస్తారు, గౌరవిస్తారు." అని నేను ముగించగానే సోదరీమణులెంతో హాయిగా ఫీల్ అయ్యారు.

*.*.*.*.*.*.*

## మెదడు

**ప్రతి వ్యక్తికీ దేవుడు ప్రసాదించిన పర్సనల్ లైబ్రరీ**

**– భరణి చంద్రశేఖర్, కర్నూలు.**

## శ్రీమతి

**శ్రీవారి నుంచి 'సిరి'ని పొందుతూ 'మతి'ని పోగొట్టేది.**

**– వి.వి. ప్రసాదరావు, ఖమ్మం**

**Matrimonials.................................** **Oct 99/Nov '99**

**Address for correspondence when the advertisers request to send to an address:** 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.

New Procudures for Advertising in Matrimonials:

For immediate family ( like brothers, sisters, daughters and sons) of members of of good standing TFAS the matrimonial ad appears 3 consecutive times free of charge. A written request is needed for continuation for another set of three issues. For others, the ad donation is $10 per insert per issue. As the procedures are being changed from this issue, you will not find the ads ending with nos. 4- 6 in this Matrimonials, in the next issue.

Coding: 1st ltr: Male or Female; Next two digits: Year, Next two digits: Month in which the ad appeared first. Next three digits: ID ; Next digit: No.times it appeared.

**F99071233:** Physician parents seek alliance for their 29 yrs old, 5'6" physician daughter. Citizen/Green Card Holders only. Well eudcated, family oriented medical or other professionals. Pl. respond to Box 511, Andover, NJ 07821

**F99091242:** Telugu vaishnava parents seek alliance for their daughter, 25 yrs, 5'5", slim and pretty, US raised, working as a senior business consultan with a top firm, from Telugu Srivaishnava and other brahmins, 27-29 yrs, professional boys well setled US citizens or PrS. Pl.respond to the address above.

**F99091252:** Siser invites correspondence from well settled Telugu speaking Arya Vysya professionals for her good looking sister 3yrs, 5'2" working on H1 visa. Earlier marriage annulled. Please call (732) 438-0376.

**M 99109901**: Sister invites alliance for handson brother, 31 yrs. 6', non-smoker, Vegetarian, BE/MS, working a software engineer from tall and attractive Brahmin Girls. Please send biodata with photo to 22 Hillside Rd. Stony Brook, NY 11790.

## THE CERISE OF MY DREAMS

**If I can see a crescent of love in your eyes**
**which can glow into a full moon........**

**If our love is so dearly rare not to**
**invite me to love you twice or a second time........**
**So deep, not any other word can describe it........**
**So strong, not to break like glass**
**yet so soft like white light falling on it........**

**If we can delight in our love**
**more than when one creates history –**
**O Times Square is history to New York !**
**(O Right now I am in Times Square with these words).**
**Inviting jealous winks of eyes, common and extraordinary,**
**Jealous of zealous romance........**

**If our smiles can make Monalisa smile**
**more than the hand that made them........**

**I think this would be**
**the cerise of my dreams of having you !**

**By Bulusu Lakshman Edison, NJ 08820.**




**For all your beauty needs:**

***Facials, Waxing, Threading, Haircuts***

***Treatments include Galvanic (for dry skin, spots),***

***High Frequency (for dandruff, pimples),***

***Brushing (for deep cleansing, spots, oily skin)***

**Call Shamla at 732-238-1914**

***Very reasonable prices***

**Located in East Brunswick**

**NIRMALA AKKAPEDDI, MD**

*Board Certified Internist*

**66 Sunset Strip, Suite 400**
**Succussana, NJ 07876**
**(973) 584-3545**

*Evening & Weekend*
*Appointments Available*
*Most HMOs are Accepted*
*On Staff at*
**Morristown Memorial Hospital**

# Mala Corals

Corals ◆ Jades ◆ Pearls
(All precious & semi-precious beads & stones)

Vijitha Reddy
Phone: (718) 739-1875
Fax: (718) 206-3922

*By Appointment Only in New York, U.S.A.*


**The Telugu Fine Arts Society,Inc.**
(A TAX EXEMPT & NOT FOR PROFIT CORPORATION)
10 Taylor Run, Holmdel, NJ 07733
(732) 957-0404
తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

From__________ To__________ (New/Renewal)
(Month/Year) (Month/Year)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Last Name __________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Maiden Last Name __________ Maiden First Name

CHILDREN/ DATE OF BIRTH __________ __________

ADDRESS: __________ Number Street Apartment No.
__________ City State/Zipcode

PHONE: __________ Home (Member) __________ Office (Member)
__________ E-Mail __________ Office Phone (Spouse)

OCCUPATION: __________ Member __________ Spouse

I do not have any objection to publish my name/spouse's name/children's names/ children's ages/dates of birth/address/phone number/e-mail number/my occupation/spouse's occupationin TFAS annual directory.
(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE: __________ DATE: __________

MEMBERSHIP DUES: ( ) LIFE US $150 ( ) ANNUAL US $35/Year
CANADIAN MEMBERS: ADD US$50 FOR LIFE AND US$10 FOR ANNUAL

Please make check payable to Telugu Fine Arts Society and mail it along with duly completed application form to: TFAS, C/O Dr. Murali Kolli, 23 Sagamore Ave. Suffern, NY 109701

Children of members automatically become members of TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.


# Usha Avva, M.D.

Board Certified in Pediatrics

Specialized in Pediatric Asthma

New Patients Welcome

Most Insurances Accepted

**Middlesex Pediatrics**
908 Oak Tree Road, Suite C
South Plainfield, NJ 07080

**(908) 754-6556**

Flexible Hours for Working Parents
Evening and Weekend Appointments


## MOVED?

Telugu Jyothi is sent on US Bulk Mail which normally takes about 2-3 weeks before it reaches the addressee. ***US post office do not redirect bulk mail.*** When it is returned to us, it costs $0.50 each time. ***Please send us your new address everytime you move promptly.***

Effective Date:__________

Name:__________

**New Adress**: Street:__________

City, State, Zip:__________

Phone & E -Mail:__________

**Old Address**: Street:__________

City, State, Zip:__________

Mail to: TFAS C/O Dr.Ramakrishna Seethala, 17 West Kincaid Dr. West Windsor, NJ 08550. Your cooperation is well appreciated



Sekhar Vemparala MBA, CFP

# American Express Finanical Advisors Inc.

## Talk To Us About A Roth IRA. We *Might* Make A Convert Out Of You.

With all the media attention about the new Roth IRA, you might think converting to one is an automatic decision.

For many, a Roth conversion is a good move. But for others, a traditional IRA is still the way to go. So how do you decide?

At American Express Financial Advisors we can interpret the new rules — then help you determine what works best for you.

Call today for a free, initial consultation.

*Financial advice for changing times.*

**Sekhar Vemparala MBA, CFP**

**61, South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652**

**(800) 437-8526**

AMERICAN EXPRESS®

FINANCIAL ADVISORS

0198/1298

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (973) 423-4444**
**Fax: (973) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**HOURS**

Mon. – Fri. : 10 am - 6 pm
Saturday : 10 am - 2 pm

PLEASE CALL (973) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member
ASTA
American Society of Travel Agents